శ్రీ వందేమాతరం రామచంద్రరావు:— (మేడ్చల్) మంత్రిగారు ఎవరిపైనో పడవలసిన బాధ్యత వారు తీసుకొంటున్నారు. Appoint అయిన P. P. గారు జిల్లాపరిషత్ చేర్మన్ గారి చుట్టమా?

శ్రీ పి. వి. నరసింహారావు:— చుట్టమో యేమో వ్రాసిలేదు.

శ్రీ వందేమాతరం రామచంద్రరావు — Chief Minister గారు చేసిన దానిని సర్దుకుందామనె దృష్టితో వున్నారనుకొంటాను. స్పష్టంగా చెబితే బాగుంటుంది. Why should he become a target?

*Sri P. V. Narasimha Rao*:—No, Sir. I am prepared to be a target where I have committed something wrong or the Government have committed something wrong. I am perfectly convinced that there is nothing wrong in the decision taken by the Government and therefore the question does not arise, Sir.

శ్రీ టి. కె. ఆర్. శర్మ:- నేను అడిగిన ప్రశ్నకు సమాధానం రాలేదు. మంత్రిగారు చెప్పినదానిలో జవాబు లేకపోతే మళ్ళా అడుగమన్నారు.

*Mr. Deputy Speaker*:—I have to use my discretion now.

శ్రీ టి. కె. ఆర్. శర్మ:- 'Clarification' అధ్యక్షా.

# CALLING ATTENTION TO MATTERS OF URGENT PUBLIC IMPORTANCE.

RE: OBSTACLES CREATED BY THE OFFICIALS IN NOT ALLOWING WATER TO KATRAPADU TANK FROM THE HIGH LEVEL CANAL.

*Mr. Deputy Speaker*:—Call Attention Notice by P. Koteswara Rao. He wants to call the attention of the Minister for Irrigation. Is he here?

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:- వారి దగ్గర information లేదా?

*Mr. Deputy Speaker*:—The hon. Minister may read.

*Sri A. C. Subba Reddy*:—Mr. Speaker, Sir, it is going to become a precedent. I want a ruling.

*Mr. Deputy Speaker*:—There is a convention that when the Member concerned is not present the statement may be read.

*Sri A. C. Subba Reddy*:—I am not reading it, but I shall say something.

*Mr. Deputy Speaker*:—All right. Anything he likes.

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి:- కాటవిపాడు tank, Appapuram main channel 12 వ మైలు, 13 వ మైలులో వుంది. ఇది మంచి నీటి చెరువు. కాని మంచి నీటి చెరువు అని P. W. D. వారి Register లో లేదు. ఇది full water level–F. S. L. అంటారు. -లో పోయేటప్పుడు దీని మంచినీటి చెరువు క్రింద జనవరి నెలలో నింపే ఏర్పాటు వుంది. ఈ సంవత్సరం కూడా డిశంబరు నెలలో ఎక్కడెక్కడ చెరువులున్నాయో, వాటిని నింపుకొండి అని వుత్తర్వులు చేశారు. Record లో లేకపోయినా మంచినీటి సప్లయి చేయాలి కాబట్టి నింపుకొవలసిందే కాని నింపుకోలేదు. ఇప్పటి పరిస్థితి ఏమంటే ఆ కాలవ క్రింద 3 వేల యకరాలకు రెండవసారు

వుంది. ఇప్పుడు main canal ను cross bund చేస్తే ఆ మూడు వేల ఎకరాలు దెబ్బ తింటాయి. అందువల్ల Cross Bund చేయడానికి వీలు లేదని డిపార్టుమెంటువారు చెప్పారు. అయితే మరల represent చేసిన తరువాత main canal ను Cross-Bund చేయకుండా వీలుంటే pump చేసుకోవచ్చునని వుత్తర్వులు యిచ్చారు. ఇప్పుడు ఈ రెండవ కారులో Cross Bund చేయడానికి వీలులేదు. Pump చేసుకొన్న మంచి నీటి వసతి కల్పించుకోవచ్చని మనవి చేస్తున్నాను.

RE.· LONG STANDING DEMAND FOR BONUS BY THE EMPLOYEES OF THE GOVERNMENT DISTILLERIES.

శ్రీ జి. సంజీవరెడ్డి (సిర్పూర్):—అధ్యక్షా, Government Distilleries Workers Strike Notice ఇచ్చారు, 15 వ తేదీనుండి సమ్మెచేశారు. Strike notice యిచ్చేముందు వారు గవర్నమెంటుకు అక్కడి జనరల్ మేనేజరుకు వారి demands గురించి represent చేశారు. 1957-58 లో bonus తప్పుగా యిచ్చామని తిరిగి జీతాలనుండి deduct చేయాలని వుత్తర్వు యివ్వడంవల్ల, యిది న్యాయముకాదని మొదట యిచ్చిన G.O. నే సరైనదని, యిచ్చిన bonus deduct చేసుకొనడానికి వీలులేదనే demand పైన మేము ఎన్నోసార్లు ఎనిమిది నెలలనుండి represent చేసినా లాభము లేకపోవడమువల్ల strike notice యివ్వవలసివచ్చింది. ఇంకొకటి ఏమంటే మిలిటరీ అలవెన్స్ మొదట యిచ్చి మళ్ళీ ఆపుచేశారు. 1960 నుండి 66 వరకు ఆపుచేశారు. ఈ 66 లో మళ్ళీ మొదలుపెట్టారు. workers కు ఇచ్చి ministerial staff కు యివ్వకుండా చేశారు. D. A. increase చేయమని చెప్పాము. ప్రతి సంవత్సరము లక్షల రూపాయలు—గవర్నమెంటు ఇండస్ట్రీస్‌లలో కూడ—లాభము వచ్చినప్పటికి D. A. యివ్వకపోవడం workers తో మాట్లాడక పోవడము, విచారణ చేయకపోవడం జరుగుతుంది. Ministerial staff యిదివరకు Board క్రింద వుండే వారు—4, 5 సంవత్సరాలనుండి Excise Department క్రిందకు మార్చారు. వారి service 15, 20 సంవత్సరములు వున్నా మొన్న మార్చి నప్పటినుంచే మీ services ను count చేస్తాము, అంతకుముందు service ను count చేయమని ministerial staff కు చెప్పారు. చేసిన service ను count చేయమని చెప్పడము న్యాయముకాదని union తరఫున ఎన్నో విధాల చెప్పాము. అయినా వినడములేదు. అక్కడ వుండే జనరలు మేనేజరు కంపెనీ నడువడానికి బదులు workers union మధ్య తగాదాలు పెట్టి లేనిపోని గడబిడ చేస్తున్నారు. వారు 15 వ తేదీనుండి strike చేస్తుంటే కొంతమందిని తీసుకువెళ్ళి factory నడిపే ప్రయత్నము చేశారు. న్యాయమైన హక్కుల కొరకు, law ప్రకారము notice యిచ్చి strike చేస్తున్నప్పుడు, మంత్రిగారికి, ప్రభుత్వానికి చెప్పి అసలు issues ను settle చేయకుండా లేనిపోని తగాదాలుపెడుతూ strike ను ఎట్లా వమ్ముచేయాలని

workers మధ్య rift తీసుకరావాలని కొంతమందిని తీసుకవెళ్ళి factory ని ఎలా నడపాలనే ప్రయత్నము ఆ జనరల్ మేనేజర్ చేస్తున్నారు. దీన్నిగురించి ప్రత్యేకంగా call attention notice యిచ్చి మీ ద్వారా మంత్రిగారికి మనవి చేస్తున్నాను. వారి న్యాయమైన కోరికలను ఒప్పుకున్నట్లయితే యీ strike నడపవలసిన అవసరములేదు. ఎంతవరకైతే వారి న్యాయమైన కోరికలు పూర్తి కావో అంతవరకు strike జరుగుతుందని మీ ద్వారా మంత్రిగారికి తెలియజేస్తున్నాను.

*The Minister for Excise and Prohibition (Sri M. R. Appa Rao)*:—The Government Distilleries' Employees' Union has given a strike notice to the Manager, Government Distilleries, Hyderabad, on 16th February 1966 to the effect that the workers would go on strike from 2nd March 1966 if the following demands are not accepted:—

1. Bonus.
2. Deleterious works allowance.
3. Interim relief.
4. Transfer of staff.

In their second notice, dated 1st March 1966 they have intimated to the Manager, Government Distilleries, Hyderabad about the postponement of the strike to 15th March 1966 making the following demands:—

1. Bonus.
2. Deleterious allowance for all the employees.
3. Interim relief at Rs. 15 per mensem.
4. Transfer of staff.
5. Counting of service of the ministerial staff working in the Government Distilleries for seniority from the date of their appointment.

Sri G. Venkataswamy, President, Government Distilleries Employees' Union has also submitted a memorandum making various requests.

The position regarding the various demands of the Union is as follows:—

In G.O. Ms. No. 595, Revenue, dated 4th April 1964 orders were issued for payment of bonus to all the employees working in the Distilleries at Narayanaguda and Kamareddy except Gazetted Officers at the rate of one month's basic pay and D.A. per year from 1958 onwards. According to the above

orders, bonus was to be paid from the financial year 1958 but the distillery authorities by mistake claimed the bonus from the financial year 1957-58 and the amount was paid to the workers. This fact was brought to the notice of Government. Orders were issued for adjustment of the amount paid for 1957-58 from the amount due to them for later years. The Union have now represented that the proposed adjustment may be dropped. The Government have considered the waiver of recovery of bonus paid to workers for the year 1957-58 by mistake and they have now finally decided to waive it.

*Deleterious workers' allowance*: G.O. Ms. No. 43, dated 6th January 1958—Orders were issued that a sum of Rs. 6 per mensem be paid from 1st October 1957 in addition to the salaries to such of the employees of the distilleries whose salary is less than Rs. 106 per mensem subject to the condition that the total emoluments should not exceed Rs. 106 per month. The above increase was sanctioned for a period of two years in the first instance. The amount was subsequently ordered to be paid up to 31st December 1959. In G.O. Ms. No. 725, Revenue, dated 28th April 1965 sanction was accorded for the payment of deleterious allowance at the rate of Rs. 6 per mensem to all the workers at the Government Distilleries at Narayanaguda and Kamareddy with effect from 1st April 1964. It was, however, clarified that the ministerial staff working in the distilleries will not be eligible for the allowance. The Workers' Union have made representation making the following demands:—

(a) Deleterious allowance be paid for the period 1st October 1960 to 31st March 1964;

(*b*) Ministerial staff also be paid this allowance as the offices are situated in the premises of the factory;

(c) that the allowance may be paid during the leave period also.

Government do not propose to concede the demands.

*Interim Relief*:—The Union has demanded payment of extra D.A. of Rs. 15 per worker per month to meet the high prices of food commodities with the stipulation that the interim relief be adjusted against the final recommendation of the 1-man Pay Commission. Government are not agreeable to concede this request.

*Transfer of Staff*:—The Distilleries Employees' Union in their strike notice have pointed out that some jawans of the Excise Department who are posted at the factory and who are

in charge of the Attendance Register are harassing the workers and some of the Jawans of the Excise Department are working in the same place for the last 10 to 15 years. The Union has requested that these personnel may be transferred. This is an administrative matter. If and when a case of harassment by individual jawans is brought to the notice of the General Manager, he will attend to such cases.

*Seniority*:—In G.O. Ms. No. 1567, Revenue, dated 1st October 1964 orders were issued that the seniority of the persons working in the Government Distilleries be counted from 25th March 1964, the date on which the staff working in the distilleries were merged with that of the Excise Department. The Union's demand is that the seniority of the employees be fixed with reference to the first appointment in the distilleries. The above demand and other requests of the Union are being examined separately.

శ్రీ జి. సంజీవరెడ్డి.—Bonus యిస్తామని చెప్పారు. 57-58 ది deduct చేయమని చెబుతున్నారు. దానికిగాను అభినందనలు తెలియజేస్తున్నాను. One month's Bonus Voluntary Decision? లేకపోతే Bonus formula వుంది, దాని ప్రకారంగా proportionate గా యిస్తున్నారా? అది clarify చేయాలి. Profits దృష్ట్యా Bonus Act ప్రకారం యిస్తున్నారా ? లేక వేరే యిస్తున్నారా ? రెండవది డిలిటీరియస్ అలవెన్స్ యివ్వమని చెప్పారు. దానిమీద strike జరుగుతుంది. మంత్రి గారి అభిప్రాయం ఏమిటి ? వారు యివ్వమనడము మేము కావాలనడం, దీనికి ఏదైన arbitration మార్గముపుందాఅన్నది Labour Department తోగాని, Arbitrator తోగాని, Labour Minister గారితోగాని కూర్చొని పరిష్కారము చేసుకొనడానికి వీలుంటుందా అని అడుగుతున్నాను.

శ్రీ ఎం. ఆర్. అప్పారావు.—నేను అదే చెప్పాను. ఇప్పుడు చెప్పిన విషయాన్ని వ్రాస్తేగాని, నాతో మాట్లాడితేగాని ఏమి చేయాలో ఆలోచిస్తాను.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు.—బోనస్ విషయం గవర్నమెంటు ఆఫ్ ఇండియా ప్రకారం 4 శాతము తక్కువగాకుండా యివ్వాలని వున్నట్లు వున్నది. అది follow అవుతున్నారా ? లేక ప్రిన్సిపిల్‌ను follow అవుతున్నారా ?

శ్రీ ఎం. ఆర్. అప్పారావు.—బోనస్ విషయం నాకు సరిగ్గా తెలియదు. Information తెప్పించి చెపుతాను.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు — ఆ ప్రక్కనవున్న లేబర్ మంత్రిగార్ని అడగండి చెపుతారు. Workers are going on strike. అటువంటప్పుడు Labour Minister గారు He must get up and speak.

*Mr. Deputy Speaker* —Not necessary. He will seek his assistance.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు.—పాపం ఎక్సైజు మినిష్టరుగారు బోనసు గురించి నాకు తెలియదని చెప్పారు. తెలిసినటువంటి Labour మినిష్టరు గారు కూర్చొనివున్నారు.

రవాణా కార్మిక శాఖ మంత్రి శ్రీ బి. వి. గురుమూర్తి.—బోనస్ Act recommendations ప్రకారం గవర్నమెంటు డిపార్టుమెంటులో autonomous bodies లో యివ్వాలని లేదా అనేదే ప్రశ్న. అయితే ఎక్కడైతే competitions వుంటో అక్కడమాత్రం యివ్వడానికి వీలువున్నది, యితర చోట్ల యివ్వడానికి వీలులేదని ఒక section వున్నది. ఒక్కడకూడ 20% of the gross revenue గనుక competitive field లో గనుక వున్నట్లయితే వర్తిస్తుందని వుంది. అయితే వారు distilleries విషయం అడుగుతున్నారు అనుకుంటాను. ఈ distilleries పాతది conventional గా యిదివరకు యిస్తున్నటువంటి Bonus గాని ఈ Bonus Act తో ముడి పెట్టినటువంటి మాటమాత్రం కాదు. ప్రత్యేకంగా దీనికి competition మాత్రం లేకపోతే యివ్వడానికి వీలులేదు. competition వుంటే 20% of the gross revenue గనుక వున్నట్లయితే అది వర్తిస్తుందని Act లో provision వుందిఅండి. అది అసలు position.

శ్రీ జి. సంజీవరెడ్డి:— Bonus విషయంలో competition వుందా లేదా అంటే Bonus Act All India Act, దానికి already competition వుంది. అన్ని Private Sector లో చేస్తున్నాయి యిదిఅంతా Private Sectors చేసే business. దాన్నిగురించి information యిస్తాను, రెండవది strike జరుగుతోంది. కొన్ని సమస్యలమీద మాకు గవర్నమెంటు వారికి తగాదా పరిష్కారానికి agreement కు రావడంలేదు. ఆ agreement కు రావడానికి ఏదైనా arbitration ఒప్పుకుంటారా తగాదా యిట్లాగే నడువనిస్తారా అనేదానికి information అక్కర్లేదు. నేనుఒక point అడుగుతున్నాను, తగాదా కావాలంటే నేను రేపు ఒక procession అసెంబ్లీముందుకు తీసుకు వస్తాను, మంత్రిగారి యింటిముందు సత్యాగ్రహం పెట్టిస్తాను, తగాదాపరిష్కారానికి దారి కావాలంటె మంత్రిగారు వున్నారు, arbitration వుంది, Court వుంది, ఏదో ఒక దానికి ఒప్పుకోడానికి దీంట్లో రహస్యం ఏమి వుంది అధ్యక్షా!

శ్రీ ఎం. ఆర్. అప్పారావు:— వారితో మాట్లాడిన తరువాత ఏమి చేయాలో ఆలోచిద్దామని చెప్పాను గదా.

## ANNUAL FINANCIAL STATEMENT (BUDGET) FOR THE YEAR 1966-67.

## VOTING OF DEMANDS FOR GRANTS.

### DEMAND No. XXVII—OTHER MISCELLANEOUS SOCIAL AND DEVELOPMENTAL ORGANISATIONS—Rs. 63,09,500.

### DEMAND No. XXVIII—WELFARE OF SCHEDULED TRIBES, CASTES AND OTHER BACKWARD CLASSES—Rs. 4,80,68,500.

శ్రీ మల్లికార్జున (ఎల్లవరం) :— రంపచోడవరం గిరిజన హాస్టలులో 70 మంది పిల్లలు వున్నారు, అయితే 40 మందికి వండేటటువంటి వంట పాత్రలలో 70 మందికి వండుతున్నారు అంటే ఎంత యిక్కట్టుగా అక్కడ ఏమి జరుగుతున్నదో మీరు గ్రహించాలి, వాళ్ళకు 3 నెలల వరకు బిల్లులు రాకపోతే అక్కడవున్న హెడ్ మాస్టరుగారు జిల్లా పరిషత్తు సెక్రటరీకి, కలెక్టరుకు రిపోర్టులు వ్రాశారు, వాళ్ళకు funds యింత వరకు రాలేదని చాలా బాధ పడుతున్నారు, అయితే ఏజన్సీ ప్రాంతంలో భోజన సదుపాయాలు చేయాలంటే అక్కడ షాపులు వుండవు, యితర చోట్లనుంచి సామాన్లు తెప్పించి యివ్వడం చాలా చిరాకుగా వుంటుంది. అందుచేత ఏజన్సీ ప్రాంతంలో వున్న హాస్టల్సుకు వాళ్ళకు వచ్చేటటు వంటి గ్రాంట్లు తొందరగా వచ్చే యేర్పాటు చేస్తే చాలా బాగుంటుంది. అట్లాగే అడ్డతీగలలో ఒకటి లాగరాయిలో రెండు, యితర చోట్ల కొన్ని హాస్టల్సు వున్నాయి, కాబట్టి ఏజన్సీ ప్రాంతాలలో అక్కడక్కడ వున్న హాస్టల్సును దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం తగు శ్రద్ధ వహిస్తారని కోరుతున్నాను, హాస్టల్సు సరిగ్గా వున్నట్లయితే పిల్లలు చక్కగా చదువుకో డానికి ముందుకు రాగల్గుతారు. కాబట్టి నేను కోరేది చదువు, చదువు కావాలంటే మీరు సర్వే చేయాలి, ప్రతికుటుంబానికి వేళ్ళి వారి వృత్తి ఏమిటి ఎంత మంది పిల్లలు వున్నారు, Seasonal వృత్తి ఏమిటి యితరత్రా వృత్తి ఏమిటి, seasonal గా వృత్తిలో అడవికివెళ్ళి యేయే రోజుల్లో ఏమి తెచ్చుకుంటారు, వాడికి భూమి వుందా? లేదా ఆతని ఆస్తి విలువ ఎంత మొదలైన statistics తప్పకుండా ప్రభుత్వం తీసుకోవాలి, తరువాత వారు డిశంబరు మొదలు మే నెల వరకు కల్లు త్రాగుతారు, వారికి భృతీ లేదు, అందువల్ల అ 6 మాసాలు అహారంగా కల్లును తీసుకుంటారు, అందుచేత మనం దాన్ని నెమ్మదిగా మాన్పించుటకు మనం వాళ్ళకు తగు యేర్పాట్లు చేసి బెల్లం తయారు చేసే విధానం చెప్పాలి, దానికొరకు ప్రభుత్వం లెక్కలు తీసుకోవాలి, అటాగే వారు యేయే వృత్తులు చేసుకుంటున్నారో అ వృత్తులను బలపరుస్తూ నెమ్మదిగా అభివృద్ధిలోకి

తీసుకు రావడానికి ప్రభుత్వం Plan వేసి తగు యేర్పాట్లు చేస్తే బాగా వుంటుంది. యిక తోటలు గురించి, అక్కడ చాలా భూమి వుంది, ముందు ముందు ముఠాదారీ విధానం రద్దు కానున్నదని చెప్పుతున్నారు, అక్కడ నీటి వసర్లు కలిగిన భూములు వున్నాయి, వాటికి మైనరు ఇరిగేషను స్కీమ్సు యేర్పాటు చేసినారు, తరువాత కాఫీ తోటలు జీడి మామిడి తోటలు, యితర తోటలు వున్నాయి, యేయే భూమికి అవసరం అయినటువంటి పద్ధతిలో ఆయా తోటలు వేసి వాళ్ళు వర్తక విధానంలో అభివృద్ధి చెందడానికి కొన్ని విషయాలు ప్రభుత్వం ఆలోచించి వాళ్ళను అభివృద్ధి చేయడం కోసం ప్రయత్నం చేయాలి, ఆ కాఫీ తోటలు వగైరాల పెంపకం విధానం నేర్పుతూ తగు యేర్పాట్లు చేయాలి, విశాఖపట్టణం తూర్పు గోదావరి జిల్లాల్లో కొన్ని కాఫీ తోటలు వున్నాయి, చింతలపల్లి తాలూకాలో చాలమందికి వారు ఎప్పుడు వేసుకున్నారోగాని ఒక్కొక్క దొడ్డిలో ఒక ఎకరం, 2, 3 ఎకరాలు కాఫీ తోటలు వున్నాయి. అలాంటి కాఫీతోటలు అభివృద్ధి అయ్యేచోట్ల సాధ్యమైనంత వరకూ, సర్వే సెటిల్‌మెంటు అయిన తరువాత వాళ్ళకు పట్టాలు వచ్చిన తరువాత వాళ్ళు అభివృద్ధిలోకి రావాలనెటువంటి పద్ధతిలో ఎక్కువగా వారికి డబ్బు యిచ్చి కాఫీ తోటలు అభివృద్ధిచేసి వ్యాపార పంటల విధానంలో వాళ్ళను అభివృద్ధి చేయాలని నేను సలహా యిస్తున్నాను, తరువాత ఈ హాస్టల్సు అన్ని చోట్లలేవు, కొన్ని చోట్ల మాత్రమే వున్నాయి, లేని చోట్ల గురించి యిదివరకు session లో చెప్పినట్లు జ్ఞాపకం, హాస్టల్సు లేని చోట పేద పిల్లలకు, tribals కు అంటె కోయవాళ్ళు, కొండరెడ్లు యితరత్రా ఏజన్సీ ప్రాంతంలో settle అయనటువంటి tribals ను గుర్తించి వాళ్ళకు సాధ్యమైనంతవరకూ హాస్టల్సు లేనిచోట్లకూడా బడి వున్నటువంటి గ్రామంలో వాళ్లకు స్కాలరుషిప్పులు 6 మాసాలకు ఒక మారుగా గాని, 3 మాసాలకు ఒక మారుగా గాని నెలవారిగాని యింత అని యేర్పాటుచేసి పంపించినట్టయితే, వాళ్ళ తల్లిదండ్రులు పంపించడానికి వారు రావడానికి సుముఖంగా వుంటుందని నా అభిప్రాయం. దాన్ని వీలైనంతవరకు మంత్రిగారు ఆలోచించాలని కోరుతున్నాను. తరువాత ఏ జన్సీలో రోడ్ల విధానంలో చాలా జాప్యం అవుతోంది, మంత్రిగారు, వారి staff కూడా జనవరి 26 వ తేదీన ఏజన్సీ ప్రాంతానికివచ్చి ఎంత రాత్రి అయినా శ్రమతో పరిశీలించారు. ఆ జాప్యాన్నివారు తెలుసుకోగలిగారు, ముఖ్యంగా వైరావరం, సీతపలి రోడ్లుకూడా పరిశీలించారు. అక్కడఎంతజాప్యం జరుగుతున్నదో ప్రభుత్వానికి తెలిసింది. అందుచేత ఏజన్సీలో తొందరగా రోడ్ల విధానంలో తగు జాగ్రత్తలు తీసుకున్నట్లయితే ఎగువనవున్నటువంటి సరుకును కొండమీదనుంచి దిగువకు తెచ్చుకోడానికి రహదారి మార్గాలు వారికి ఎక్కువగా ఉపకరిస్తాయి. బస్సులు వగైరా పోతాయి. అందువల్ల వాళ్లు పట్టణానికివచ్చి వాళ్ళయొక్క సరుకును విడుదల చేసుకుని రాకపోకల మార్గాలలో వాళ్ళు ఎక్కువగా అభివృద్ధి చెంద

డానికి వీలువుంటుంది. తరువాత ప్రభుత్వోద్యోగులుకూడా ఆ ప్రాంతంలో తిరిగి నట్లయితే ప్రజల కష్టసుఖాలు చెప్పడానికి అవకాశాలు కల్గుతాయి. అందువల్ల రోడ్ల విధానం తొందరగా జరిగేటట్లు, ఈ Social Welfare Department యిచ్చినటువంటి డబ్బు సక్రమ పద్ధతిన పంపిణి అయ్యే విధానం చూస్తారని నేనుకోరుతున్నాను.

శ్రీ ఎన్. మోహనరావు:—అధ్యక్షా, స్వరాజ్యంవచ్చిన 18 సంవత్సరాల తర్వాతకూడా వెనుకబడిన తరగతుల అభివృద్ధి జరగలేదంటే చాలా విచారపడవలసిన అవసరంవుంది. వాగ్దానాలుచేస్తూ పోవడం ప్రభుత్వానికి పరిపాటిఅయినది. కాని వాటిని అమలు పర్చడానికి గట్టికృషి లేదన్నట్లుగా కనిపిస్తున్నది. అంటరానితనాన్ని గురించి serious గా చర్య తీసుకొనకపోవడంవల్ల అది ఒక చిక్కుగా తయారైనది. వాటిన్నంటికి మనదగ్గరవున్న చాందసచాదస్తాలేకారణం. హరిజనులయిండ్ల స్థలాల సమస్య చూస్తే మనస్సును స్పందింపచేసేది కనబడుతున్నది. ఇంత వరకు వారియిళ్ళ సమస్య పరిష్కారముకాలెదు. ఇండ్ల స్థలాలను కొనుక్కొనడానికి కూడ ఆలస్యం జరుగు తున్నది. 18 సం॥ల క్రితం హరిజనులు ఇండ్లస్థలాల కొరకు దరఖాస్తులు పెట్టుకొంటె వాటిపై ఏ చర్యా తీసుకొనలేదు. కాని రాజకీయబాధితులుగా దరఖాస్తులు పెట్టుకుంటే, వెంటనే వాటిని dispose చేయడం జరుగుతున్నది, రామానుజపురం Mixed colony అనేది వుంది. అది 10 సంవత్సరాల నుండి final కాలేదు. ఇళ్ళ స్థలాలకు కేటాయించిన ధనం చాలా తక్కువ. కేటాయించిన దానిని వినియోగించుటలో చాలా ఆలస్యం జరుగుచున్నది. వీటన్నిటికంటే యివ్వలేమని చెబితే బాగుంటుంది. వారికి ఆశలు కల్పించారు. అందువల్లవారు Officers చుట్టూ తిరిగివున్న డబ్బును కూడా ఖర్చుచేసుకుంటున్నారు. హరిజనుల సమస్యలను గురించి 4 సం॥ల నుండి చెప్తున్నాను. మీరూకూడా వింటున్నారు. ఏమీ జరుగకపోవడంవల్ల యేమీచేయలేనిస్థితిలో వున్నారని అనుకోవలసి వస్తున్నది. వారిలో చాలా అసంతృప్తి యేర్పడింది లావు భూములను హరిజనులకు, వెనుకబడిన తరగుతుల వారికి యివ్వాలని చెప్పారు. తరువాత ప్రశ్నల కాలంలో రాజకీయ బాధితులకు, మిలీటరీ వారికి యివ్వగా మిగిలిన దానిని వారికివ్వడం జరుగుతుందని అంటున్నారు. ఏమీలేనటువంటి రాజకీయ బాధితులకు యివ్వడంలో అభ్యంతరం లేదు. కాని మీ రాజకీయ బాధితులకు యిస్తామంటే—అది వారి యొక్క నిజాయితికి గుర్తు కనుక దానివిషయం వారికే వదలివేస్తున్నాను. వారికి యివ్వాలనుకుంటే వేరేభూములు యివ్వండి. హరిజనులు చేసుకుంటున్న భూముల పట్టాల కొరకు లంచాలు యివ్వటమే కాక పెనాల్టీలు విపరీతంగా వేస్తున్నారు. మీరు శ్రద్ధ తీసుకోనలేదని మా

రిపోర్టుద్వారా స్పష్టంగా కనపడుతున్నది. వరంగల్లు జిల్లాలో ముప్పాడ అనే గ్రామంలో హరిజనుల యిళ్ళు కాలిపోయినాయనేతప్పుడు దరఖాస్తు లిచ్చి 7 కుటుంబములకు యిచ్చే డబ్బు తీసుకున్నారు. ప్రత్యేకంగా వారికి డబ్బు కేటాయించి, ఒక స్కీము తయారుచేసె భాధ్యత తీసుకుంటేగాని వారిపరిస్థితులు మెరుగుపడవు. తెలంగాణాలో లంబాడీ, దొమ్మర, ఎరుకల మొదలైన అడవిజాతులవారు అనేకమంది వున్నారు. వారినందరినీ అడవి జాతులలో చేర్చమనివారు డిమాండుచేస్తున్నారు. 3, 4 సం॥ల నుండి ప్రభుత్వ దృష్టికి తీసుకరావడం జరుగుతోన్నది. ఈ విషయమై కేంద్ర ప్రభుత్వానికి వ్రాశామనీ, దానిని సానుభూతితో consider చేయ డానికి హామీ యిచ్చిందని చెప్పారు. కాని వారికి benefit యెప్పుడు జరుగుతుంది. తెలంగాణలో యీ జాతులవారు ఒక మహా సభను నల్గొండలో యేర్పాటుచేశారు. దానికి మహారాష్ట్ర ముఖ్య మంత్రి నాయక్‌గారిని అహ్వానించారు. అప్పుడు వెంటనే చేస్తానన్నారు. అయినప్పటికీ అలస్యం జరుగుతున్నది. వారికి పంచాయతీలలోనూ, శాసన సభలలోనూ సభ్యులుగా వుండేట్లు వచ్చే ఎలెక్షన్సులో అవకాశం కల్పించాలి. అలా చేసినచో వారు బాధలను తెలాపుకొనడానికి అవకాశం వుంటుంది. దానినిగురించి ఆలస్యం యెందుకుజరిగింది. మీరు, కేంద్ర ప్రభుత్వం అంగీకరించారు. కాని 4 సం॥ల నుండి యెందుకుగాను పరిష్కారం చేయలేక పోయారు. మంత్రిగారు జిల్లాలన్నీ పర్యటన చేశారు. ఇళ్ళస్థలాలగురించి, లావునీ భూముల పట్టాలకొరకు, లంబాడీ, దొమ్మర, ఎరుకల మొదలయిన వారిని ఆంధ్రలోవలె అడవిజాతులవారిలో చేర్చడానికి వెంటనే నిర్ణయం చేయాలి. మంత్రిగారి సమాధానంలో చెప్పగలరని ఆశిస్తూ సెలవుతీసుకుంటున్నాను.

శ్రీ కె. శాంతయ్య (పాలేరు):—అధ్యక్షా, సాంఘిక సంక్షేమ శాఖ మంత్రిణి ప్రవేశపెట్టిన రు. 4,80,68,500 ల డిమాండును నేను హృదయ పూర్తిగా బలపరుస్తున్నాను, మనకు స్వరాజ్యం వచ్చిన తరువాత మన రాష్ట్రంలో హరిజనులు, గిరిజనులు, అర్థికంగా వెనుకబడిన విద్యార్థులకు వసతులు కల్గించుటకుగాను మనప్రభుత్వంఎంతో ఖర్చుచేస్తుంది.వారివిద్యాభి వృద్ధికొరకు ఇప్పటివరకు 1334 వసతిగృహాలుస్థాపించి 55120విద్యార్థులకు విద్యావసతులు కల్పిస్తున్నారు. కాని ఇంతటితో హరిజనుల అభివృది చెందా రని గత సంవత్సరం ఒక జి. ఓ. ప్యాస్‌చేశారు. నూతనంగా హాస్టల్సు పెట్ట డానికి వీలులేదని ప్యాస్‌చేశారు. దానికి ఈనాడు దేశంలోఉండే అత్యావసర పరిస్థితివల్ల అధికంగా డబ్బుకావాలంటే హరిజనులుకూడ త్యాగంచేస్తున్నారు. వీరి అభివృద్ది అపుచేసి అయినా దేశానికి ఉపయోగ పడతారనే ఉద్దేశంతోనే యింతవరకు అభివృది లేకపోయినా ఊరికే ఉన్నారు; ఇప్పుడు ప్రశాంతత ఏర్పడింది. మన రాష్ట్రంలో యీ కులాల విద్యార్థులకు యింకా విద్యా వస తులు కల్పించాలంటే ఇప్పుడున్న వసతి గృహాలు సరిపోవు. వారి తల్లితం

డులు కూలీనాలీ చేసుకుంటూ తిండికొరకు పాటుబడుతూ తమ పిల్లలకు విద్యావసతులుకూడ కల్పించుకొని చదువు చెప్పించుకోనవలెనంటే అసాధ్యమైనటువంటిపని. కనుక ఇంకా హాస్టల్సు పెట్టి విద్యావసతులు కల్పిస్తేగాని వారు చదువుకునే పరిస్థితిలేదు. ఇప్పుడున్న హాస్టల్సులోకూడ ఒక హాస్టలుకు 10 గ్రాంట్సు యిస్తున్నారు. 10 మంది విద్యార్థులకు భోజనం పెట్టాలి. అటువంటప్పుడు అక్కడ మేనేజిమెంటు చేసేవాడు బ్రతకాలంటే చాల కష్టముగా ఉంటున్నది. కనీసం 30 గ్రాంట్సు అయినా యిచ్చి విద్యావసతులు కల్పించాలి. ఈ విధంగా చేస్తేనే విద్యార్థుల సంఖ్య అభివృది అవుతుంది. ఈ విద్యావసతులు కల్పించుటలో ఇంకా చాల ఆటంకాలు ఉంటున్నవి. వయస్సు పరిమితి. దూరం పరిమితి పెట్టుతున్నారు. ట్రైబల్ ఏరియాస్ నుంచి పోయి ఆడపిల్లలు చదవాలంటే కష్టముగా ఉన్నది. దగ్గర దగ్గర గ్రామాలవారువచ్చి చదువుకునే వీలుంటుంధి గాని దూరపు పిల్లలను పంపడానికి కష్టముగా ఉన్నది. వయస్సు పరిమితి దూరపు పరిమితి లేకపోతే ఇంకా విద్యార్థినులుకూడ ఎక్కువమంది వస్తారు. కాని ఈ నాడు బాలుర సంఖ్య 55120 అయితే బాలికల సంఖ్య 12731 ఉన్నది. నలుగురు బాలురకు 1 బాలిక దామాషాలో ఆసంఖ్య ఉన్నది. ఇంకా బాలికల సంఖ్య ఎక్కువ కావాలి. స్త్రీలలో చదువురానిదే దేశం బాగుపడదు. ప్రధాన మంత్రిణి శ్రీమతి ఇందిరా గాంధిగారు విద్యవల్లనే పైకివచ్చారు. అదేవిధంగా బాలికలకు విద్యగరిపితే దేశపరిపాలనలో పురుషులతో సమానంగా సహాయం చేయడానికి వీలుగా ఉంటుంది. గత సంవత్సరం 1964-65 లో 169 హాస్టల్సు రికగ్నిషన్ చేసి 128 కి మాత్రమే గ్రాంట్సు యిచ్చారు. ఇంకా 41 హాస్టల్సుకు ఇంతవరకు గ్రాంట్సు యివ్వలేదు. వారికయిచ్చే 10 గ్రాంట్సుతో నడపాలంటే ఎంత కష్టం? 10 గ్రాంట్సుతో పిల్లలను పోషించి సంవత్సరం నడపాలంటె మేనేజరు ఎంత బాధపడతాడో చెప్పనలవికాదు. మామూలుగా ఒక ప్యూన్ ఉద్యోగంచేసినా 80 రూపాయల జీతం యిస్తారు. కాని ఈ మేనేజరు పదిగ్రాంట్సుతో పది మందికి భోజనం కల్పించి అందులో యింకా తనకు ఏమి మిగిలించుకొనగలడో వేరుగా చెప్పనవసరం లేదు. ఎక్కడో ఒక హాస్టలులో తప్పుజరుగుతోందని మిగతాఅన్ని చోట్లకూడ తప్పు జరుగుతోందని అనుకోవడం సరైనది కాదు. మేనేజర్సు అందరూ తప్పుచేస్తున్నారనే భావం ఎక్కువగా ఉన్నది. అది సరైనది కాదు.

పంచాయతీ సమితులు, జిల్లా పరిషత్తులు ఏర్పడిన తరువాత సాంఘిక సంక్షేమంలో చాల ఆటంకాలు ఏర్పడి ఇబ్బందులు కలుగుతున్నవి. ఈ సమితి ప్రెసిడెంట్సు హాస్టల్సు మేనేజరును పెట్టే ఇబ్బందులు చెప్పనలవి కాదు. వారు మతాతత్వాలు, పార్టీ విభేదాలు పెట్టుకొని సక్రమంగా సాంఘిక సంక్షేమం చూడటంలేదు. వారిపార్టీకి వారి వర్గానికి అనుకూలంగా వుండే వారికి హాస్టల్సు, స్కాలర్‌షిప్స్, సాంఘిక సంక్షేమంనుంచి వచ్చే సౌకర్యాలు వారికే చెందుతున్నాయి. అనుకూలంగా లేని వారికి ఒక్క పైసాకూడ చెంద

కుండ సమితి ప్రెసిడెంట్సు చేస్తున్నారు. వెంటనే ఈసాంఘిక సంక్షేమం, సమితులనుంచి తొలగించి ప్రభుత్వ చేతుల్లో ఉంచితే యింకా అభివృద్ధి కావడానికి వీలుంటుంది. ఈ విషయంలో వెంటనే జోక్యం కల్గించుకొని సమితులనుంచి తొలగించి యథాప్రకారం సాంఘిక సంక్షేమ డైరెక్టరుగారి చేతుల్లో ఉంచాలని మీద్వారా ప్రభుత్వ దృష్టికి తెస్తున్నాను.

కాలేజీలలో నూటికి 14% హరిజన్సుకు యిస్తున్నారు, కాని అవి ఏవిధంగా యిస్తున్నారు? దానివల్ల హరిజనులకు అన్యాయమే జరుగుతోంది. నూటికి 14 సీట్సు యిచ్చేటప్పుడు 100 దరఖాస్తులు వస్తే అందులో మెరిట్ చూసి యిస్తున్నారు. దానిప్రకారంచూస్తే మేరిట్‌లేనివారికి అన్యాయం జరుగుతోంది. ఇప్పుడు హరిజనులలో కూడ చదువుకొన్న తల్లి దండ్రులున్నారు. ఉద్యోగులుగాని, ఉపాధ్యాయులుగాని, రాజకీయ నాయకులుగాని వారు ఉద్యోగాలు చేసినప్పుడు కులాలు మారలేదు. వారి పిల్లలకు ప్రైవేటు ట్యూషన్సు చెప్పించుకొని, ఎక్కువ మార్కులు సంపాదించుకొని, ఇంజనీరింగ్ మెడికల్ సీట్సు కొరకు ప్రయత్నం చేస్తారు. కనుక ఎక్కువ మార్కులు వచ్చిన హరిజన పిల్లలు అభివృద్ధి చెందుతున్నారు. కాని గ్రామాలలో ఉంటూ కూలీనాలీ చేసుకొని అంటరానివారుగా ముట్టరానివారుగా ఉండి చాకిరీ చేసుకొనేవారి పిల్లలకు సీట్లు దొరకడం కష్టంగా ఉన్నది. కనుక ఎక్కువమార్కులు వచ్చినవారిని జనరల్ సీట్సులో యిచ్చి, తక్కువ మార్కులు వచ్చినవారికి ఆర్థికంగా వెనకబడిపోయిన వారికే యీ సీట్సు కేటాయిస్తే యింకా కొంత మంది హరిజన పిల్లలకు న్యాయంచేసిన వారం అవుతాము. ట్రైబల్సుకు ఇచ్చిన డబ్బు ఖర్చుకావడంలేదు. ఖమ్మం జిల్లా భద్రాచలం ఏరియా అక్కడ ఏజన్సి ప్రాంతానికి కేటాయించినది నూటికి 10 రూపాయాలుకూడ ఖర్చుకాలేదు. కారణం ఏమిటి? ఆఫీసర్సులోపమా, సమితి అధ్యక్షుని లోపమా, అర్థంకావడం లేదు. డబ్బు ఖర్చుపెట్టకుండ ఉంటే ఏజన్సి ప్రాంతంలో వారికి కాలనైజేషన్, హాస్టల్సు, కో ఆపరేటివ్ సంస్థలు, అలాంటి సహాయం లభించకుండ పోతుంది. కాబట్టి ఆడబ్బు అక్కడ ఖర్చుఅయ్యేరీతిగా చూడవలసినదని కోరుతున్నాను.

ఇళ్ల స్థలాలకు డబ్బు కేటాయించడం పెద్దఎత్తున జరుగుతోంది కాని ఒక్క రూపాయికూడ ఖర్చుకావడం లేదు. ఆ గ్రామాదులలో స్థలాలుయిచ్చేవారు గ్రామాధికారులు, పెత్తనదార్లు అయి యుండవచ్చును. ఆ భూమి హరిజనులకు యిచ్చి వసతి కల్పించాలంటే అక్కడ పెద్దవారి వత్తిడి రావడంవల్ల ప్రభుత్వం వెనుకంజ వేస్తున్నారు. ప్రభుత్వం తగిన శ్రద్ధతీసుకొని హరిజనులకు అన్యాయం జరుగకుండ ఇళ్లస్థలాలు వెంటనే యిప్పించాలని కోరుతూ ఇంకా టైములేదు కాబట్టి ముగిస్తున్నాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:—అధ్యక్షా! ఈ డిమాండులో అమాంబాపతుకు సంబంధించినవి ఉన్నవి. స్టేటిస్టిక్స్, ఇతర మిసిలేనియస్ విషయాలుకూడ చేర్చారు. ఈ సోషల్ వెల్‌ఫేర్ డిమాండులో స్టేటిస్టిక్సు

తెచ్చి ఎందుకు కలిపారో తెలియదు. అయితే ఎకనామిక్స్ అండ్ స్టేటిస్ టిక్స్ బ్యూరో ఉన్నది. ఇది ప్లానింగ్ క్రింద ఉంచేవారు. కావలసిన statistical details యివ్వడానికి వీలుగా ఉంటుంది. The following are some of the important schemes to be taken up for implementation:—Strengthening of agriculture Strengthening of agricultural research ఇవన్నీ తెచ్చి దీనిలో చేర్చడం సరైనది కాదు. Preservation of ancient manuscripts దీనికి 4,58,000 ఉన్నవి. Details లేవు. details యివ్వకుండ యీ డిపార్టుమెంటు ఏమిచేస్తున్నదో తెలియకుండ ఉన్నది Welfare depatment క్రింద యీ మినిస్టరీయుస్ అన్నీతెచ్చి చేరిస్తే వీరు ఏమి సమాధానం చెప్పగలరు. ఇది wrong budgeting. వీటిని ఇందులో నుంచి మార్చి డైరెక్టుగా Finance లోకో పంచాయితీరాజ్ లోకో తీసుకొని వాటితో కలపడం న్యాయం. ఇంకొకటి ఎడ్యుకేషన్ డిపార్ట్ మెంట్‌కు పోవలసినది దీనికి వచ్చింది. Compilation of history of freedom struggle in Andhara Pradesh ఇది దీంట్లో తీసుకువచ్చారు. స్వాతంత్ర్యపోరాటము జరిగి ఎన్నాళ్ళో అయితే, ఇప్పటికి మూడు వాల్యూమ్స్ తయారైనవి. మామిడిపూడి వెంకటరంగయ్యగారిని ఎపాయింట్ చేసినారు. వారి పెద్దతనాన్ని నేను క్వశ్చన్ చేయనుగాని. వారికి జాతీయ చరిత్ర వ్రాయటానికి సమగ్రమైన దృక్పథం ఉండజాలదనిమాత్రము చెప్పదలచుకొన్నాను. జాతీయ ఉద్యమం జరిగినప్పుడు ఆయన స్టేటస్కోలో ఉన్నారు. రివల్యూషన్‌లో పార్టీగాలేరు. అటువంటప్పుడు జాతీయ ఉద్యమంలో చేయబడిన త్యాగములన్నీ త్యాగాలుగా వారికి అగుపించవు. ఒక డిస్ ఆర్డరుగా అగుపడుతుంది. ఉదాహరణకు ఒక విషయం చెబుతాను. వారు వ్రాసిన పుస్తకంలో ఒకమాట ఉంది. పల్నాడు తాలూకాలో మించాలపాడులో కన్నెగంటి హనుమంతరావుగారిని కాల్చి పారేసిన తర్వాత, తిరిగి వచ్చేటప్పుడు ఏమి చెప్పారంటే—"Peace was maintained. Is it peace of grave, peace of revolt, or peace of imperialism? It is a revolt" అని వ్రాశారు. ఆ మాట దానిలో వ్రాయటం సరైందికాదు. 1857 ఇండిపెండెన్స్ అనే పుస్తకం సేన్‌గారు వ్రాశారు. దానిలో చివర—"It is a revolt" అని వ్రాశారు. దానిని లోకసభ ఖండించింది. అది తప్పు, రివల్యూషన్ అని మనం అనుకొంటూంటే, రీవల్ట్ అని ఇంగ్లీషు వారు అనేది మీరు అంటారు ఏమిటి అన్నారు. సాఫీగా పరుగెత్తుకుపోయే బండి ఒక గతుకులో పడితే ఎట్లా మన నడుము విరిగిపోతుందో, అట్లా నాకు ఆ మాట విన్నప్పుడు కష్టము అనిపించింది. ఏమైనా, ఆ పుస్తకం తయారైనదిగాని, దానికి ధర ఫిక్సప్ చేయలేదు. అవి ఎక్కడ దొరుకుతాయో చెప్పలేదు. పుస్తకాలు తయారుచేసి ఎవరికి ఇవ్వకుండా ఉంటే ఏమి లాభం ఉంది? గవర్నమెంట్ పబ్లికేషన్ ఎక్కడ ఉంటుందో, అక్కడ అవి

లభించేటట్లు, ఆ మూడు వాల్యూమ్స్‌కు ధర ఫిక్సుచేసి ఎవైలబుల్ చేయమని కోరుతున్నాను. అయితే ఆ వర్క్స్, 1932 జనవరి 4 న గాంధీ గారిని అరెస్ట్ చేయటంతో ఆ చరిత్ర ఆగిపోయింది. తర్వాత చరిత్ర సమగ్రంగా పూర్తిచేయవలసిన అవసరము ఉంది. అది ఆంధ్ర ప్రదేశ్ చరిత్ర కాదు. ఆంధ్రదేశ చరిత్ర. దానిలో తెలంగాణా చరిత్ర కొంత ఉంది. హైదరాబాద్ చరిత్ర కొంత ఉంది. హైదరాబాద్ చరిత్ర పూర్తి అయింది అంటున్నారు. అవి ఒట్టి వాల్యూమ్స్ ఉన్నవి. మీరు ఏ సెల్ఫ్‌ను, రీసర్చి సెక్షన్‌ను పెట్టారో, వారు వ్రాసిన చరిత్ర అంతా స్వరాజ్య పత్రికలో దొరకని చరిత్ర వ్రాస్తే అది జాతీయ ఉద్యమ చరిత్ర కాదని చెబుతున్నాను. ఆ రోజు జరిగిన జాతీయ ఉద్యమ చరిత్ర అంతా ప్రకాశంగారి ఒక్క స్వరాజ్య పత్రిక ప్రచురిస్తూ ఉండేది. ఆ నాడు ఉద్యమంలో ఆహుతి అయినవారి చరిత్ర అంతా స్వరాజ్యపత్రిక వ్రాసినది. ఆనాడు స్వరాజ్యపత్రికలో వ్రాసినదని ఏ ఇంగ్లీషుపత్రికలు వేయలేదు: హిందూపత్రిక వేయలేదు. ఆనాటి స్వరాజ్యపత్రిక ప్రాధాన్యత ఏమిటో, హిందూపత్రికయొక్క కన్సర్వేటివ్స్ పద్ధతి ఏమిటో, ఒక విషయం చెబితే సరిపోతుంది. ఆనాడు కొండా వెంకటప్పయ్యగారు నాన్-కో-ఆపరేషన్‌మీద ఒక స్టేట్‌మెంట్ ఇస్తే అది హిందూ పత్రిక ప్రకటిస్తూ, ఆ వార్త ఎక్కడనుండి తీసుకోబడిందో అది కూడ ప్రకటించటం జరిగింది. This statement was reproduced from 'Swarajya' అని హిందూ పత్రిక వ్రాసింది. అంటే ఆ వార్త స్వేచ్ఛగా వేయటానికికూడ ఆ పత్రికకు భయంగా ఉన్నదన్నమాట. ఆ పత్రికకు ఆ ప్రొప్రయిటీ ఆఫ్ న్యూస్ తీసుకోటానికికూడ దమ్ములు లేకుండా ఉన్నది. అటువంటి పత్రికలలో వచ్చిన విషయములు సేకరించి యీ చరిత్ర వ్రాస్తే, అది సమగ్రమైన జాతీయ ఉద్యమ చరిత్ర అనిపించుకోదు. రీసర్చి సెక్షన్‌లో ఉన్నవారు హిస్టారియన్స్ కావచ్చును. ఒకసారి ప్రకాశం గారు " We are the makers of history, but not keepers of the history " అని అన్నారు. కాబట్టి కీపర్స్ ఆఫ్ ది హిస్టరీకి మేకింగ్ తెలియదు. దానిలో ఉన్న పరిణమాలు వారికి అర్థంకావు. వారు ఊరికే ఫలానావారు చచ్చారనో, పుట్టారనో, పోయారనో చెబుతారు. కాబట్టి ఆ మార్పులు తీసుకురావలసిన అవసరం ఉంది. పాత స్వరాజ్య పత్రికలను ముందుపెట్టుకొని అందులో వ్రాయబడిన విషయాలుచూసి, యీ చరిత్ర వ్రాయవలసి ఉంటుంది. ఆ జాతీయ ఉద్యమంలో ఒక్కొక్కరిని చేసిన హింసాకాండ అంతా ఆ స్వరాజ్య పత్రికలలో ఉంది. కాని వీరు వ్రాసిన దాంట్లో అది అసలు లేదు. ఇందులో అది ఏదోమైల్డ్‌గా వ్రాసి వదలిపెట్టారు. ఇపుడు వ్రాసిన పుస్తకం చరిత్రను ప్రాపగాండ చేయండి. అందరిని చదివించండి. అయితే దానిని రివైజ్ చేయించి ఉన్నతమైన జాతీయ ఉద్యమానికి ప్రతిబింబంగా, అందంగా ఉండేటట్లు ఆ రిపోర్టు తయారు చేయించండి. ఈ రీసర్చికి సెక్రటరీగా ఉన్నవారు అందుకు అర్హులుకారని చెబుతున్నాను. అర్హతలేదని చెప్పటంలో, వారికి యోగ్యత లేదనిగాని, విద్వా

ర్హత లేదనికానికాదు. రాజకీయ అర్హత వారికి లేదు. రాజకీయ ఉద్యమంలో పాల్గొననిది దానినిగురించి ఎవరూ చెప్పలేరు. "Who is who" లో వీరు చేసిన ఘనకార్యం ఏమిటంటే ఐదువేల పేర్లకన్నా ఎక్కువ వ్రాయకూడదని అనుకొన్నారట. ఈ మాట నాకు తెలిస్తే, ఆనాడు రాజకీయ ఉద్యమంలో పాల్గొన్నవారిని అంతమంది వెళ్ళకండి, 20, 30 మంది మాత్రమే వెళ్ళండి, రేషన్ చేయండి, ఎక్కువమంది వెడితే, మీ పేర్లు దీనిలో రావు అని చెప్పేవాడిని ఇది చాలా ఇన్సల్టు. ఇది జాతీయ ఉద్యమానికి దేశ భక్తులకు చాలా అవమానము. ఎవరు వెళ్ళారో వారిపేర్లు వ్రాయవలసిన బాధ్యత మనది. వారంతా తమపేర్లు ఇవాళ పుస్తకంలో పడతాయని వారి బొమ్మలు పడతాయని ఆనాడు ఉద్యమంలోకి వెళ్ళలేదు. స్వాతంత్ర్యం కోసం ఆహుతి కావటానికి వారు ఉద్యమంలో ప్రవేశించారు ఇవాళ వారి పేర్లు వ్రాయటానికి కాగితం రేషనింగ్ అయి, వారిపేర్లు రేషనింగ్ అయితే— మీరు ఆ జాతీయ ఉద్యమాన్ని అవమానపరుస్తున్నారా?, జాతీయ వీరులను అగౌరవపరుస్తున్నారా?-అని అడుగుతున్నాను, ఈ "who is who" అన్న దాంట్లో ఎవరిపేరు లేకపోయినా వారికి అగౌరవము కాదు. వారంతా మహోన్నత త్యాగాలుచేసిన వీరాధివీరులు. కాని వారిపేర్లు వ్రాయకపోతే అప్రతిష్ట ఎవరికి వస్తుందంటే—ఇంతగొప్ప మహానుభావుల పేర్లు ఇందులో వ్రాయలేదేమిటి, ఎవరు ఇది వ్రాసింది—అని యీ ప్రభుత్వాన్ని, ఇది వ్రాసినవారిని తిట్ట వలసివస్తుంది.

మనకు నిజమైన స్వరాజ్యం వచ్చిందా అన్నది చూడాలంటే, మనకు స్వతంత్రం వచ్చినతర్వాత సోషల్ వెల్ఫేర్‌కు ఎంత ఖర్చుపెట్టాము. యీ వెనుకబడిన కులాలవారి జీవితంలో ఏమి మార్పులు తీసుకవచ్చాము అన్నది చూడటం ముఖ్యమైనది, ప్రధానమైనది. దీనిపై జయప్రకాశ్ నారాయణ్ కమిటీ వేశారు. వారు ధనవంతులు ఇంకా ధనవంతులు ఆయినారని, పేదవారు మరింత పేదవారు ఆయినారని చెప్పారు. హరిజనులకు స్థలాలు ఇప్పించమని అందరూ అడుగుతున్నారు. ఇవాళ పెద్ద రైతులు హరిజనులయొక్క స్మశానాలను కూడ కాజేస్తున్నారు చచ్చినవారిని తగులబెట్టుకోటానికైన స్థలాలు లేకుండా చేస్తున్నారు. మీ వెల్ఫేర్ డిపారుమెంట్ చచ్చిన శవాలకైనా చోటు యివ్వమని అడుగుతున్నాను. ఎక్కడైతే మంచి మాగాణి ఉన్న స్మశానాలు ఉన్నవో, అవి కలిగిన రైతులు తీసుకొని, ఎవరైనా శవాలను అక్కడకు తీసుకుపోతే వారిని యీ పెద్ద రైతులు తన్ని వెళ్ళగొడుతున్నారు. వారు శవాలను ఎక్కడ తగలెయ్యాలో, పాతెయ్యాలో తెలియక అవస్థపడుతున్న పరిస్థితులు ఉన్నవి బ్రతికి వున్నవారికి చోటు లేక పాతెపోయె—చచ్చిన వారికైన చోటులేదా అని అడుగుతున్నాను.

మిస్టర్ డిప్యూటి స్పీకర్:— గ్రోమోర్ ఫుడ్ కోసం అది ఉపయోగిస్తున్నారు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:- ఆ పెద్ద రైతులు ఆ ఫుడ్ అంతా తీసుకుపోయి బ్లాక్‌మార్కెట్‌లో అమ్ముతున్నారు. హరిజనులకు ఇండ్ల స్థలాలు ఇవ్వటానికి తమవద్ద డబ్బులేదని గవర్నమెంటువారు అంటున్నారు. నేను ఎప్పటినుండో చెబుతున్నాను. మీరు డబ్బు యివ్వగలిగింది యివ్వండి, సంతోషము. లేదా, ప్రభుత్వం భూమి ఎక్వయిర్ చేసి, ఆ డబ్బు ఇవ్వమంటే, లక్షలాది పేదప్రజలు ఆ డబ్బు మీకు అడ్వాన్సు ఇస్తారు. గవర్నమెంటు రెఫ్యూజు చేసినప్పుడు నేను సత్తెనపల్లి తాలూకా భీమవరంలో అలాగె చేశాను. అక్కడి వారిచేత ఎనిమిది వేల రూపాయల డిపాజిట్ చేయించి, ఐదు ఎకరాలు వారికి గవర్నమెంటుచేత ఇప్పించాను.

శ్రీమతి టి. ఎస్. సదాలక్ష్మి:- ఎవరు యిచ్చారు? హరిజన ప్రజలా?

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:- డబ్బు హరిజనులు కూడ ఇవ్వటానికి తయారుగా ఉన్నారు. మీరు ఇవ్వవద్దని చెప్పటంలేదు. గవర్నమెంటు అందుకు డబ్బు లేదనే బదులు, ఆ డబ్బు కోసం వారిని అడగండి. మీరు ప్రభుత్వం లాండ్ జనరల్ రేటుక్రింద ఎక్వయిర్ చేసి యిస్తాము, దానికి కావలసిన డబ్బు మీరు ఎడ్వాన్సు చేసి యివ్వండి-అని అంటే యిస్తారు. అలా చేస్తే, సెంటుకు ఐదు రూపాయలు పడుతుంది. మహా హెచ్చుపడితే 10 రూ.లు మించి పడదు. కాని అతడు విడిగా కొనుక్కోవాలంటే, గజానికి మూడు రూ. లు యివ్వమంటారు. ఇండ్లు ఇస్తామంటారా, సంతోషము. ఇండ్లకు డబ్బు యిస్తామంటారా, సంతోషము. ఇండ్ల స్థలాలు యిస్తామంటారా, సంతోషము. ఏదో ఒకటి యివ్వండి. కాని ఇవాళ మీరు ఇచ్చే స్థితిలో లేరు. మీరు హరిజన వెల్‌ఫేర్ పంచాయితీరాజుకు అప్పగించినపుడు, పంచాయితీరాజ్‌లో కొత్త ఫ్యూడలిజమ్ తీసుకువచ్చి, గ్రూపుల కోసం, ఊళ్ళో వున్న ధనవంతులను పంచాయితీ బోర్డ్సు ప్రెసిడెంట్సుగా చేసినపుడు, ఆ పెద్ద ధనవంతులైన రైతులను పేద హరిజనులకు గ్రామాలలో భూములు యివ్వమని తీర్మానము చేయమంటే— వారు అట్లా తీర్మానం చేస్తే, తమ పాలం పోతుందనిచెప్పి, అటువంటి తీర్మానం చేయకుండా ఆ కాగితం చింపి అవతల పారెసే పరిస్థితి వున్నప్పుడు—హరిజనులకు గ్రామాలలో ఇండ్లస్థలం దొరుకుతుందా అని అడుగుతున్నాను. పెద్ద ధనవంతుల పొలాలే ఊరికి అనుకొని వుంటాయి. చివర వుండే భూమి బీదవాడి భూమి వుంటుంది. పెద్ద రైతులు గ్రామాలలోని స్మశానాలే స్వాధీనం చేసుకొంటున్న పరిస్థితి ఉన్నప్పుడు హరిజనులకు భూములు ఇండ్ల స్థలాలు గ్రామాలలో ఎక్కడ దొరుకుతాయి? మనయొక్క హృదయం సంస్కరింపబడాలంటే, గట్టిబడకుండా ఉండాలంటే, నెలకు ఒకసారి అయినా హరిజనుల ఏరియాకు వెళ్ళి చూసివస్తే బాగుంటుంది. అలా నెలకు ఒకసారి హరిజనుల ప్రాంతానికివెళ్ళి చూసివస్తే, యీ పెద్దలనుకొనేవారి హృదయాలు గడ్డుపారవు, గట్టిపడవు. పెద్దలమని చెప్పుకొనే వారందరు విధిగా హరిజన ప్రాంతాలు వెళ్ళిచూస్తే, వారి పర్థిసితి ఎట్లా ఉన్నదో, మురికి కొంపలతో.

దీపాలు లేక, తిండిలేక, ఇంటికప్పులు లేక వారి పరిస్థితి ఎంత హృదయ విదారకంగా ఉన్నదో తెలుస్తుంది. 18 సంవత్సరాల స్వరాజ్యం తర్వాత కూడ వారి పరిస్థితి ఎట్లా ఉన్నదో మనకు తెలుస్తుంది. అంతా బాగా జరుగు తున్నది అనే అభిప్రాయం లేకుండా పోతుంది. ఏజన్సీ ఏరియాలోని ఏజన్సీ ప్రజల అభివృద్ధికి డెవలప్‌మెంటు బోర్డు వేయుటం అవసరమని చెబు తున్నాను. అక్కడ కార్పొరేషన్ ఉన్నది కదా అని చెప్పవచ్చును. ఆ కార్పొరేషన్ మరొక పెట్టుబడిదారీ సంస్థ అయినది. అన్నింటికి కలిపి తాలూకాకు ఒక కోపరేటివ్ సొసైటీ కాకుండా, ఐదారు గ్రామాలకు సంబం ధించి ఒక కోఅపరేటివ్ సొసైటీ పెట్టించి వాటిద్వారా వస్తువులు తెప్పించి, మళ్ళీ వారికి కావలసిన వస్తువులు వారికి అమ్మించినట్లయితే న్యాయంగా ఉంటుంది వాటి ధరలు నిర్ణయించేది గవర్నమెంటు కాదు. ఏ మొనా పలినుండి యీ గిరిజనులను బయటపడేద్దామని అనుకొంటున్నామో, వారికే మళ్ళీ ఆ వస్తువులు అమ్మబోయేటప్పటికి వారు బిగిసిపోయేటప్పటికి నష్టపడు తున్నాము. రాష్ట్రం మొత్తంమీద గవర్నమెంటు నడుపుతున్న కన్‌జూమర్ సొసైటీలకు యీ ఏజన్సీ ప్రజలకు చెందిన వస్తువులు, లవంగాలు, పిప్పళ్ళు చింతపండు వగైరాలు పంపిస్తే వారికి ఎక్కువ ధర ఇవ్వగలుగుతాము. అందుకు ప్రభుత్వం పెట్టవలసిన ఖర్చుకూడ ఎంతో వుండదు. దీనిని అభివృద్ధి చేయాలని కోరుతూ, ఇతర విషయాలు చెప్పటానికి టైమ్ లేనందుకు చింతపడుతూ విరమిస్తున్నాను.

శ్రీ పి. మహేంద్రనాథ్ (నాగర్ కర్నూలు): — అధ్యక్షా, సాంఘిక సంక్షేమ అమాత్యుల వారు తమ demand ను గురించి మాకు అంద జేసిన నివేదికలో budget ప్రతిపాదనలు, సంక్షేమ పద్దులు చాల సాముదాయకంగా కనబడుతున్నాయి, scheduled , తెగలకు సంబంధించి నంత వరకు వేరే పద్దు చూపించబడినది. కాని హరిజనులు, ఆర్థికంగా వెనుకబడిన తరగతులకు, తదితర వెనుకబడిన తరగతులకు కలిసి ఒకే పద్దు. గత సంవత్సరం నుంచి ఈ budget పద్దులలో చూపడం జరుగుతున్నది. దానికి కారణాలు ఏమిటో మంత్రిగారు తమ ఉపన్యా సంలో చెప్పాలని కోరుతున్నాను. ఈ హరిజనుల సంక్షేమం కొరకు మొత్తం మీద ఈ సంవత్సరం పద్దులో కొంత హెచ్చు కేటాయింపు ఉన్నందుకు మంత్రిగారు సంతోషిస్తున్నాను అని తమ ఉపన్యాసంలో చెప్పారు. ఈ కొద్దిమొత్తం హెచ్చింపు ఈ నాడు హరిజనుల అభివృద్ధికై ఆశించిన పథకాలకు ఏ మాత్రం చాలవు. కనుక యింక హెచ్చు మొత్తాలు కేటా యించాలని నేను వారిని కోరుతున్నాను. హరిజనుల అభివృద్ధి, వారి విద్యాభి వృద్ధి, ఆర్థికాభ్యున్నతి వగైరా కార్యక్రమాలకు సంబంధించిన మంత్రిగారు తమ ఉపన్యాసంలో కొన్ని వివరాలు యిచ్చారు. దానిలో ఆంధ్రలో యిన్ని hostels, తెలంగాణాలో యిన్ని hostels, ఆ hostel లో చదివే విద్యార్థులు యిందరు, వారికి యిచ్చిన మొత్తం యింత అని చెప్పబడింది.

Hostel లో విద్యా బోధన పూర్తి చేసిన తరువాత ఆ విద్యార్థులు ఏమి చేస్తున్నారు? ఎంతమందికి ఉద్యోగాలు దొరికినాయి. ఎంతమంది జీవనోపాధి పొంది తమకాళ్ళపై నిలబడి బ్రతకగలుగు తున్నారు, అనే విషయాలు ఏవీ ఈ నివేదికలోగాని, పద్దులలోగాని ఎక్కడాకూడా చెప్పబడలేదు, సంక్షేమం అంటే ఏదో డబ్బు కేటాయించి ఖర్చుచేయడంకాదు, సంక్షేమం అంటే ఏ పద్దు క్రింద ఎంతమొత్తం కేటాయించినామో ఆ మొత్తం ఏ విధంగా వినియోగింపబడింది, ఆ వినియోగం వల్ల ప్రయోజనం చెందిన వ్యక్తులు ఎంతవరకు ఆర్థిక వ్యవస్థ బాగు చేసుకోగలిగారు. సంఘంలో సాంఘికగా ఎంతవరకు న్యాయం పొందగలిగినారు అనేది, ఏ సంవత్సరం budget లో చూసినా యిది ఒక్కటే విషయం మా ఎదుటికి వస్తుంది. ఇంత డబ్బు కేటాయించాము, ఇంతమంది విద్యార్థులకు Scholarships యిచ్చినాము. యిది ఒక్కటే వింటున్నాము, ఈ విధంగా విద్యావంతులను చేసిన తరువాత వారిలో ఎంతమందికి ఉద్యోగాలు యిచ్చాము. వారు ఎంత వరకు బాగుపడ్డారు ఆ వివరాలు ఏమిటో ఈ శాఖవారు చెప్పడంలేదు. దీనికి ఒక లోపం కనబడుతున్నది, హరిజన welfare పద్దు వరకు ఒక ప్రత్యేక Director లేకపోవడం, మిగతా అన్ని సాంఘిక సంక్షేమ కార్యక్రమాలకు సాముదాయకంగా ఒక డైరక్టరు ఉండడం, వారికి కావలసిన సమయం లేకపోవడము, అవన్నీ ఒకే పద్దులో, ఒకే రిపోర్టులో కలిపి చెప్పడం జరుగుతోంది. హరిజనులు అభివృద్ధికావాలి, దేశంలో వీరికి సాంఘికంగా న్యాయం కావాలి అంటే ప్రత్యేకంగా Director ను వేసి, వారి యొక్క దైనందిన యిబ్బందులను గురించి సాంఘిక సంక్షేమ శాఖ ఎంత వరకు తోడ్పడుతోందో, ప్రతిసంవత్సరం ఒక నివేదిక తయారు చేయాలి. మొత్తం దేశంలో ఈ నాడు హరిజనుల సంఖ్య ఎంత? వారిలో ఎవరికి ఎలాంటి సౌకర్యాలు కావలసి యున్నది ఆ అవసరాలు మనం ఎంతవరకు తీర్చగలుగు తున్నాము అంతా ఒక సర్వే రూపంలో ప్రతి సంవత్సరం మన శాసనసభకు అందజేసినట్లు ఉంటే నిజంగా మనం దేశానికి ఎంతవరకు తోడ్పడుతున్నాం అనేది అంచనా వేసుకోవచ్చునని మనవి చేస్తున్నాను, Hostels విషయంలో తెలంగాణాలో hostels చాల తక్కువ ఉన్నాయి. ఈ సంవత్సరం ప్రభుత్వం వారు 50 hostels స్థాపిస్తాము అని చెపుతున్నారు. ఈ 50 hostels తెలంగాణా ప్రాంతంలో స్థాపించ వలెనని నేను మంత్రిగారిని కోరుతున్నాను. Hostels గురించి యింకో విషయం వారి దృష్టికి తీసుకురావలసియున్నది. Private management లో మేనేజరు subsidy hostels నిర్వహిస్తారు గనుక అక్కడక్కడ కొన్ని విరాళాలు సేకరించి, ప్రభుత్వం యిచ్చే డబ్బు చాల నప్పుడు ఆ hostels ను బాగా చేసే ఆచారం ఉన్నది. కాని యిటీవలనే directorate కొన్ని hostels managers వసూలు చేసిన విరాళాలు తిరిగి యివ్వాలని అట్లా యివ్వక పోయినట్లయితే వారికి యిచ్చే grant లో నుండి తగ్గించాలని ఆదేశాలు యిచ్చినట్లు తెలియవచ్చినది. అదిసరైన పద్ధతి కాదు, subsidized

hostel అనగనే- గవర్నమెంటు యిచ్చే ఆర్థిక సహాయం చాలనప్పుడు మరోవిధంగా దా- పరిస్థితులు మెరుగు పరచడానికి విరాళాలు వాళ్ళు వసూలు చేయవలసిందే, కాని వసూలు చేసిన విరాళాలను, ప్రభుత్వం వారికి యిచ్చే grant లో నుంచి తగ్గించాలనే వాదన న్యాయమైనది కాదు, ఈ విషయం ప్రభుత్వం పునరాలోచించాలని నేను కోరుతున్నాను. వీరి ఆర్థిక పరిస్థితులు మెరుగు పరిచే విషయాలు సాధారణంగా ప్రభుత్వ భూములు కేటాయించడం, వారికి మంచి నీటి బావులు త్రవ్వించడం, ఇండ్లస్థలాలు కేటాయించడం వగైరా జరుగుతుంది, కాని దురదృష్టవశాత్తు land assignment, ఇండ్ల స్థలాల సేకరణ బావులు త్రవ్వకం ఈ కార్యక్రమాలు ఏవీ ఈ శాఖ అధ్వర్యంలో లేవు. ఈ శాఖ అధ్వర్యంలో లేనప్పుడు ఈ కార్యక్రమాలు ఏ విధంగా నిర్వహించబడుతున్నది, దాని పర్యవేక్షణ ఎవరు చేయాలి, ప్రతి జిల్లాలో యివ్వాళ కలెక్టరు గవర్నరు మాదిరిగా ఉన్నారు. వారి general administration ఎంత హెచ్చుగా ఉన్నది అంటే- ఎన్నిసార్లు వారి దృష్టికి తెచ్చినా ప్రత్యేకంగా హరిజన సమస్యలకు కావలసినంత దృష్టి యివ్వ లేకపోతున్నారు. అటువంటప్పుడు సాంఘిక సంక్షేమ శాఖవారు Planning Department లో చేసినట్లుగా ప్రతి Collectorate లో లేకుంటే తమకు ఉన్న Social Welfare Office లోనే ఒక Assistant ను అదనంగా వేయాలి, ఆ department అధ్వర్యంలో హరిజన వెల్ ఫేర్, గిరిజన వెల్ ఫేర్, వెనకబడిన తరగతుల వెల్ ఫేరుకు సంబంధించిన ఏ కార్యక్రమాలు నిర్వహింప బడుతున్నాయో అవి సమన్వయపరచి ఎప్పటికప్పుడు తగిన సహాయం అందజేయడానికి ప్రత్యేకంగా, అదనంగా ఒక అఫీసరును వేయాలని కోరుతూ విరమిస్తున్నాను.

శ్రీ. కె. బాబురావు (పోలవరం):— అధ్యక్షా, ఈ demand సందర్భంలో ప్రభుత్వ దృష్టికి కొన్ని విషయాలు తీసుకు రాదలచుకొన్నాను. ఆంధ్ర షెడ్యూలు తెగల సహకార ఆర్థిక అభివృద్ధి సంస్థ, లిమిటెడ్, విశాఖపట్టణం అని ఒక సంస్థ గత 5, 6 సంవత్సరాలనుంచి పనిచేస్తూ ఉన్నది. దానిలో చెప్పారు, అదివాసుల అర్థిక ప్రమాణాలను పెంపొందించడం కోసం ఏజెన్సీ ప్రాంతాలలో ఆర్థిక పరిస్థితిని అభివృద్ధి చేయడం, మైదానాల లోని వ్యాపారులు, ఋణదాతలు వీరిని స్వలాభం కోసం వినియోగించు కోవడం నుంచి కాపాడడం— ఈ సంస్థ ఆశయం అని చెప్పారు. ఇది నిజంగా విచారణ చేసి చూస్తే ఇది వరకు మైదానం నుంచి వచ్చే వర్తకులు షావు కారుల కన్న ఎక్కువ అన్యాయంగా దానియొక్క కార్యక్రమాలు ఉంటున్నాయని మనకు విశదం అవుతుంది. ఉదహరణకు రెండు విష యాలు చెపుతాను. ఫారెస్టు మెన్యూర్ ప్రొడ్యూస్ అని తీసుకువచ్చి అమ్ముతూ ఉంటారు. చింతపండు, అడ్డాకులు, - విస్తళ్ళు కుట్టుకునే అకులు- ఇదివరకు మైదానంనుంచి వచ్చిన వర్తకులు కిలో చాల ఎక్కువ

rate యిచ్చేవారు. అందులో సగం కూడ ఈ Corporation వారు యివ్వడంలేదు. చింతపండు కిలో 60 పైసలకు కొంటున్నారు. వారు తిరిగి రు. 1-20 పైసలకు అమ్ముతున్నారు. లాభసాటి వ్యాపారం చేస్తు న్నారు గాని గిరిజనులు సంక్షేమానికి ఉద్దేశింపబడినట్లుగా అక్కడ గిరి జనులు ఎవరూ అనుకోవడంలేదు. వారికి ఆ సహకారం జరగడంలేదు. ఈ సంస్థ ఆదివాసులకు మూడు రకాల ఋణాలు మంజూరు చేస్తున్నది. స్వాటా మూలధనం ఋణాలు, అత్యవసర ఋణాలు. పూచీ ఋణాలు, ఇందులో పూచీఋణాలు తప్ప తతిమా ఋణాలు ఏవీ వారికి యివ్వ డంలేదు. గతంలో మేము చాలసార్లు ప్రభుత్వానికి మనవిచేశాము. వ్యవసాయ అవసరాలు తీర్చేలాగ ఆ ఋణాలు ఉండాలి. గిరిజనులను దోపిడి నుంచి కాపాడాలి అంటే వారికి కావలసినంత ఋణాలు యిచ్చే ఏర్పాటు చేయాలి వారు వ్యవసాయం, యితర కార్యక్రమాలు చేసుకోడానికి కావలసినంత ఋణం యిచ్చే ఏర్పాటు చేయాలి. 1917 Central Act ఆధారం చేసుకొని వారికి యితరులు ఎవరు ఋణాలు యివ్వడంగాని, వారి భూములు కొనడంగాని, వారిభూములలో వ్యవసాయం చేసుకోడానికి గాని అవకాశం లేకుండా ప్రభుత్వం చేసినది. అందుచేత వారికి ఋణాలు యివ్వడం, యింకా అనేకరకాల ఆర్థిక సహాయం చేయడానికి పూనుకోవల సిన బాధ్యత ప్రభుత్వం మీద ఉన్నది. వారికి వ్యవసాయ అవసరాలు తీర్చే ఋణాలు యివ్వకపోగా బలవంతంగా కొన్ని ఋణాలు యిస్తున్నారు వైజాగ్ సంస్థకు branches ఉన్నాయి. కన్నాపురంలో East Godavari District లో, branches ఉన్నాయి. ఈ మధ్య ఖమ్మం జిల్లాలో కూడ open చేశారు. వారికి యింతంత ఋణాలు యివ్వాలని కొన్ని targets fix చేస్తారు. ఈ centre లో 50 వేలు, 60 వేలు, గిరిజనులకు ఋణాలు యివ్వాలని proposal ఉన్నది. దాని ప్రకారం అవసరం ఉన్నా లేకపోయినా పంట రోజులలో గిరిజనులు సంతలకు వచ్చినప్పుడు ఉద్యోగస్థులు 20 రుపాయలు అప్పుయిస్తున్నాము తీసుకోమని బలవంతంగా యిస్తున్నారు. ఆ 20 రూపాయలు అవసరమైన విధంగా ఖర్చుపెట్టు కుంటున్నారు. అవసరం లేకుండా పుచ్చుకొన్న అప్పు గనుక వారికి జ్ఞాప కం ఉండదు. కొంతకాలం పోయిన తరువాత ఆ ఋణం వసూలు చేస్తున్నారు. అది షావుకారులు వసూలుచేసే చక్రవడ్డీకన్న అధికం అవుతోంది. 20 రూపాయలు యిచ్చి 4 సంవత్సరాల తరువాత 60 రూపాయలు వసూలు చేసిన incidents కన్నాపురం area లో ఉన్నాయి. అవి కావాలంటే మంత్రిగారికి నిదర్శనాలతో అంప జేస్తాను వ్యవసాయావసరాలు తీర్చడానికి, ఎడ్లు మొదలైనవి కొనుక్కోవడానికిగాను వంద, రెండు వందలు, మూడు వందలరూపాయిలు కనుక యిచ్చినట్లయితే వారికి ఆ ఋణాలు వుపయోగపడతాయి. అంతేగాని, పది, యిరవై యివ్వడంవలన వారికి మనం ఎటువంటి సహాయం చేసినట్లుకాదు. ఈ

విషయాన్ని దృష్టిలో పెట్టుకొనవలసినదిగా కోరుతున్నాను. అంతేగాని, యీ కొత్త రకమైన దోపిడి విధానానికి వారిని గురిచేయడం మంచిదికాదని మరొకసారి చెబుతున్నాను.

ఇక సరకులు కొనే విషయంలో వీరికి యే ఒక టార్గెట్ ఫిక్స్ చేస్తారు. అయితే వీరు బయటి వర్తకులవద్ద తప్ప వీరివద్ద గిరిజనులవద్ద సరుకులు కొనడం లేదు. కొన్నికొన్ని సరుకును బయటకు తీసుకువెళ్లి ఈ విపరీతమైన ధరలకు అమ్ముతున్నారు. కార్పొరేషన్ యీ విధంగా పనిచేస్తున్నది. అందువలన యీ సంస్థను నో ప్రాఫిట్ నో లాస్ బేసిస్‌పై రన్ చేస్తే బాగుంటుంది. ప్రభుత్వం యీ సంస్థ గురించి చాలా డబ్బు వినియోగించింది. కాని, యింత డబ్బు ఖర్చు పెట్టడంవలన, గిరిజనులకు ఎంత వరకు దానివలన లబ్ధి చేకూరినదనే విషయం ఆలోచించాలి. ఆ విషయంలో ఎంక్వయిరీ జరిపి స్టాటిస్టిక్స్ తయారు చేయించవలసిందిగా కూడా కోరుతున్నాను. ఇంతకుముందు 1917 సెంట్రల్ యాక్టును గూర్చి చెప్పాను. వెస్ట్ గోదావరి పోలవరం తాలూకాలో ఏజన్సీ ప్రాంతం వుంది. అసలు 1917 సెంట్రల్ యాక్టు వుద్దేశమేమంటే—ఆ భూములు ఎవరూ కొనకూడదు. అందులో యితరులెవరూ వ్యవసాయం చెయ్యకూడదు. ఇతరులెవరూ అడ్డుపెట్టకూడదు. అయితే దానికిగాను మన ప్రభుత్వమేమీ వారికి సహాయం చెయ్యడం లేదు. చేయకపోగా, దీనిని కంట్రోలుచెయ్యడం కొరకు రెవిన్యూ సిబ్బందిని, డిప్యూటీ తహశీల్దారు రాంక్‌లో ఆంధ్ర ప్రాంతంలోను, తెలగాణా ప్రాంతంలో గూడ వేశారు. వారు చేస్తున్నది ఏమిటి? వారు రైతువద్దకు వెళ్లి నీ పొలం కొన్నది అన్యాయం అని పెటిషన్లు తీసుకుని, లంచం పుచ్చుకొనడం జరుగుతున్నది. గిరిజనులకు భూములను యిప్పించడానికి యిది వుపయోగపడడంలేదు. వారు లంచాలు పుచ్చుకొనడానికి మాత్రం వుపయోగపడుతున్నారు. నేను ఆర్. డి. ఒ. గారికి స్వయంగా మనవిచేసుకున్నాను. వారు డెప్యూటీ తహశీల్దారుగారికి సూచించారు. వారేమంటారంటే డ్రాఫ్టు రూల్సు లేవు. అవి వుంటేగాని డిస్పోజాఫ్ చేయలేము కాబట్టి, డ్రాఫ్టు రూల్సు వచ్చేవరకు యిలాగే వుంటుందని చెప్పారు. ఈ విషయాన్ని రెవిన్యూ మంత్రిగారికి ఆ ప్రాంతం వచ్చినప్పుడు మనవిజేసుకున్నారు అక్కడున్న ట్రైబ్స్. వారు సమాధానం అయితే చెప్పారుగాని, అది యింతవరకు ఆచరణలోనికి రాలేదు. ఎన్నో పెటిషన్లు వచ్చాయి; యింకా ఎంతోమంది పెటిషన్లు యివ్వడానికి తయారుగావున్నారు. డిస్పోజాఫ్ చేయకుండా పెండింగుగా ఆ కేసులన్నీ పెట్టుకునికూర్చున్నారు. అందువల్లన వాటిని వెంటనే డిస్పోజాఫ్ చేయడానికి తగు కార్యక్రమాన్ని చేపట్టవలసినదిగా కోరుతున్నాను.

ఇంక, గిరిజనులకు ఇళ్లస్థలాల కేటాయింపు విషయం వుంది. చాల ఇళ్ళస్థలాలు గిరిజనులకు యిస్తున్నట్లుగా చెప్పారు యీ ప్రసంగంలో. ప్రశ్నోత్తరాల సమయంలో చెప్పారు ఒకసారి—జీలుగుమిల్లి ఫిర్కాలో

నాలుగువేల ఎకరాల బంజరు భూమి వున్నట్లు, అందులో మూడువేలకు పైగా గిరిజనులకు పట్టాలిస్తున్నట్లు. అవి యింతవరకు యివ్వడం జరగ లేదు సరిగదా, గిరిజనేతరులకు తాత్కాలిక కౌలుకు, ఆదర్శక్షేత్రం పేరుపెట్టి యివ్వడానికి ప్రయత్నిస్తున్నారు. ఈ రకమైన, గిరిజనుల అభివృద్ధికి ఆటంకముగా తయారయ్యే, యీ పద్ధతికి స్వస్తిచెప్పి, వారిని ఈ ప్రమాదము నుండి కాపాడి, వారికి తగు సహాయము చేయవలసినదిగా కోరుతున్నాను.

శ్రీ కె. నరసయ్య (పొందూరు):—అధ్యక్షా, సాంఘిక సంక్షేమ శాఖామాత్యులు ప్రవేశపెట్టిన డిమాండును నేను బలపరుస్తున్నాను. ఇది యించుమించుగా ఐదుకోట్లు వున్నది. ఇందులో హరిజన, గిరిజన, వెనుకబడిన జాతుల పెన్షన్స్ కూడ కలిసి వున్నది. వీటన్నింటిని కలిపి చూస్తే ఇది చాలా తక్కువ మొత్తమని మనం గ్రహించాలి. కనీసం కోటి రూపాయిలైనా వుండడం అవసరమని మనవి జేస్తున్నాను.

హరిజన, గిరిజనులతోబాటుగా మన ప్రభుత్వం తక్కిన పతిత జాతుల అభివృద్ధికి కూడా చాలా శ్రద్ధ తీసుకుంటున్నది. అందుకు ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను. కాని, దానికి ప్రత్యేకమైన అటెన్షన్ అవసరమని మనవిజేస్తున్నాను. గ్రామాలలో హరిజనుల దుర్భర జీవితయాతనలను గమనించి, వారి ప్రొఫెషన్ ఏమిటి? అని యోచించి, వ్యవసాయమే వారి బ్రతుకుతెరువు అని గమనించి దేశంలోని బంజరు భూములలో వారికి అవకాశం కలిగించాలని సెంట్రల్ గవర్నమెంటువారు ఇన్‌స్ట్రక్షన్స్ యివ్వడం జరిగింది. ఇక్కడ మన ప్రభుత్వం కూడా 60 పర్సెంటు వరకు వీరికి అవకాశం యివ్వాలని చెప్పినప్పటికి ఆ కార్యక్రమం అలాగే వున్నది. ఇది రెవిన్యూ ఆఫీసర్సు, ప్రత్యేకంగా కలెక్టరుయొక్క స్పెషల్ అటెన్షన్‌పై ఆధారపడి వుంటుంది. అందువలన కలెక్టరు ప్రత్యేమైన అటెన్షన్ దీని గూర్చి పే చేసే విధంగా చూడమని ప్రార్థిస్తున్నాను.

రెండవది—హాస్టల్సు విషయమున్నది. 1950 లో శ్రీకాకుళం జిల్లా ఏర్పాటు కావడం, 52 లో సోషల్ వెల్‌ఫేర్ డిపార్టుమెంటు ప్రత్యేకంగా ఏర్పాటు కావడం జరిగింది. అప్పటినుండి చూస్తే 56 లో హాస్టల్సు అక్కడ ప్రారంభించబడ్డాయి. దానినిబట్టి ఆ జిల్లాలో విద్య పొందినవారు ఎంతమంది వుంటారో తమరే ఆలోచించవచ్చు. చాలా వెనుకబడివున్నారు. దండాసి అనే వారున్నారు. వారిలో ఎనిమిదవ తరగతి వరకు కూడ చదువుకున్నవారు లేరు. హడ్డి అనే జాతి వుంది. వారిలో అయిదవ తరగతి వరకు చదువుకున్నవారు కూడా లేరు. మాలవారికి సంబంధించి—ఇచ్ఛాపురంలో హైస్కూలు కూడా లేదు. సోంపేటలో స్కూలు ఫైనలు కూడా పూర్తిచేయలేని స్థితిలో వున్నారు. ఇంక వుద్యోగాలలో చూస్తే డెప్యూటీ తహశీల్దారు రాంకులోగాని కనీసం రెవిన్యూ ఇనస్పెక్టరు రాంకులో కూడా ఒకరిద్దరు తప్ప యింక ఎవరూలేరని

చెప్పడంలో అతిశయోక్తి లేదు. శ్రీకాకుళం జిల్లాయేగాక, విశాఖపట్నం జిల్లాలో కూడా యిదే విధంగా పరిస్థితి వున్నది; 1948 లో అది ఏర్పాటు చేయబడినప్పటికి ఈ రెండు జిల్లాలకు సంబంధించి యీ విషయంలో ఒక డెవలప్‌మెంటు బోర్డును ఏర్పాటు చేయవలసినదిగా నేను మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

ఈ వేళ ఓపెన్ చేసిన హాస్టల్సులో 12-20 మందికంటే లేరు. ఒకొక్క హాస్టలులో పదిలాటి బోర్డర్సు వుంటున్నారు. ప్రతి హాస్టలులోను 50 మంది బోర్డర్సు వుండాలని పెట్టాలి. 200 దాటినచోట స్టాప్ చేసి 50 పర్సెంట్ అయినా యింక్రీజు చేయవలసిన అవశ్యకత వుందని నేననుకుంటున్నాను. ఎడ్యుకేషనల్ ఫెసిలిటీస్ విషయం వుంది. విద్యా విషయంలో విశాఖపట్టణం శ్రీకాకుళం జిల్లాలు రాష్ట్రం మొత్తంమీద పోటీ చేసినప్పుడు వాటికి థర్డ్‌క్లాస్ వస్తుందేమో? బి. ఏ. లు తప్ప తక్కిన వారు లేరనుకుంటాను. ప్రావిన్షియల్ లెవల్‌లో అప్పాయింటుమెంట్సు చేసినప్పుడు వారికి ప్రత్యేక అవకాశాలు యివ్వవలసిన అవసరం వుందని గుర్తించాలి. అన్‌టచబిలిటి వుంది సవర్ణులు పడిచే శ్రీవలలోనూడ ఏరు నడపడానికి వీలులేని ప్రమాదం వుంది. శ్రీకాకుళం జిల్లాలో అన్‌టచబిలిటి కనబడుతున్నది. రిమూవల్ ఆఫ్ అన్‌టచ్‌బిలిటి గురించి పోలీసు తహశీల్దారు— ఉభయులు కూడ గ్రామాలు విజిట్ చేసి అన్‌టచ్‌బిలిటీ లేకుండ వున్నదా. వారికి ఎంట్రెన్స్ వుందా లేదా, చాకళ్ళు బట్టలు ఉతుకుతున్నారా లేదా, అస్పృశ్యతా నివారణ చట్టం ప్రొవిజన్సు అమలు జరుగుతున్నావా లేదా అనేవాటిని గురించి నెలకు ఒక రిపోర్టు అయినా ప్రభుత్వానికి పంపిస్తుంటే కొద్దికాలంలో యీ అస్పృశ్యత అనేది రూపుమాసి పోతుందని మనవి చేస్తున్నాను.

శ్రీ జి. వెంకటేశ్వర్లు.— (జగ్గయ్యపేట)—అధ్యక్షా, సాంఘిక సంక్షేమ మంత్రి శ్రీమతి సదాలక్ష్మిగారు ప్రవేశపెట్టిన డిమాండును హృదయపూర్వకంగా బలపరుస్తున్నాను. 66-67 బడ్జెటులో యీసంక్షేమం నిమిత్తం 4 కోట్ల 80 లక్షల 68 వేల 500 రూ లు వుంది. 1957-58 వ సం॥రంలో ఒకకోటి, 78 లక్షల, 48 వేల 800 రూ వుంది. ఇప్పటికి 3 కోట్ల, 2 లక్షల 19 వేల 700 రూ. లు హెచ్చువుంది. దీనిని బట్టి ప్రభుత్వం సక్రమమైన పద్ధతిలో ముందుకు తీసుకు వెళ్ళడానికి యీ ప్లాను వేసినట్లుగా తెలుస్తోంది. 61 జనాభా లెక్కల ప్రకారం ఆంధ్ర ప్రదేశ షెడ్యూల్డు ట్రయిబ్స్ .జనాభా 19 లక్షల 24 వేల 368 మంది ఈ సంవత్సరం వీరికి గృహ వసతి—ఆంధ్ర ప్రదేశ్‌లో 20 జిల్లాలలో మొత్తం మీద ఒక వంద యిళ్లు యివ్వడానికి నిర్ణయించారు, అంటే ఒక జిల్లాకు 5 ఇండ్ల చొప్పున రావడానికి వీలుంది. రు 2,500 లు ఒక జిల్లాకు

ఖర్చుచేస్తారు. ఒక్కొక్క జిల్లాలో దాదాపు 17 బ్లాకులు వున్నాయి. బ్లాకుకు ఒక యిల్లు కూడ రాకుండా వుంటుంది. మొత్తం మీద పంచ యిళ్ళు కట్టించి వారిని ఏవిధంగా అభివృద్ధి చేస్తారో అర్థం కావటంలేదు. హరిజనుల యిండ్ల స్థలాల నిమిత్తం 30 లక్షల రూపాయలు కేటాయించారు. 30 కాదు 50 లక్షలు కేటా యించినా నాకు ఇష్టమే. వారుకూడా ముందుకు రావడానికి అవకాశాలు కల్పించాలి. మాకు ఒకజిల్లాకు యిళ్ళు కట్టుకోవడానికి 2,500 రూలు హరిజనుల యిళ్ళస్థలాలకు లక్ష 50 వేల రూ. లు అంటే ఇక్కడ మాకు అన్యాయాలలోకెల్ల చాలా గొప్పఅన్యాయం జరిగిందని చెప్పడానికి సందేహం లేదు. అయితే, యీ బడ్జటులో హరిజనుల గృహవసతి నిర్మాణం గురించి పరిశీలనలో వుందన్నారు. గిరిజనుల యిండ్ల స్థలాల గురించి పరిశీలనలో వున్నట్లు లేదు. అదికూడ మాకు కష్ట మైన విషయం. మరొకసారి పరిశీలించి గిరిజనులకు కూడ యిండ్ల స్థలాల విషయమై ఏర్పాటు చేయాలి. మా జాతులవారికి వుండడానికి యిల్లు తినడానికి తిండి, కట్టుకోడానికి గుడ్డ లేక అలమటిస్తుంటే గ్రామాలమ్మట గాడిదలమీద బరువు వేసుకొని తిరుగుతూవుంటే జిల్లాకు 5 ఇండ్లు కట్టించి అభివృద్ధి చెస్తామనడం సరియైనదికాదు. రాష్ట్రం మొత్తంమీద ప్రభుత్వం వారు నడిపించె సబ్సిడి హాస్టల్స్ వున్నాయి. 1,132 వున్నాయి. ఇందులో 387 ఆడపిల్లల హాస్టల్స్ వున్నాయి. మొత్తం 41,462 మంది. వీరికయ్యే ఖర్చు 85,93,000 రు లు. ప్రభుత్వం ఇంత ఖర్చుపెట్టి హాస్టల్సుపెట్టి బోర్డర్సును చదివించే ఏర్పాటు చేస్తుంటే ప్రతిపక్షంనుంచి నిన్న పెద్దయ్య గారు మాట్లాడుతూ యీహాస్టల్సు నడపకూడదు, ప్రయివేటు మేనేజిమెంటు వుండకూడదు అని ఎందుకు అంటున్నారో నాకు అర్థంకావడంలేదు.

*(Srimathi Kumudini Devi in the Chair)*

హరిజనులు, గిరిజనులు హాస్టల్సులోవుండి, భోజనంచేసి విద్య ఎక్కు వగా అభ్యసించే ఏర్పాటు ప్రభుత్వంచేస్తుంటే—వారు అభివృద్ధి చెందితే వారి పార్టీకి యిబ్బంది కలుగుతుందనో లేక యీహాస్టలు మేనెజర్సు వారికి జాతీయ భావాలు కలుగజేస్తారనో—వారు ఎందుకు వద్దుఅంటున్నారో నాకు అర్థం కావడంలేదు. అది సరైన పంథాకాదు. సక్రమంగా నడపని హాస్టల్సు మేనేజర్లమీద చర్య తీసుకోవచ్చు కాని హాస్టలు మేనేజర్సు అందరూకూడ సక్రమంగా నడపడంలేదు. వారికి ఆ యోగ్యతలేదు అనేభావం కలుగజేయడం మంచిదికాదని గౌ సభ్యులకు తెలియజేస్తున్నాను క్రిందటి సంవత్సరం ప్రయి వేటు హాస్టల్సు నడప కూడదని జి ఓ పాస్ అయింది. వారికి రికగ్నిషను యివ్వకూడదు అన్నారు. ప్రభుత్వం ఆ జి. ఒను అదేవిధంగా వుంచి కొంతఅవకాశం కలిగించారు. 8—3—65 న ఆంధ్రకు 42 హాస్టల్స్ తెలంగాణాకు 26 హాస్టల్సుకు రికగ్నిషను యిచ్చారు. మొత్తం 68. 7-4-65 న ఆంధ్రలో 72 హాస్టల్సుకు తెలంగాణాలో 29

హాస్టల్సుకు—101 హాస్టల్సుకు—మొత్తం 169 హాస్టల్సు రిగ్నిషను యివ్వడం, జరిగి. 29-9-65 న గ్రాంట్సు యివ్వడానికి కూడ నిర్ణయం తీసుకొనా రు 169 హాస్టల్సుకు పది గ్రాంటుల చొప్పున యివ్వడం జరుగుతుందని ఆర్డర్సు కూడ పాసుచేశారు. ఆ కాపీలు కూడ నావద్ద వున్నాయి. గ్రాంటు ఇంక యిచ్చే ప్పుడు 129 హాస్టల్సుకు యిచ్చి, మిగత 41 హాస్టల్సుకు 64-65 సంకు యివ్వకూడదను అనడం సమంజసం కాదు. తెలంగాణాలో అన్నిటకి యిస్తూ. ఆంధ్రలోవున్న 41 హాస్టల్సుకు యివ్వకూడదని నిర్ణయించేశారు. ఇక్కడ కూడ పక్షపాతంతో జరిగింది అనుకోవడానికి సందేహంలేదు. 64—65 సంకం ఆంధ్రలోని హాస్టల్సు మేనేజర్సు చేసిన ఖర్చు అన్నీ ఏవిధంగా జరుగుతాయి? 65-66 లలో యీ బడ్జటు పూడ్చుకొడానికి హాస్టల్సు మేనేజరు ఏప్లానులు వేయాలి? అప్పుడు స్కూలు సంగతి ఏమి అవుతుందో ఆలోచించాలి 64—65 సంవత్సరంలోకూడ వదిలేసిన 41 హాస్టల్సుకు కూడ పది గ్రాంటుల చొప్పున యివ్వవలసిందని కోరుతున్నాను. ప్రభుత్వం విముక్త జాతులని ఒకట పెట్టారు దొంగ ఎరుకల, దొంగ ఏనాది అనేది లిఖిత పూర్వకంగా వుంది.

ఒకవైపు ఎరుకల, ఏనాది, లంబాడీ, కోయ, చెంచు వగైరా జాతులు Scheduled tribes లో ఉంటే విముక్త జాతులలో ఎరుకల దొంగ, ఏనాది దొంగ అని అపకాశాలు కలిగిస్తామని జి. వోలో ఉన్నది. ఇది ఎక్కడ అన్యాయం? ఇంగ్లీషువాడు పెట్టిన ఈ తాఖీదును ప్రజాస్వామ్యంలో ఇప్పటివరకు ఆ విధంగా ఉంచి పదే పదే వారిసత్వంగా ఉంచుతున్నారు. ప్రజాస్వామ్యానికి ఇది సక్రమమైన పంథా కాదు. ప్రజాస్వామ్యంలో ఎరుకల దొంగ ఏనాది దొంగ అని కులంబట్టి దొంగ అని నిర్ణయించడం సమంజసం కాదు. దొంగ ఎవరైనా దొంగే, దొంగ అయితే సక్రమమైన పద్ధతిలో శిక్ష వేయవచ్చును, తప్పు కుంటే వేయవచ్చును. కులం దొంగ అని నిర్ణయించడం సమంజసం కాదు. దీనిని modify చేయండి. భారత ప్రభుత్వం హరిజనులకు 4,510 మందికి స్కాలర్ షిప్పులు ఇస్తున్నారు. అందులో షెడ్యూల్డు తెగలకు 217 మందికి వస్తుంది.

శ్రీ కె మారారెడ్డి (రాజంపేట్):—అధ్యక్షా, ఈ బడ్జెటు చూస్తుంటే అంతా ఎలక్షన్ల ధోరణి కనిపిస్తోంది. Machinery is more for publicity than for constructive work. బడ్జెటు చూస్తుంటే 1957-58 లో out of 55 crores 1.97 crores were allotted to backward classes. 1966-67 లో out of 173 crores we got 4.73 crores. 300% బడ్జెటు పెరిగితే proportional గా back ward classes కు 12% పెరిగింది. రాను రాను importance తగ్గుతూ machinery అంతా కేవలం ప్రచారం కొరకే ఉన్నట్లు కనిపిస్తోంది. ఈ communities వారికి చదువులేదు కాబట్టి ఏదోవిధంగా ఈ ప్రభుత్వమే

ఉద్ధరిస్తుంది, ఎవరూ మమ్మల్ని ఉద్ధరించలేరు అనే అభిప్రాయం create చేయడానికి ఈ machinery అంతా function చేస్తూ ఉన్నది. Rural areas కు వెళ్ళిచూస్తే ఈశాఖ ఏమి చేస్తోంది? ఏమి సంబంధం, జిల్లా headquarters లో సమితి headquarters లో వారి activities చాలా చురుగ్గా ఉన్నాయి. కొద్దో గొప్పోచేస్తూ కేవలం ప్రచారానికి ఉపయోగ పడుతున్నట్లు కనిపిస్తోంది. పల్లెలకు వెళ్ళిచూస్తే హరిజనవాడలు కని పిస్తాయి. దారిలో పోతూ చూస్తూనే ఇది హరిజనవాడ లేక గ్రామమా అనేది చెప్పగలము. ఆనాటికి ఈనాటికి ఈ శాఖ ఏమిచేస్తున్నదో అడుగుతున్నాను. అన్ని హరిజనవాడలు అట్లాగే ఉన్నాయి. Sanitation, housing facilities, economic uplift కల్పబడదు తాలూకా head quarters లో హాస్టల్సు పెట్టాము అంటారు. ఇస్తున్నాం అంటున్నారు. ఎంతమందికి ఇస్తున్నారో అర్థం కావడంలేదు. హరిజనవాడలన్ని పూర్వస్థలంలోనే ఉన్నాయి. ఎప్పటినుంచో houses కు apply చేస్తున్నారు. ఏదో ఒక పద్ధతిగా చేస్తున్నారా అంటే లేదు. colonization చేస్తాం అన్నారు. స్కీములు start చేశారు. colonies కట్టడానికి మనం scheduled castes కు tribes కు chance ఇస్తే ఎంతమాత్రం కడతారో తెలుస్తుంది. మనకు interest ఉన్న వ్యక్తులకు కంట్రాక్టులు ఇస్తే వారు misuse చేస్తున్నారు; colonies కట్టడంలో మట్టిగోడలు పెట్టి కాజేస్తున్నారు. ఇట్లా జరిగింది కాబట్టి colonization మానివేస్తున్నాము అంటున్నారు, అది బాగా లేదు. దానిని మరల start చేసి ఎవరికి housing కు ఇస్తున్నారో వారికే డైరెక్టుగా chance ఇస్తే తప్పకుండా success అవుతుందని భావిస్తున్నాను. దానిని తప్పకుండా implement చేస్తారని భావిస్తున్నాను. హరిజనులు చాలామంది వ్యవసాయం చేసుకుని బ్రతుకుతున్నారు. వారంతా labour communities. ఏవో ploughs ఇస్తున్నాము అంటున్నారు. నాకు ఎక్కడా కనపడడంలేదు. 1% అయినా ఇస్తున్నారో లేదో తెలియదు. ప్రతి జిల్లాలోను ఎన్ని families కేవలం agriculture మీద ఆధారపడు తున్నాయో, ఎంతమంది గవర్నమెంటు బంజరు lands దున్నుకుంటు న్నారో చూచి భూములకు పట్టాలు ఇప్పించి facilities create చేస్తే economic uplift వచ్చినట్లు ఉంటుందికాని at random ఏదోచేస్తే మేలు కలగడంలేదని నా అభిప్రాయం. ఇంతవరకు మత్స్య జాతులవారిని scheduled castes లో చేర్చినట్లులేదు. That is a very important community, speaker, sir, పల్లెలలో మత్స్య పరిశ్రమ—చేపలు పడుతూ ఎంతోమంది ప్రజలకు ఆహారం సమకూరుస్తున్నారు. చేపలు చాలా nutritious అని అందరికి తెలుసు. వారికి education ఇప్పిస్తే sea shores లోనేకాక పల్లెలలోని చిన్న చెరువులలోను rivers లోనుకూడా old techniques adopt చేయకుండా advance techniques అనుస రింపజేస్తే అధికంగా చేపలు పట్టుకుని బాగుపడతారని అభిప్రాయం. వారికి facilities కల్పించాలని కోరుతున్నాను. Old age pensions అనేది

ఒక సమస్య అయినది ఈ స్కీము చేస్తున్నాము, బడ్జెటు restriction ఏమీలేదని ముఖ్యమంత్రిగారు చెప్పారు. ఎంతమందికి eligibility ఉంటే అందరికి ఇస్తామన్నారు. చాలామందికి benefit వచ్చింది ఈ పెన్షన్ ఇవ్వడం ఆపారు. దానివల్ల మొత్తంమీద రాష్ట్రంలో చాలామందికి benefit లేక పోయింది. ఎక్కడైనా bogus cases కనుపిస్తే spot out చేస్తే ఆపు చేస్తే బాగుంటుంది కానికొన్ని కేసు లున్నాయి కాబట్టి discontinue చేస్తా మంటే బాగుండదు, ఎన్నికలు దగ్గరకు వస్తున్నాయి కాబట్టి ఎలక్షనులు కొరకైనా ఈ స్కీము start చేయాలని కోరుతున్నాను. పల్లెలను వెళ్ళిచూస్తే ప్రతి మాదిగపద్ధ tanning ఉంటుంది. అక్కడ advanced techniques ఏమిలేవు. Tanning industries పెట్టి facilities ఇస్తున్నాము అంటు న్నారు. Still they are following old techniques. ప్రతి హరిజన వాడలోను tanning కు సంబంధించిన వ్యక్తులను ఒక చోట చేర్చి advanced techniques ఏమైనా ఉంటే వారికి training ఇచ్చి కావలసిన వస్తువులను సప్లైయిచేస్తే చాలా బాగుంటుంది. మన రాష్ట్రంలో skins export చాలా important అని అందరికి తెలుసును, Skins crude గా చేస్తున్నారు కాబట్టి quality లేదు ప్రతి హరిజన వాడలోను tan చేసేవారికి advanced techniques పై training ఇప్పించాలి; తాలూకా head quarters లో కొన్ని హాస్టల్సు, అక్కడక్కడ కొన్ని స్కూల్సు కనబడు తున్నాయి. జనరల్‌గా హరిజనవాడలలో ఎలిమెంటరీ ఎడ్యుకేషన్ క్రింద పిల్లకాయల enrolment శూన్యంగా ఉంటుంది అక్కడ facililty లేదు. హరిజనవాడకు దూరంగా ఎలిమెంటరీ స్కూలు ఉంటు ది. రైతులు ఎక్కువ మంది పోతూంటారు. హరిజనవాడలు ఉన్నచోటనైనా ఎలిమెంటరీ స్కూల్సు లోచదివే హరిజన విద్యార్థులకు free గా slate and pencils. ఒకటిరెండు class text books సప్లైయి చేస్తే వారికి special midday meals సప్లై చేస్తే పాఠశాలలో పూర్తిగా midday meals ఉంటే ఆపనసంలేదు అను కొంది ఆవిధంగా encourage చేస్తే ప్రతి హరిజనవాడకు తోడ్పడినట్లు ఉం టుంది కాబట్టి దానిని implement చేయాలని కోరుతున్నాను. Thank you, Sir.

శ్రీ ఎం. వీరరాఘవరావు (ప్రత్తిపాడు);—అధ్యక్షా, దానిపై నాకు ఇచ్చిన 5 నిముషాల time చాలదని మనవిచేస్తున్నాను. Social Welfare Department కొరకై నాలుగు కోట్ల 80 లక్షలు మాత్రమే కేటాయించి అందులోనే స్కాలర్‌షిప్పులు, హాస్టల్సు, ఇండ్లస్థలాలు, backward communities కు సంబంధించిన ఇతర సౌకర్యాలు, old age pensions అన్నీ ఇందులో ముడిపెట్టారు. పేదవారి సమస్య తీవ్రడానికి ఈడబ్బు చాలదని శాసనసభలో అనేక పర్యాయాలు చెప్పిఉన్నాము. పేదవారి సమస్యలు తొందరలో తీర్చాలంటే ప్రతి సంవత్సరం అధమం 20 కోట్లు అయినా మనకు శ్యాంక్షన్‌చేస్తేనేకాని తొందరలో వారి సమస్యలు సరిష్కారం కావని మనవి చేస్తున్నాను.

తరువాత యిండ్ల స్థలాల సమస్య రాబోయేటప్పటికి పంచాయతి సమితుల ద్వారా ప్రపోజల్సు రావాలని పంచాయతి సమితిలో ఉన్న ప్రెసిడెంటు పెట్టే ఆటంకాలన్నీ దాటుకొని ఒక ప్రపోజలువచ్చి సమితిలో పాసుకావాలంటే ఎన్నికష్టాలున్నాయో ప్రభుత్వానికి తెలుసును. పంచాయతి బోర్డులో ఉన్న పెత్తందార్ల పరిపాలనలోంచి ఇండ్ల స్థలాలు కేటాయించడం ఈ విధానం పెట్టడం కేవలం చాలా అపకారమని భావించి ప్రభుత్వం 1962 సంవత్సరంలో కేవలం సోషలు వెల్ఫేరు ఆఫీసరు జిల్లా కలెక్టరు లెవెలులో యిండ్ల స్థలాల సమస్య పరిష్కరించేటట్లు మారుస్తాం [illegible] సంజీవరెడ్డిగారు ఈ సభలో చెప్పారు. ఇంతవరకు ఆ చర్య తీసుకోలేదు. ఆ కారణంవల్లనే ఈ నాడు మనం యిచ్చే తక్కువ డబ్బు అన్ని జిల్లాలలో మార్చి 31 వ తేది నాటికి ఖర్చు కాకుండా lapse అయ్యే పరిస్థితులున్నాయని మనవిచేస్తున్నాను. అందువల్ల పంచాయతి బోర్డు పంచాయతి సమితులు జిల్లా పరిషత్తుల లెవెలు తప్పించి మొట్టమొదటలో చెప్పినట్లు డిప్యూటి కలెక్టరు, సోషల్ వెల్ఫేరు ఆఫీసరు లెవలులో యిండ్ల స్థలాల సమస్య పరిష్కరించుకొనేటట్లు పేదవారికి సహాయం చేసేటట్లుగా రూల్సు మార్చాలని ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను. తరువాత తూర్పు గోదావరి జిల్లా ప్రత్తిపాడు తాలూకా 46 గ్రామాలు ఏజెన్సీ క్రింద యింతవరకు డిక్లేరు కాకుండా ఉండి ఏజెన్సీచట్టం క్రింద రానందున plains నుంచి పెద్ద వడ్డీ వ్యాపారస్థులు ఆ గ్రామాలలో భూములను కొనుక్కొని ఫలితం వారు అనుభవిస్తూ మన్యవాసులను చాలా బాధపెడుతున్నారు. తొందరగా ఏజెన్సీ ఏక్టు క్రింద డిక్లేరు చేయాలని 1962 లోనే ముఖ్యమంత్రి గారికి అన్ని గ్రామాలనుంచి మహజర్లు పంపించాను. తరువాత శాసన సభలో ఎన్నో పర్యాయములు ఈ విషయాన్ని లేవదీసి అడిగి ఉన్నాము. ఆ తరువాత సెంట్రల్ గవర్నమెంటుకి వెళ్ళాము కాగితాలు. ఆమోదం పొందితేనేగాని చేయడానికి వీలులేదని అన్నారు శ్రీ లాల్‌బహదూరు శాస్త్రిగారి హయాంలో వారికి ఈ విషయంలో తొందరలో డిక్లరేషను చేయించాలని ఒక విజ్ఞప్తి పంపియున్నాను. వారుకూడ తొందరలోనే యాక్షను తీసుకుంటామని చెప్పారు. ఇంతవరకు ఏవిధమైన యాక్షను తీసుకోలేదు. ఆ కారణంవల్ల ప్రత్తిపాడు తాలూకా మన్యం భూములను ప్లెయిన్సు నుంచి వచ్చిన పెత్తందారులు వడ్డీ వ్యాపారస్థులు కొనుక్కొని అపార నష్టం కలగిస్తున్నారు. పంచాయతి సమితుల ద్వారా జరిగే అభివృద్ధి కార్యక్రమాలకి వారు కంట్రిబ్యూషను చెల్లించలేని పరిస్థితిలో ముఖ్యమైన పనులు సమితిద్వారా చేయించ లేకుండా ఉన్నారు. కాబట్టి తొందరలో ఏజెన్సి క్రింద డిక్లేరు చేయించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. గత నాలుగు మాసాలనుంచి ఎమర్జెన్సీ కారణంవల్ల ఓల్డేజి పెన్షన్సు కొంతమైనా కూడా యివ్వడం లేదని చాలా గ్రామాలలో ముసలివాళ్లు చెప్పుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే చర్య తీసుకుని గత నాలుగు మాసాలనుంచి ఆపు చేసిన ఓల్డేజి పెన్షన్ల డబ్బు వెంటనే యిప్పించు ఏర్పాటు వెంటనే చేయించాలని కోరుతూ శలవు తీసుకుంటున్నాను.

డాక్టర్ కె. నాగన్న (అచ్చంపేట్)—అధ్యక్ష మహాశయా, సాంఘిక సంక్షేమ శాఖామాత్యులు ప్రతిపాదించిన డిమాండును బలపరుస్తూ యిందులో కొన్ని విషయాలు చెప్పదలచుకున్నాను. ముఖ్యంగా సాంఘిక సంక్షేమశాఖవల్ల దాదాపు 15 సంవత్సరాల క్రితం ఉండిన దానికంటె చాలా మెరుగుగా హరిజనులకు వెనుకబడిన వారికి చాలపరకు మేలు కలుగుతూవస్తున్నది. దానిగురించి ప్రభుత్వాన్ని ఎంతయినా కొనియాడ వలసియున్నది. అందులోకూడా కొన్నిలోట్లు లేకపోలేదు, అంతకుపూర్వం సమితి, జిల్లా పరిషత్తులు లేని సమయములోనే జిల్లా సోషల్ వెల్ఫేరునుంచి ప్రతి గ్రామంలో ఉండే ప్రాథమిక విద్యార్థులకు స్కాలర్‌షిప్పు విషయంలో సక్రమంగా ఒకటో తరగతి మొదలుకొని యిచ్చేపద్ధతి ఉండెను. ఇప్పుడు పల్లెలలో విద్యార్థులకు బాలబాలికలకు సమితినుంచి స్కాలర్‌షిప్పు యిచ్చే పద్ధతి అవలంభించడం వల్ల గ్రామాలలో సరియైన టైములోపల స్కాలర్‌షిప్పు ఫారమ్సు అందక, అందినప్పటికైనా టీచర్సు సక్రమంగా టైములో చేయక, చేసినప్పటికైనా అందరి విద్యార్థులకు స్కాలర్‌షిప్సు సక్రమంగా దొరకడం లేదని పల్లెలలో ప్రజల ద్వారా తెలుస్తున్నది. ముఖ్యంగా ప్రాథమిక విద్య అవసరమైనది. అక్కడనుంచి ఉన్నత విద్యకుపోయే అవకాశా లుంటాయి. అక్కడ కుంటుపడినారంటే మీదికి పోవడానికి అవకాశం లేదు. కాబట్టి ఈ విషయంలో ప్రభుత్వం తగుశ్రద్ధతో అక్కడ సక్రమంగా స్కాలర్‌షిప్పు అందేటట్లు చేయడానికి ప్రయత్నం చేస్తారని ఆశిస్తున్నాను. హరిజనులకు ప్రత్యేకించి సోషల్ వెల్ఫేరు హరిజన డిమాండు ఉండేది. ఇవన్నీ కలగలిపి ఈ డిమాండు ఒక రూపంలో తెచ్చారు. సరే క్రమ క్రమేణా ప్రతి సంవత్సరం ఈ హెచ్చు హెచ్చుతునే ఉన్నది. కాని యింతలో అక్కడక్కడ సక్రమంగా యివి వినియోగం కాక బడ్జెటు lapse కావడానికి కూడా ఉన్నాయని ప్రభుత్వానికి తెలియనిదికాదు. సరియైన వినియోగం కావాలని మనవి చేస్తున్నాను. హరిజనులకు ఇండ్ల స్థలాలు యివ్వడం గురించి ఎన్నియోనాళ్ళనుంచి యిదిజగుగుచున్నది. ఇంతకుముందు ప్రతి తాలూకాలో ఒక కాలనీ కట్టించే పరిస్థితి ఉండెను. ఎమర్జెన్సీవల్ల కనీసం రెండుమూడు సంవత్సరాలనుంచి ఇండ్ల స్థలాల గురించి సోషల్ వెల్ఫేరు, రివిన్యూ డిపార్టుమెంటులలో ఎక్కడ ఉన్నవి అక్కడనే ఉన్నాయి. అచ్చంపేట తాలూకాలో ఎన్నియో గ్రామాలలోని హరిజనులు యిండ్లకు చాలా అవస్థ పడుతున్నారు. ఇండ్ల స్థలాలకొరకు అప్లికేషన్సు జిల్లా వెల్ఫేరుకి సమితులకు R. D. O. కి పంపించి కనీసం అయిదు సంవత్సరాలు అవుతుంది. ఇంతవరకు కావడంలేదు. దీనిపైన శ్రద్ధ తీసుకొవాలి. హరిజనులకు అక్కడక్కడ పోరంబోకు బంచరాయి అనె భూములను ఉచితముగా యిస్తుండి. అచ్చంపేట తాలూకా అమరాబాదు కొండప్రాంతంలో గండ్లకుంట రేగడి అని కనీసం నూరు ఎకరాల భూమి ఉంది. అది ఫారెస్టు డిపార్టుమెంటుకి కావాలని ఒకవాదన. సోషల్‌వెల్ఫేరు డిపార్టుమెంటుకు అప్లికేషను పెడితే యిస్తామంటున్నారు.

కనీసం పది సంవత్సరములనుండి కారవాయి ఉడుస్తున్నది చెట్లు కొట్టియిస్తా మని మరల చెట్లు నాటడం గందరగోళాలు జరుగుతూ అక్కడ హరిజను సులకు జీవించడానికి వసతి లేకుండా ఉన్నది. ఆ భూమి యివ్వాలని ప్రభుత్వానికి ఎన్నియో అప్లికేషన్లు పెట్టి కోరుకుంటున్నారు సామాన్యంగా హరిజన వెల్ఫేర్ మినిస్టరు గారికి తెలిసినసంగతి కాబట్టి యిప్పటికైనా హరిజనుల జీవనోపాధియైన గండ్లకుంట రేగడి వారికి ఉచితంగా యిస్తారని నేనుభావిస్తూ ఇంతటితో నేనుముగిస్తున్నాను.

శ్రీ టి కె. ఆర్. శర్మ:—అధ్యక్షా, ఈ డిమాండు విషయములో మాట్లాడాలంటే ముఖ్యంగా సోషల్ వెల్ఫేర్ డిపార్టుమెంటులో పనిచేసేటటు వంటి ఉద్యోగస్తులకు టెంపొరరీవారికి ఈనాటివరకు సర్వీసు రూల్సు అనే టటువంటివిలేవని నేను 1963 వ సంవత్సరములో నవంబరు నెలలో అప్పుడు మంత్రిగాఉన్న అప్పారావుగారికి అర్జీయిచ్చాను, సర్వీసు రూల్సు లేవు టెంపొరరీగా ఉండేవాయి టెంపొరరీగా ఉంటూ రెగ్యులరైజేషను కావడంలేదు. త్వరలోనే జరుపుతున్నామని చెప్పారు 1963 నవంబరు లోనని దయచేసిగుర్తుంచుకోవాలని చెబుతున్నాను. అప్పటినుంచి ఈనాటి వరకు సర్వీసు రూల్సు లేకపోవడంవల్ల ఈనాడు మూడు స్కీమ్సు తీసివేస్తే యింటికిపోవలసినదే పది పన్నెండు సంవత్సరాలనుంచి పనిచేస్తున్న ఉద్యోగస్థులు ఏమికావాలి. ప్రభుత్వం ఆలోచిస్తే ఈ డిపార్టుమెంటు కాస్త బాధ్యతతో కొంతవరకు శ్రద్ధతో పనిచేయడానికి ఏవిధముగా ఉత్సాహం ఉంటుందో కాస్త ఆలోచించాలని మొట్టమొదట మనవిచేస్తున్నాను. ఇంతకు ముందు శ్రీ గోపాలకృష్ణయ్యగారు మాట్లాడుతూ Miscellaneous Demands ఉన్నాయని చెప్పారు. Statistical Department ను దీనిలో చేర్చారు. Statistical Department గురించి చెప్పుకోవాలంటే మంత్రివర్గంలో ఏ మంత్రిఅయినాసరే ఏవిషయముగురించి చెప్పినాసరే లెక్కలంతా సరిగాలేవు Bureau of Economies and statistics వారు provide చేసిన figures సరిగాలేవనే ధోరనిలో ప్రభుత్వ వ్యవహ రిస్తూచేసే ప్లాన్సు ఉన్ని దానిమీద ఆధారపడుతూఉంటే ఏప్లాను ఎక్కడికి తీసుకుపోతుందని ఆలోచించాలి, దీనిలో ఒక కిటుకుంది అధ్యక్షా, లోపం point out చేస్తున్నాను. అది ఏమిటంటే Statistical Department ప్రత్యేకంగా ప్రతేక ప్రతిపత్తితో independent status తో పనిచేసే టటువంటి పరిస్థితులుండడంలేదు బ్లాకులకు, జిల్లాపరిషత్తులకు అక్క డున్న ప్లాన్సులో targets fix చేసారు ఆ targets వారు reach అయినారా లేదా అనేదిమాత్రమే వారిదృష్టి Statistical Department అక్కడకు పోయి అయ్యా దీనిసమాచారము ఏమిటంటే targets reach అయినట్లు వ్రాసుకోమంటారు. అక్కడకు పోయేవారు B. D. O. కి lower category కల్గినవారైవుంటారు B. D. O. చెప్పితే చేయలేనిపరిస్థితిలో వుండరు. ఈ Statistical Department ని పెట్టడము, నడపటం, యీ

సక్రమమైన statistics చెప్పించడము చాలాపృథాగా తప్పుడుదారి పట్టించే విధంగావుంటుంది కాబట్టి Statistical Department independent గా వ్యవహరించే ఏర్పాటు చేయాలి

ఈరోజుల్లో ముసలివారికొరకు disabled persons కు యాకుత్ పురాలో ఒక Home వుంది దానిలో 200 మందికి ఏర్పాటుచేశారు నాకంటె తమకు హెచ్చుగాతెలిసివుండాలి అధ్యక్షా, అక్కడ ఏవిధముగా వుంటున్నారోకదో కాని యాకుత్పురాలోవున్న home లో బజారులో తిరగడము, అక్కడకుపోయి తినడం ఇటువంటి వ్యవహారాలు సాగుతున్నవి అని మాదృష్టికి రావడము జరిగింది.

ఇది సిటీమధ్యలో యాకుత్పురాలో కాకుండా సిటికి 10 మైళ్ళ దూరములో పెడితే ముసలివారికి, ఇతరత్రా ఆధారంలేని పేదవారికి serve కావడానికి వీలువుంటుంది లేకపోతే బజారులో పనులు చేసుకొనడము అక్కడకువచ్చి అన్నముతిని గుడ్డలు వేసుకొనడము జరుగుతున్నది అక్కడున్న ఉద్యోగస్థులను చల్లగా చూచుకోకల్గితే ఏమీ ఇబ్బందివుండదు యీ విషయములో శ్రద్ధతీసుకోవాలని మనవిచేస్తున్నాను.

మునిసిపల్ ఏరియాస్‌లో వున్న హరిజనులకు వెను బడ్డ జాతుల వారికి ఉపయోగపడే పద్ధతిలో housing schemes, వారికి కావలసిన స్థలాలను సేకరించడానికి మునిసిపాలిటీలు అడ్డము వస్తున్నవి. Land acquisition proceedings అడ్డము వస్తున్నవి. మునిసిపల్ ఏరియాలో land acquire చేయము అని రెవెన్యూ డిపార్టుమెంటు చెప్పిన పరిస్థితులున్నవి. ఉదాహరణకు కర్నూలులో జరిగిన విషయము చెబుతాను. రైల్వేస్టేషనుకు దగ్గర ఒక కాలని వుంది. అక్కడున్న వారందరు హరిజనులు 28 సంవత్సరాలుగా అక్కడ గుడిసెలు వేసుకొని వుంటున్నారు. అ private స్థలములో వున్నవారకనుక అక్కడనుంచి వారిని తొలగించడానికి యజమాని ప్రయత్నిస్తున్నారు. దాని ప్రభుత్వము acquire చేసి ఇవ్వాలి అంటె మునిసిపాలిటీకి సంబంధించినది అని ఒకవైపు ఇది మునిసిపల్ ఏరియాలో వుంది కాబట్టి acquire చేయడానికి వీలుపడదని అనడమువల్ల కొన్ని సంవత్సరాలుగా ఈ తగాదాలో పడివుంది. హరిజనులకు వెనుకబడ్డ జాతుల వారికి ఇళ్ల స్థలాలు సేకరించడంలో వచ్చే యిబ్బంది గురించి మనవి చేస్తాను. పాలుకల్లు గ్రామము గుడుమూరు సమితిలో వుంది. ఆ గ్రామ పరిసర ప్రాంతాలలో వున్న స్థలాలన్ని వెనుకబడ్డవారికి యివ్వడానికి acquire చేసి compensation fix చేసే సమయములో అక్కడున్న interested parties హైకోర్టుకు వెళ్ళి నిలుపుదల చేశారు. సక్రమముగానె తీసుకోవడమైనదని హైకోర్టులో తీర్పు అయినది. ఆ స్థలానికి compensation ఇవ్వడము మాత్రమే మిగిలివున్న స్థాయిలో పునరాలోచన చేసేదానికి, ఒక మంత్రినుంచి ఇంకొక మంత్రికి pads పోవడానికి అక్కడున్న రాజకీయ

కుతంత్రాలకు, కక్షలకు అవకాశము యిచ్చే పరిస్థితులు కల్పించి ఆ స్థలాన్ని తీసుకొని పెదప్రజలకు పంచి యిచ్చే పరిస్థితి తయారయినది. ఎలాంటి ఆటంకము లేకపోయినప్పటికి ప్రభుత్వము ఎందుకు జాగు చేసినదో అర్థము కావడములేదు. రెవెన్యూ బోర్డు మెంబరు వెళ్ళి ఆ స్థలమునకు సంబంధించి సక్రమముగా ఉన్నది, తీసుకొని తీరాలి అని చెప్పి రిపోర్టు పంపిన సందర్భములో ఆనాడు ప్రభుత్వము ఎందుకు వెనుకకు అడుగు వేస్తున్నదో పరిశీలించాలని కోరుతున్నాను. వుమెన్ వెల్ ఫేర్ డిపార్టుమెంటు విషయము.

Women Welfare Officer చేసే డైరీగురించి మనవి చేస్తాను. ఏ నెలకో, 2 నెలలకో ఇన్ని గ్రామాలకు...

పబ్లిక్ వర్క్సు శాఖామంత్రి (శ్రీ టి. వి. రాఘవులు):- High Court కు వెళ్ళిన గ్రామము acquisition సంగతి వివరించమనండి.

శ్రీ టి. కె. ఆర్. శర్మ:- పోలుకల్లు గ్రామము. Acquisition Proceedings అంతా అయిపోయినది. Compensation ఇవ్వవలసివుంది. ఆ స్థలము స్వంతదారులు అది తీసుకోడానికి వీలులేదని అడ్డుపడ్డారు. కోర్టులో పరిష్కారము అయినది. ఇది ప్రభుత్వము తీసుకొనడమెందుకు public cause అవునా కాదా అనేవి, Backward Class అంటే economic backward class క్రింద వస్తుందా, ఇతరులకు వస్తుందా కొన్ని points ను raise చేసి వారు నిలుపుదల చేశారు. తరువాత కోర్టులో కొట్టివేశారు. ఎలాంటి ఆటంకము ఈనాడు లేదు compensation ఇచ్చి తీసుకొని పంచి ఇవ్వడం మిగిలివుంది. మంత్రిగారు inspect చేస్తారు. ఇంకొకరు inspect చేస్తారు. ఈవిధంగా postpone చెయ్యడము జరుగుతున్నది.

శ్రీ వి. లక్ష్మీనాయుడు:- (నాగూరు) అధ్యక్షా, సోషల్ వెల్ ఫేర్ డిమాండును బలపరుస్తున్నాను. హరిజనులకు, గిరిజనులకు social welfare నుంచి, tribal welfare నుంచి ఏమీ సహాయముల జరగలేదని చెప్పవలసి వస్తుంది. పూర్తిగా జరగలేదని చెప్పడానికి అవకాశము లేదు. అక్కడక్కడ పనులు జరుగుతున్నవి. మారుమూల ప్రాంతాలలో tribal people కి roads గాని, మంచినీటి సదుపాయాలుగాని ఏర్పాటు చేయలేదు. శ్రీకాకుళం జిల్లాకు చెందిన తాటికొండ గ్రామములో ఒక డిపో పెట్టి ప్రజలకు చాల సదుపాయము కల్గిస్తున్నారు. బియ్యము వగైరాలు అందిస్తున్నారు. కాని దాని బాగా లేక ఫలసాయాలు ప్రజలకు సకాలములో అందించలేక పోతున్నారు. తాటికొండ వరకు రోడ్డు వేయించాలని కాగితము ప్రభుత్వానికి యిచ్చివున్నాను. ఇంతవరకు చర్య తీసుకోలేదు. త్వరలో చర్య తీసుకొని మెటల్ రోడ్డు వేయించాలని కోరుతున్నాను.

ఏజన్సీ ఏరియాలోని ఎయిడెడ్ స్కూల్సులోని టీచర్సుకు 1-11-58 నుంచి రావలసిన arrears విషయము ప్రభుత్వానికి కాగితము యిచ్చి వున్నాను. కాని ప్రభుత్వము యింతవరకు sanction చేయలేదు. Sanction చేసి గిరిజనులను అభివృద్ధి చేయాలని కోరుచున్నాను. గుమ్మ లక్ష్మీపురం గ్రామమునకు విద్యుచ్ఛక్తి విషయములో ఎన్నో అప్లికేషన్సు యిచ్చాను. ఇంతవరకు చర్య తీసుకోలేదు. అది ఏజన్సీ గ్రామము విద్యుచ్ఛక్తి ఇస్తే కొన్ని పంపుసెట్సు పెట్టుకొని హెచ్చు పంటలు పండించే అవకాశం వుంటుంది. వుసపాము, చిననారింజి గ్రామాలలో రెవెన్యూ డిపార్టుమెంటు చెరువులున్నవి. గండ్లు పడివున్నవి. నీరు నిలువక ఈ సంవత్సరం పంటలు దెబ్బతిన్నవి. అట్టి చెరువులను మరమ్మత్తు చేయించాలని కోరుతున్నాను.

మాదలి గ్రామములో కొత్తిగడ్డ, బియ్యాం వలస ఊరగడ్డ, ఈ రెండింటికి అప్లికేషన్సు పెట్టాను. ప్రభుత్వము ఇంతవరకు చర్య తీసుకోలేదు. ఏజన్సీ ఏరియాలోని స్కూల్సులలో గిరిజన పిల్లలకు మధ్యాహ్న భోజన సౌకర్యాలు కల్గించాలని కోరుతున్నాను. భద్రగిరి బ్లాకుకు చెందిన కొత్తగూడెంలోని స్కూలు టీచర్సుకు 1965 డిశంబరునుంచి జీతాలు ఇవ్వటము లేదని నాకు జాబులు వచ్చినవి. అట్టి అన్యాయము జరుగకుండా చూడాలని, గుమ్మ లక్ష్మీపురంనుంచి విజయనగరము వరకు, శ్రీకాకుళం నుంచి గుమ్మ లక్ష్మీపురం వరకు ఎక్స్‌ప్రెస్ బస్సులు నడిపి ప్రజలకు సౌకర్యాలు కలుగచేయాలని కోరుతున్నాను.

శ్రీ పి. శ్యామసుందరరావు, (ఆచంట)—అధ్యక్ష్యా, సాంఘిక సంక్షేమ పద్దుపై ఇప్పుడు మాట్లాడిన సభ్యులు ఇంచుమించు అన్నివైపులవారుకూడా వీటిని బలపర్చినా, బలపర్చకపోయినా జరుగుతున్న కార్యక్రమం కంటినీటి తుడుపుగా జరుగుతున్నదని చెప్పారు. ఈ 18 సంవత్సరాల కాలంలో తృప్తికరమైన కార్యక్రమాలు జరగలేదని చెప్పారు. ముఖ్యంగా బాగా వెనుకబడిన ఆర్థికంగాకూడా వెనుకబడిన తరగతులకు సంబంధించిన పద్దు యిది. వారి యొక్క జీవనంలోకాని, ఆర్థికంగావున్న వెనుకబడినతనాన్నికాని, యితరత్రా వారికి కలుగచేయవలసిన సౌకర్యాల గురించి కాని వీటిలో పెద్దమార్పు ఏమీ రాలేదని వారుచెప్పినదాన్నిబట్టి మనకు అర్థం అవుతున్నది. సోషల్ వెల్‌ఫేర్ డిపార్టుమెంటులో హరిజనుల నిరక్షరాశ్యతకు సంబంధించిన కాగితాలుకాని, ఆర్థికమైన విషయాలకు సంబంధించిన కాగితాలుకాని సంవత్సరాల తరబడి కాగితాలు కదలవు. అందువల్ల ప్రతి ఒక్కరు నిత్య జీవితంలో తమ పనులు చేయించుకోటానికి పడిగాపులు పడవలసివస్తున్నది. అధికారులకు తమ విషయాలను చెప్పకోలేని తిరగటానికికూడా డబ్బులేని ఈ తరగతి వారి సమస్యలను పరిష్కరించటానికి సోషల్ వెల్‌ఫేర్ డిపార్టుమెంటు ఎందుకు పూనుకోదు. ఏదో కొంత డబ్బు కేటాయించటం,

ఖర్చు పెట్టటం ఒక్కటే తమ బాధ్యతగా ఈ శాఖ తీసుకోవటం శోచనీయం. హరిజన గిరిజనుల సమస్యలను యీ పద్దు క్రింద పెట్టేదిగాక వారికి సంబంధించిన ఇతర సమస్యలన్నిటినికూడా జిల్లా లెవెల్‌లో, తాలూకా లెవెల్‌లో కూడా పరిష్కరించటానికి, సోషల్ వెల్‌ఫేర్ డిపార్టుమెంటులోని అధికారులు వారిని ఎప్రోచ్ అయి సలహాలు చేయటానికి ఎందుకు పూనుకోరు. ఆ విధంగా చేయాలని నేను విజ్ఞప్తిచేస్తున్నాను. అనేకసార్లు ఈ విషయాన్ని చెప్పటం జరిగింది. జి. వెంకటేశ్వర్లుగారు మాట్లాడుతూ మా పార్టీమీద ఆభాండంవేశారు. పెద్దన్నగారు మాట్లాడుతూహాస్టల్ లో దుబారా అవుతున్నదన్న విషయం చెబుతూ వాటిని మీరు సరిచేయబోతున్నారా, సరిచేయలేనప్పుడు కొనసాగించటం ఎందుకు అని ప్రశ్నించారు. అంటే దానికి వెంకటేశ్వర్లుగారు ఈ హాస్టల్స్ ఎందుకు అన్నట్లుగా అపార్థం చేసుకొన్నారు. పెద్దన్నగారు చెప్పినదానిలో భావం తీసుకోమని నేను మనవి చేస్తున్నాను మేము విమర్శిస్తున్నామంటే ప్రభుత్వం నిర్వహిస్తున్నదానిలో ప్రభుత్వ దృక్పథంలోనే అభిప్రాయ బేధం వుంది. ప్రభుత్వం సోషలిజం అని చెబుతూ దానిని ముసుగుగా ఉపయోగించుకుంటున్నది ఈ 18 సంవత్సరాలలో ఈ అంతరాలు జరిగాయా అని అడుగుతున్నాను. అలా జరిగయని మీరు చెప్పగలరా? ఇకముందు అయినా చెప్పటానికి సిద్ధంగా వున్నారా? ఏదో డబ్బు కేటాయిస్తున్నాం, ఖర్చు చేస్తున్నాం అని లెక్కలు చెప్పటం తప్ప దేశంలో ఆర్థికంగా, సాంఘికంగా వున్న వ్యత్యాసాలు తరిగాయా? మరి సమానత్వం అంటే అర్థం ఏమిటి? కేవలం డబ్బు కేటాయించటం ఖర్చు పెట్టటమేనా? మీకు మాకు దృక్పథంలోనే తెడావుంది దానిలో మూలమైన మార్పులు సాంఘికంగా, ఆర్థికంగా చేయనంత కాలం సోషలిజం గురించి ఎన్ని కబుర్లు చెప్పినా కేవలం ముసుగులో ఉపయోగించుకోటానికి పనికి వస్తుంది తప్ప ఆచరణలో కన్పించదు. మీరు కేటాయించిన డబ్బు జరుగుతున్న ఖర్చులలో జరుగుతున్న అన్యాయాలే పెద్దన్నగారు తమ దృష్టికి తీసుకువచ్చారు కాని ఖర్చు పెట్టవద్దని చెప్పటం ఆయన అభిప్రాయం కాని, మా పార్టి అభిప్రాయం కాని కాదు. వెనుకబడిన తనంతో నికృష్ట జీవితం అనుభవిస్తున్నవారు 70 లక్షల వరకు వున్నారు. మన రాష్ట్రజనాభా 3 కోట్ల చిల్లర అనుకొన్నప్పుడు అందులో మూడోవంతు జనాభా వీరు వున్నారు. దాన్ని బట్టి ప్రభుత్వం ఖర్చు చేస్తున్న దానిలో కూడా వీరి సౌకర్యాల కోసం, వీరి అభివృద్ధికోసం ప్రభుత్వం ఖర్చు చేస్తున్నది చూస్తుంటే సముద్రంలో నీటిబొట్టుగా వుంది. ఏ విధంగా చూసినా యిప్పుడున్న బడ్జెటులో మొత్తం 24, 25 కోట్లు అయినా-జనాభా ప్రాతిపదికమీద అయినా వీరికి ఖర్చు చేయాలి. పోనీ అంత ఖర్చు చేయలేకపోయినా కనీసం దానిలో సగం 12, 13 కోట్లు అయినా ఖర్చు చేయటానికి సిద్ధంగా వున్నారా అని ప్రశ్నిస్తున్నాను. జిల్లాకు లక్ష రూపాయలు యిండ్ల స్థలాలకోసం ఉపయోగిస్తున్నారు. మా డెల్టా ప్రాంతంలో చూస్తే ఒక ఎకరం 10, 12 వేల వరకు వుంది. అంటే మీరు కేటాయించే సొమ్ము రెండు మూడు గ్రామాలకుకూడా రాదు. ఒక్కొక్క గ్రామంలో

2, 3 4 హరిజనపేటలు అరుంధతి పేటలు వుంటాయి. ఒక్క పేటకే యిండ్ల స్థలాలు యిస్తున్నారు. సంవత్సర సంవత్సరానికి పెరుగుతున్న ఈ జనాభా యిండ్ల స్థలాలకు జిల్లాకో లక్ష రూపాయలు కేటాయిస్తే 100 సంవత్సరాలకైనా ఈ సమస్యను పరిష్కరించగలరా? వీరి యిండ్ల సమస్యకాని, విద్యా సమస్యకాని ఒక్కొక్కటి పరిష్కరించటానికి ఎంత కేటాయింపు జరగాలి, ఎన్ని సంవత్సరాలలో యివి చేయగలము అనేదానికి ప్రభుత్వం వద్ద పథకం ఏమైనా వున్నదా అని అడుగుతున్నాను. ఏదోకొంత డబ్బు కేటాయించి, ఖర్చుల లెక్కలు చూపటానికి మంత్రిగారే అవసరంలేదు. ఏ అధికారి అయినా ఆ లెక్కలు కాగితంపై వేసి table మీద పెట్టినా మేము అర్థంచేసుకోగలము. అందువల్ల ముఖ్యంగా ప్రభుత్వ దృక్పథంలోనే మార్పు రావాలని నేను మనవి చేస్తున్నాను. అధికోత్పత్తి వ్యవసాయంలో జరగాలంటున్నారు. అందుకు రైతాంగానికి సహాయం చేయాలంటున్నారు. ఆ సహాయంలోవున్న లోట్ల విషయం అలావుంచండి. అయినా వ్యవసాయంలో ముఖ్య పాత్ర వహించేవారు వ్యవసాయ కూలీలు. కో-ఆపరేటివ్ సొసైటీల ద్వారా రైతులకు అప్పు యిస్తున్నారు. తక్కావీ లోన్సు, ఇంకా ఎన్నో అప్పులు యిస్తున్నారు కాని వ్యవసాయంలో ఊడ్చటం, దున్నటం, కొయ్యటం, నూర్చటం, విత్తనం వేయటం దగ్గరనుండి గింజవచ్చేవరకు ప్రధాన పాత్ర వహిస్తున్నది కార్మిక వర్గం. ఆ కార్మిక వర్గానికి మీరు చేస్తున్నది ఏమిటి? హరిజనులు, గిరిజనులు వ్యవసాయ కూలీలుగా వుంటున్నారు వీరికి మీరు ఏమి చేస్తున్నారు? ఈ జనాభాకు తగినంత ప్రోత్సాహం ఇవ్వకుండా వ్యవసాయోత్పత్తికి ఎలా అధికం చేయగలమని అంటున్నారు. రైతులకు ఎరువులు ఎలా ఎరువులు సప్లయి చేస్తున్నారో అలాగే ఆ ఎరువులను చల్లి ఈ జనాభా జీవితంలో ప్రోత్సాహకరమైన మార్పులు చేయకపోతే వేయి సంవత్సరాలైనా వ్యవసాయం అభివృద్ధి చేయలేరు. అధికాహారోత్పత్తి చేయలేరు అని చెప్పక తప్పదు.

వ్యవసాయ కార్మికులు, హరిజనులకు సంబంధించినది యిండ్ల సమస్య ఒక్కటేకాదు. వ్యవసాయంలో ఆధునికమైన పద్ధతులు రావాలి. లారీ డ్రైవరుకు యింత time అంటూ వుంది అలాగే factory లో పనిచేసే కార్మికునకు యిన్నిగంటలు అని ఒక నిర్ణీత కాలంవుంది. కాని వ్యవసాయ కార్మికునకు కాలపరిమితిలేదు. అధికోత్పత్తి జరుగవలసిన యీ తరుణంలో నిస్పృహను తొలగించడానికి సరైన పథకం వేసినపుడే అధికోత్పత్తికి సాధ్యమవుతుందని మనవి చేస్తున్నాను. లంక భూములలో రెండు రకాలున్నాయి. Field Labour Co-operative Scoieties మరియు పాత లంకలనియు వున్నాయి. ఈ Field Labour Co-operative Societics హరిజనులకు యివ్వాలని నిర్ణయం. ఈ గోదావరి భూములలో భూస్వాములు యీ లంక భూములను పశుగ్రాసం కోసం తీసుకుని వ్యాపార పంటలను అందులోవేసి లాభాలుసంపాదిస్తున్నారు. ఇదేవిధంగా హరిజనులుకూడా వ్యాపారపంటలు

వేసుకొనుటకు అవకాశంలేదు. ఈవిధంగా హరిజనులకు అన్యాయం జరగ కుండా Social Welfare Department వారు చూడాలని మనవి చేస్తు న్నాను. ఇదివరకు మంత్రిగారి ప్రశ్నోత్తరాల సమయంలో గ్రామాలలో భూముల ధరలు యెక్కువ కనుక ఆ భూములు హరిజనులకు యిండ్ల స్థలములకు కొనియివ్వబడవని అన్నారు. హరిజనులు, వెనుకబడిన తరగతుల వారు, నిరుద్యోగసమస్య యెక్కువగావున్న రోజులలో పట్టణాలకుతరలి వెళు తున్నారు. వారికి యిండ్ల సౌకర్యం కల్పించవలసిన బాధ్యత ప్రభుత్వంపైన ప్రత్యేకంగా యీ శాఖపైన వుంది. పట్టణాలలో కొనియిచ్చే బాధ్యత తమకు లేదని యిదివరకు చెప్పారు. పశ్చిమ గోదావరి, నర్సాపురంనుండి ప్రభుత్వా నికి పిటిషన్ పెట్టుకున్నారు. అక్కడ ఎకరం ఒక్కంటికి రు 2,000 లు. గ్రామీణప్రాంతాలలో ఎకరం రు 10,000 లున్నది. ఇది సముద్రం దగ్గరగా వున్నందువలన ధర తక్కువకాబట్టి దీనిని పరిశీలించి యివ్వ వచ్చును. ఇక్కడ మీ వాదం సరికాదనియు తప్పకుండా దీనిని హరిజను లకు యిప్పించవలసినదనియు మనవి చేస్తున్నాను Destitute homes పెట్టారు ఇందులో స్త్రీలకు రోజుకు ఒక రూపాయి మాత్రమే యిస్తున్నారు. అందులో tution fees 25 paise పోతుంది. మిగిలిన 75 Np లతో రోజంతాగడవాలి. ఇది కష్టం కనుక తమ g. o. ప్రకారం రు 1-50 ఇవ్వాలని అన్నారు అని దానిని ఆచరించడంలేదు. అది అమలు జరగాలని, జరి పించాలని మనవి చేస్తున్నాను. Social Welfare Board ఏర్పాటుచేసి దానికి సగం grant కేంద్రం సగం రాష్ట్రప్రభుత్వం యిస్తున్నారు. కాని ఆ డబ్బు ఎలా ఖర్చవుతున్నదీ అడగడానికి ఎవరికి అధికారంలేదు. దుర్వి నియోగమవుతున్నది. అటువంటి దానిని యీ destitute homes తర లించి ఎక్కువగా డబ్బు యిప్పించాలని కోరుతున్నాను.

చెంచు, సుగాలి మొదలగు కొండజాతులవారున్నారు. వీరు నరకూప మర్కటాలుగా వున్నారు. వారికి భూములున్నా సేద్యం చేయడం తెలియదు. ప్రభుత్వంవారు ఒక ఉద్యమం నడిపి వారిమనస్సును వ్యవసాయంవైపు మార్చి, వ్యవసాయానికి తగిన పనిముట్లు వగైరా సరఫరా చేయాలని, దానికి శ్రద్ధ వహించాలని మీదృష్టికి తీసుకువస్తున్నాను.

నల్లమల అడవుల్లో పారుట్లతుడ అనే పెద్ద తుడవున్నది. అచ్చట మంచి నీటి సదుపాయం కావాలని 5 సం॥లకు పూర్వం తెలియజేసి యెప్పటికపుడు remind చేస్తున్నప్పటికి ప్రభుత్వం ఇంతవరకు చర్యతీసుకోలేదు. 67 general elections వస్తున్నాయి. మనలో యెవరున్నా లేకపోయినా దీనిని 5 సం॥లనుండి చర్యతీసుకోకపోవటం చాలా విచారకరం. కనుక వెంటనే యీపని చేపట్టాలని కోరుతున్నాను.

Hostels కు సబ్సిడీ యిస్తున్నారు. కొద్దోగొప్పో పోషణజరగడం, విద్యనేర్పడం జరుగుతున్నది. వీటిపైన జిల్లా పరిషత్తులకు, Collector Tahsildar కు B. D. O కు అజమాయిషీ యిచ్చారు. దానిమీద

అజమాయిషీ యెక్కువ పెట్టినకొలది మామూళ్ళు లంచాలు మరింత హెచ్చు అయింది. దానితోబాటు subsidy రావడం అలస్యం అవుతున్నది. అలాకాకుండా సరఫరా రాష్ట్ర ప్రభుత్వం level లోనే cheques ఇచ్చే పద్ధతిని ప్రవేశపెట్టినట్లయితే యిందు జరుగకుండా వుంటుంది. మా మామూళ్ళు ఇవ్వడం తగ్గుతుంది. దీనిని పరిశీలించమని కోరుతున్నాను. ఇండ్లస్థలాల acquire చేసే విషయంలో చాలా ఆలస్యం వుంటున్నది. సదరు స్థలం కల్గిన వ్యక్తి కొద్దోగొప్పో పలుకుపడి వున్నవాడై వుంటున్నాడు. తనపలుకుబడితో సమితిలోను జిల్లాపరిషత్తులోను acquisition త్వరగా జరుగకుండా ఆపుచేయడం జరుగుతుంది. జగ్గయ్యపేట దగ్గర సింగారం అనే గ్రామం వుంది ఆ స్థలం విషయంలో జరుగవలసిన ఖర్మకాండతో జరిగి 5 సంబలు అయింది. గెజెటు నోటిఫికెషన్‌కూడా అయింది. కాని ఆ స్థలం యింతవరకు కేటాయించడం అనేది జరుగలేదు. ఇది సమితి level లో delay చేయబడుతోంది. కాబట్టి దీని విషయంలో త్వరగా భూమిని కేటాయించాలని ప్రభుత్వం జోక్యం కలుగజేసుకోవాలసి మనివి చేస్తున్నాను. వడ్రంగి మొదలగు కుటీర పరిశ్రమలు పెట్టారు. కాని వాటిలో 11 నెలలు మాత్రమే శిక్షణ గడుపుతున్నారు. ఆ 11 నెలలు శిక్షణపొందిన అనంతరం అతను స్వయంగా పనిచేసుకోవాలంటే చేసుకోలేక పోతున్నాడు. ఆ శిక్షణ సమయం చాలటంలేదు. కనీసం రెండు సంవత్సరములు. అయినా పెంచి శిక్షణ యిప్పించాలని విజ్ఞప్తి చేస్తున్నాను. కదాపురంలో service home వుంది. అక్కడ ఏ విధమైన వృత్తి శిక్షణా గరపడం లేదు. ఖాళీగా వుంటున్నది. అక్కడి instructors ను వేసి శిక్షణ ఇప్పించాలని విజ్ఞప్తి చేస్తున్నాను. నర్సాపురంలో scavengers కు యిండ్లు కొనడం కోసమని చెప్పి 1965 లో ప్రభుత్వంవారు రూ 35,000 లు మున్సిపాలిటీకి యిచ్చారు. కాని యింతవరకు స్థలం కొనడం జరుగలేదు. స్థలం పుష్కలంగానూ వుంది. తక్కువధరకుకూడా అయివుంది. జాప్యం చేయడం జరుగుతున్నాదా చైర్మన్‌గారు యీ మున్సిపల్ వర్కర్సును చాలా యీసడింపుగా చూస్తున్నారు. దురదృష్టవశాత్తు అంటున్నా ఆయన చైర్మన్ అయ్యారనుకోండి. సదరు పైకమును వడ్డీకొరకు bank లో వేశారు అధ్యక్షా.

(*Mr. Deputy Speaker in the Chair*).

శ్రీమతి టి. ఎన్. సదాలక్ష్మి:—అడబ్బు scavengers యిచ్చారా? ప్రభుత్వమే scavengers కు యిచ్చినదా?

శ్రీ పి శ్యామసుందరరావు:—ప్రభుత్వమే యిచ్చినది. 65 సం.లో వచ్చినసూ అనేకసార్లు చెప్పినప్పటికి అడబ్బును bank లో deposit చేశారు. ప్రభుత్వంవారు వెంటనే చర్య తీసుకోవాలని మనవిచేస్తున్నాను.

పశ్చిమ గోదావరి జిల్లాలో కొడేరు అనే బ్లాకు సమితి head quarters వుంది. అక్కడ మహమ్మదీయులకు మూడు సెంట్లు burial ground వుంది. అక్కడ 28-1-66 న సమాధిచేయడానికి వీలులేదని అ గ్రామీణ ప్రజలు అడ్డుపెట్టారు. గోడ కట్టించుకోమన్నారు కాని అక్కడి మహమ్మదీయులు పేదలు ఏమాత్రము ధనవంతులులేరు. అందువలన 29-1-66 న ప్రభుత్వానికి ఒక application పెట్టుకున్నారు. ఆగోడకు రూ 3,000 లు మాత్రమే అవుతుంది. దానిని grant చేసి ఆ ప్రహరీ గోడ కట్టించమని తమకు విజ్ఞప్తి చేస్తున్నాను. మంత్రిగారు స్వయంగా అక్కడకు వచ్చారు. అచ్చట మహిళా సంఘానికి grant యిస్తామని చెప్పారు.

శ్రీమతి టి. ఎస్. సదాలక్ష్మి:—ఇచ్చాం.

శ్రీ పి. శ్యామసుందరరావు:— సంతోషం కమలానెహ్రూ బాలికల పాఠశాలవుంది. అది convent school. అక్కడ Instructor ను వేస్తామని చెప్పారు. కాని యింతవరకు ప్రభుత్వం ఇవ్వలేదు. వుత్తరములు వ్రాయగా వ్రాయగా—యివ్వబడదు అని జవాబు వచ్చినది. ప్రభుత్వంవారిని పునరాలోచించమని సదరు Instructor కు ఖర్చు రూ 1,000 లు కన్నా యెక్కువకాదని మనవిచేస్తూ మరల ఒకసారి ఆలోచించమని విజ్ఞప్తి చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎం. ఆర్. అప్పారావు:—అధ్యక్షా, Freedom struggle గురించి పుస్తకాలు publish చేశాము. దాన్ని గురించి అడిగారు. ఇప్పటికి 6 volumes publish చేశాము. 2 volumes ఆంధ్ర freedom struggle గురించి. 4 హైదరాబాదు freedom strugle గురించి, ఆ పుస్తకాలు అన్నికూడా తయారయినాయి. హైదరాబాదు freedom struggle పుస్తకాలు కూడా print చేసి దానికి price కూడా fix చేశాము. Volume I Six rupees, Volume II 8 rupees, Volume III 7 rupees, Volume IV in press. Freedom Struggle in Andhra Volume I and III are ready. Volume I Rs. 8-40 Np. Volume II (Rs. 12. 55 nP. తక్కిన volumes కూడా తొందరగా print చేయడానికి ప్రయత్నం చేస్తున్నాం. దీనికి శ్రీ వెంకటరంగయ్యగారు చైర్మెను. వారు పెద్ద historian. వారు మన ఆంధ్రరాష్ట్రంలో History, politics లో పితామహుడు. ఆయన authority. వారిని ప్రెసిడెంటుగా పెట్టినప్పటికి కొన్ని సంతృప్తికరంగా వ్రాయలేదన్నారు. ఎవర్ని పెట్టినప్పటికి historyలో కొంత స్వంత అభిప్రాయాలు వుంటాయి. ఆ అభిప్రాయాలతో అందరూ ఏకీభవించుట కష్టం. వీలైనంత వరకు కమిటీ ప్రకారం వ్రాశారు. ఇంకా members గాని ఇంకా ఎవరైనాగాని Suggestions పంపించినట్లు అయితే అవి Editor కు పంపిస్తాము. ఆయనకూడా యే యే విషయాలు వ్రాశారో మనం consult చేసుకోవచ్చు. తరువాత 'who is who' అని freedom

struggle లో ఎవరెవరు పాల్గొన్నారో వారి పేర్లన్నీకూడా అక్షరక్రమంలో దానిలో publish చేస్తున్నాం. దానికి యిప్పటికి దాదాపు 10 వేల పేర్లు వచ్చాయి. గోపాలకృష్ణయ్యగారు మీరు పేర్లన్ని వేయడంలేదు, దానికి పేజీలు నిర్ణయించారు అన్నారు. పేజీలు నిర్ణయించడం ఏమీ లేదు. ఎన్ని పేజీలువస్తే అన్ని పేజీలువేస్తాం. Members అందర్నీ చాలాసార్లు అడిగాము. paper లో కూడా publish చేశాము. "who is who" అనేది ఆంధ్ర ప్రదేశ్‌లో అందరము తెలుసుకోవడం కష్టం. ఎవరికీ సాధ్యంకాదు. వీలైనంతవరకు ప్రయత్నం చేస్తున్నాం. శాసన సభలోగాని ఎవరైనాగాని ఒక పేరు యిచ్చి ఆయన ఫలానా national movement లో పాల్గొన్నాడు అనిచెప్పితే అది పరిశీలించి వారి పేరు date of birth అన్నీ కనుక్కొని వారి పేర్లు అందులో వేయడానికి అభ్యంతరం ఏమీలేదు. తరువాత స్వరాజ్య పేపరుకు consult చేయలేదన్నారు consult చేశారు. 40, 50 సంవత్సరాలు క్రితంనుంచి ముఖ్యమైన పేపర్లను consult చేసేవ్రాశారు. అందుచేత నేనుచెప్పేది మీ దృష్టికి యింకా ఏదైనా వచ్చినట్లయితే పుస్తకాలు చదివి యిది పుస్తకాల్లో వ్రాయలేదు పేపర్లో వుందని వ్రాస్తే అదికూడా వ్రాయడానికి ప్రయత్నం చేస్తాము. తొందరలోనే publish చేయాలని అనుకుంటున్నాము. అందువల్ల members అందరిని co-operate చేయమని కోరుతున్నాను.

శ్రీ టి. కె. ఆర్. శర్మ:— వెంకటరంగయ్యగారు తయారుచేసినటువంటి Volumes గురించి చెప్పడంలో వెంకటరంగయ్య గారికి సర్వమైనటువంటి అధికారాలు యిచ్చి material అంతా వారే ప్రోగుచేసుకుని తయారుచేసినటువంటి పద్ధతిలో జరుగలేదని మా అభిప్రాయము, Material గవర్నమెంటు ప్రోగుచేసి అది వారి చేతికిచ్చి అదిమాత్రం edit చేసేటటువంటి పద్ధతిలో చేసినటువంటి రీతిగా తయారైంది, కాబట్టి వారికే సర్వఅధికారాలు యిచ్చి వారే అన్నీ చేసేటటువంటి పద్ధతిలో చేసినట్లయితే బాగుంటుందని మేముచేసినటువంటి సూచన.

శ్రీ ఎం. ఆర్. అప్పారావు:—ఒక కమిటీవుంది. అందులో laymen ఎవరూలేరు. అందర్నికూడా professors నే వేశాము. వారు అందరూ చూశారు వెంకటరంగయ్యగారు కూడా చూశారు. Editor అయిన తరువాత మనంయిచ్చినదల్లా వేయరు. Select చేశివేస్తారు. ఆయన ఏదైనా కావాలంటే అది వేయకూడదనే కట్టుబాటు ఏమిలేదు. ఆయన యిష్టంవచ్చినది వేయవచ్చు, కాని మనం పంపినదల్లా publish చేయరు అందులో select చేస్తారు.

శ్రీమతి టి. ఎన్. సదాలక్ష్మి:— దాదాపు 26 గురు సభ్యులు చాలా సమంజసంగా సవినయంగా కొన్ని సలహాలు యిచ్చారు. దాదాపు 4 కోట్ల జనాభాలో బీద్రికం ఎంతోవుంది. నా సొంత అభిప్రాయం ప్రకారం కనీసం 85 శాతము అయినా బీదరికం వుంటుంది. 85 శాతము బీదరికం వుంటె సొం

మిక రంగములో కూడా వారు వెనుకబడే వుంటారని మనవిచేస్తున్నాను. సాంఘిక రంగంలో వెనుకబడివున్న సంఘాన్ని అభివృద్ధి చేయడానికి ఎంతో గొప్పగొప్ప నాయకులు, సంఘసంస్కర్తలు, గొప్ప విద్యాంసులుకూడా సంఘసేవ చేయడానికి వారిసర్వస్వం ధారపోశారు. దానిఫలితం లేకపోలేదు. ఫలితం తప్పకుండా వుంటుంది. సాంఘిక సంస్కరణలు చేస్తుండే రోజుల్లో వారిపై దుమ్ముపోసినవారు మాత్రం లేరు. అదే విధంగా సాంఘిక సంక్షేమం జరుగుతున్నప్పుడు ఆ శాఖపైన లేకపోతే ఆ సాంఘిక సంస్కరణలపైన నిందా నిందలు జరుగుతాయనే విషయం వాస్తవం. జరుగుతున్నంత మాత్రాన ఏదైనా నిరుత్సాహం నిస్పృహ కలుగుతుందనే విషయం అనుమానాస్పదంగా వుంటుంది. నన్నడిగితే నిరుత్సాహం నిస్పృహ చెందగూడదు. ముందుకు సాగుతూవుండాలి. అలవాటు పడిన ప్రజానీకం ఆవిధంగా చేస్తుంటారు. దానికి మాత్రం సంఘాన్ని ఉద్ధరించడానికి సంఘ సంస్కరణకు పూనుకున్న వారు యే మాత్రం జంకుచేయకూడదు. మన సంఘ సంస్కరణ చాలా మటుకు మెరుగు అయింది యింకా మెరుగు అవుతుందనే ఆశాజ్యోతి మన ముందు వుందని మనవిచేస్తున్నాను. తరువాత సాఘింక సంక్షేమ శాఖలో లోటుపాట్లు లేకుండా జాగ్రత్తగా చూసుకోవలసిందని శ్రద్ధవహించవలసినదని సభ్యులు తెలవిచ్చారు. అదేమో స్తరుగా అలవాట్లు పొరపాట్లు వుండకూడదని ప్రతిపక్షంవారు అన్నారు. భవిష్యత్తు చెప్పలేము. కాలమహిమ ఎట్లావుంటుందో చెప్పలేము. రేపు సామ్రాజ్య ప్రాప్తి వారికే అయినప్పుడు అలవాట్లు వారికి వున్నప్పుడు మరి అలాంటి శబ్దాలు వారు ఉపయోగిస్తారని నాకు అనుమానంగా వుంది. ఇంతకు పూర్వం స్వర్ణవేమయ్యగారు మాట్లాడుతూ చెత్త department అన్నారు, నిన్నటి ఉపన్యాసంలో చచ్చు department అన్నారు. అలాంటి అలవాట్లుకూడా దిద్దటం నాబాధ్యతవిమోనని అనుకుంటాను. మనం చిన్నపిల్లలకు చిన్ననాటినుండి సౌమ్యంగా, నాగరకతగా, సభ్యతగా మాట్లాడడం నేర్పుతాము. అదేవిధంగా కొందరు సభ్యులు సలహాలుయిచ్చారు, వారుకొంత సమంజసంగా చాంట్లోకొంత నమ్రతగా సమస్యలు పరిష్కరించుకోడానికి సలహాలుయిస్తే బాగుంటుంది. వారి నోటినుంచి కొన్నిశబ్దాలువింటూంటే నాకే కర్ణకఠోరంగావుంది. మరి గాలరీలోకూర్చున్న జనులు వివిధంగా feel అయ్యారో అర్థంకాకుండావుంది. సలహాలుయిస్తే సరియైన సమాధానాలు యిస్తాము, సమాధానం సరిపోకపోతే యింకా సేకరించి పంపించడానికి సంసిద్ధంగావుంటాం కనుక సలహాలు యిచ్చేముందు సభ్యులనుకోరేది ఏమిటంటే కాలగర్భంలో దాచుకున్న మహిమను మనంచెప్పలేం. రేపు వారే నాయకులుకావచ్చు, అలాంటప్పుడు యిలాంటి అలవాట్లేవుంటే అప్పుడు కూడా యిలాంటిమాటలే మాట్లాడతారని నాకు భయంగావుంది. అవిధంగా మాట్లాడరని నేను ఆశిస్తున్నాను, తరువాత స్వర్ణ వేమయ్యగారు మన రాష్ట్రంలో backwardness సంఘ సంస్కరణతోపాటు ఒక అమాయకత్వం కూడావుంది. మన ప్రజాస్వామ్యంలో

వున్నాము, అవాయిక ప్రజలకు మన సంఘం యొక్క బాగోగులు మంచి చెడ్డలు వాటికి అందాలంటే కేవలం డిపార్టుమెంటు ముందుకు రావలసింది లేకపోతే ఈ సంఘంలోవుండే సభ్యులు, శాసనసభ్యులు ఏసందరుకూడా ఏమైనా వాటికి దోహదం చేయడానికి వీలువుండదనే విషయం చెప్పారు. కేవలం డిపార్టుమెంటు అన్నివిషయాలు చేయాలనే విషయం ముందుపెట్టు కుంటే అంత భావ్యంకాదని మనవిచేస్తున్నాను. వాటుకూడా ముందుకు రావాలి. మరి సమర్ధతలేనివారం, శ్రద్ధలేనివారం, డిపార్టుమెంటును నడిపించు కునిపోయేవాళ్ళం సమర్ధవంతులైన స్వర్ణ వేమయ్యగారి యొక్క చర్చలు బట్టిచూస్తే హరిజనమంత్రింగా వున్నపుడు Social welfare department ముఖ్యమంత్రిగారికి కావాలంటున్నారు, యిదివరకు హరిజన డైరెక్టరు వున్నప్పుడు పట్టుపట్టి వారిని ఆసీటునుంచి తొలగించేవరకు ఈ శాసన సభ్యులలో పట్టుపట్టిన విషయంకూడా మరచిపోకూడదు. ఇప్పుడు హరిజన డైరక్టరునువస్తే బాగుంటుంది, పనులు అవుతాయని అంటున్నారు, అప్పట్లో స్వర్ణ వేమయ్యగారు లేరా? వారి సమక్షంలోనే యిదిజరిగింది. ఆరోజున లేచి support చేయడానికి ఎందుకు ముందంజ వేయలేదు. ప్రతిపక్షం నుండి నేను support చేయకూడదనుకున్నారో ఏమో? మరి యిప్పుడు మాత్రం కోరుతున్నారు. అది ఎంతవరకు సమంజసంగా వుంటుందో ఆలో చించాలి.

శ్రీ పి. రాజగోపాలనాయుడు :—మీరే ముఖ్యమంత్రిఅయితే యింకా మంచిదని వారి ఉద్దేశం.

శ్రీమతి టి. యన్. సదాలక్ష్మి :—అవిధంగా మీరుఅనడం హేళనగా వుంటుందని నేను భావిస్తున్నాను, ముఖ్యమంత్రిగారిని యీశాఖను వహించ మన్నారు ముఖ్యమంత్రిగారు ఆశాఖను వహించినప్పుడు కొన్నిఅన్యాయాలు జరిగాయి, నష్టం జరిగిందనిఅన్నారు. సమర్థవంతులైన వేమయ్యగారు యిందులో సమర్ధతవుందా లేదా అనే అనుమానంకూడా నాకువుందని అన్నారు. సమర్ధవంతులుగా మీరు యితరులను criticise చేసేటప్పుడు మీసమర్ధతను వెలిబుచ్చుకునేటప్పుడు కొంత జాగ్రతవహించి వెలిబుచ్చు కుంటారని ఆశిస్తున్నాను తరువాత భూములవిషయం మాట్లాడినారు. జరుగుతున్న, జరుపబోతున్న విషయాలను మరచిపోకూడదు. ఎక్కడా కూడా ఈ విషయం జరగడంలేదని చెప్పడం సమంజసంకాదు. క్రిందటి బడ్జెట్ సమావేశంలోకూడా యిదేవిధంగా చెప్పారు. బంజరు భూములకు పట్టాలివ్వడంలేదని చెప్పడం సబబుకాదు. ఈ విషయంలో చర్యలు తీసుకొనడం జరుగుతున్నది. దానికి మీరు ప్రోత్సాహం యివ్వకూడదా? అలాచేస్తే మీకేమైనా ముప్పా అని అడుగు తున్నాను. ప్రోత్సాహంయిస్తే యేమిజరుగుతుంది. ప్రోత్సాహం యిచ్చినచో ఉద్యోగస్థులలోను, మరియు మాలోవున్న నిరుత్సాహాన్ని పోగొట్టగలిగిన

వారవుతారు. Social welfare department బాగా పనిచేయాలనే ఉద్దేశ్యంతో, ఈ portfolio ను తీసుకున్నప్పుడే, ఆశాఖ ఉద్యోగస్థులను address చేశాను. వారి సాధక భాధకాలను తెలుసుకున్నాను. వారిలో ఒకే ఒక నిరుత్సాహంవుంది department ఉద్యోగస్థులకు promotions లేవు. ఇతర ఉద్యోగస్థులకు మాత్రం యివ్వడం జరుగుతున్నదని చెప్పారు. అంతేకాని revenue, planning ఉద్యోగస్థులకు మాత్రమే Promotions యిస్తున్నారనికూడ చెప్పారు దానినికూడా సర్దుబాటు చేసుకోవడం జరిగింది. తరువాతవచ్చిన Posts ను Department వారికే యిచ్చాము. Active గా పనిజరుగుటకు చర్యలు తీసుకొన్నాము. వేమయ్యగారు చచ్చుశాఖ అన్నారు చచ్చులాగా, జీవచ్ఛవంలాగా department ఉద్యోగస్థులు Promotions వుండాలని అనుకొన్నపుడు, దానిని మొట్టమొదట సరిచేయడం జరిగింది. జిల్లాలలో జాప్యం జరగకుండా చూడవలసిందిగా ఒక Special officer ను inspect చేయడానికి వేసుకున్నాం. Budget Book లో యివన్నీ ఇమడ్చలేని పరిస్థితివున్నా, చేసిన విషయాలను మనవిచేస్తున్నాను, హరిజనుల కష్టాలను దృష్టిలో పెట్టుకొని సౌకర్యాలను కలుగచేస్తున్నామని ప్రతిపక్ష నాయకులకు మనవిచేస్తున్నాను. బంజరు భూముల విధానం fail అయిపోతుంది, ఎక్కడా పనిజరగడము లేదు, దానివల్ల Subsidy గాని, యెరువులు మొదలయినవిగాని దొరకడం లేదని చెప్పారు. చెప్పినదానిలో వాస్తవం లేకపోలేదు. బొత్తిగా దొరకడం లేదనేది సత్యానికి చాలాదూరంగావుందని మనవిచేస్తున్నాను. ఇప్పటివరకు 9,77,257 ఎకరాల భూమి assign అయినది. పని జరిగిందా? లేదా? ఇంకా 7,79,915 ఎకరాల భూమి యివ్వవలసిఉంది. షెడ్యూలు కులాలవారికి తక్కువ మొత్తమిచ్చారనే భావం కలుగుతుంది. 408 ఎకరాల 33 సెంట్ల భూమి tribals కు యివ్వబడింది. 1,02,247 ఎకరాల 69 సెంట్లు యివ్వవలసివుంది.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు :—మూడవ ప్రణాళికలో yearwise గా యెంత యిచ్చారు? చరిత్ర పుట్టిననాటినుంచి చెబుతున్నారు.

శ్రీమతి టి. ఎన్. సదాలక్ష్మి :—అప్పటి లెక్కలు తెప్పించలేదు. యీ ప్రణాళికలనుండే చెబుతున్నాను. ప్రత్యేకంగా మూడవప్రణాళిక లెక్కలు తీసుకొనలేదు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—మన సామ్రాజ్యం అంటున్నారు, మీరు ఉద్దేశించలేదనుకొంటాను, పొరపాటున వచ్చిందనుకొంటాను.

శ్రీమతి టి. ఎన్. సదాలక్ష్మి:—ప్రజా సామ్రాజ్యమనే భావంచేత అన్నాను పొరపాటయినచో సర్దుకొంటాను.

శ్రీ పల్లలమర్రి వెంకటేశ్వర్లు:—బ్రిటిషువారి time లో యిచ్చిన లెక్కలుకాక 1951 నుంచి ఇచ్చినవి separate చేసి, యెంతఇచ్చారో చెప్పాలి?

శ్రీమతి టి. ఎన్. సదాలక్ష్మి:—ఇప్పుడు లెక్కలు పరిశీ పెడితే, నాకు సాధ్యపడదను కొంటాను. Land acqusition fail అవుతుందని వేమయ్యగారు పదేపదే చెప్పారు. వారేకాక చాలమంది గౌరవ సభ్యులు general గా మాట్లాడినారు. వీరి అనుమానాలను Cover up చేస్తున్నాను. Schuduled Castes జనాభా దాదాపుగా 42, 43 లక్షలు వుంటుంది. దాదాపు 10 లక్షల కుటుంబాలకు ఇళ్ల స్థలాలు యివ్వవలసివస్తుంది. ప్రతివారికి యివ్వవలసిన అవుసరంలేదు. ఇరుకుగావున్న వారికి మాత్రమే యివ్వాలి, ఇంతవరకు 187,933 ఎకరాల భూమి యిళ్ల స్థలాలకు గాను సేకరించాము 54 లక్షల రు. లు ఖర్చుపెట్టినాము ఎన్ని అడ్డంకులు వచ్చినా, అన్నింటినీ తొలగించుకుంటూ వేల ఎకరాల భూమిని సేకరించిన సంగతి మరచి పోతే, అమాయకులైన ప్రజలు యేమీ జరగడంలేదని భావిస్తుంటారు కదా! ఇంకా చురుకుగా పని జరగాలి, క్రిందటి సారి సమావేశంలో సభ్యులు కోరిన విధంగా రేవిన్యూ అధికారి నుండి, దానిని తీసుకొని Social Welfare Officer గారికి యిచ్చినట్లయితే పనులు చురుకుగా జరుగుతాయని సెలవిచ్చారు ఆవిధంగా చేసినసంగతి మరచిపోరాదు. Private negotiations తప్పున వచ్చిన cases కు కూడ ప్రాముఖ్యమిచ్చి వారికి యిళ్ల స్థలాలను యివ్వాలనుకొన్నాము. చురుకుగా జరగడంలేదనే మాటను నేను అంగీకరిస్తున్నాను.. ఇళ్ల స్థలాల విషయంలో అనేక సాధక బాధకాలున్నాయి. దాంట్లో రాజకీయాలు వస్తాయి. హరిజనులు ఒకస్థలం కావాలని ధరకాస్తు చేస్తే, మరొక గ్రూపుచేత అవసరం లేదని పిటిషన్ను పెట్టిస్తుంటారు. దానిని నిర్మూలించేది యెవరు! Department officer వెళ్లి ఇలా తప్పు చేయకూడదని చెప్పే అవకాశం ఉద్యోగులకు వుంటుదా! లేక పోయినవో శాసన సభ్యులు ప్రజల అభిప్రాయాలను తెలుసుకొని యీ పనికి వారు పూనుకుంటే అవుతుందా అని మనవి చేస్తున్నాను. రాజకీయాలకు పోకండని organisations వారు వెళ్లి చెప్పడంవల్ల department వారికి ప్రజలకు కూడా కొంత సహాయం చేసినవారవుతారని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎన్. మోహనరావు:—శాసన సభ్యుల సహకారం మీకు దొరకడం లేదా! ఇపుడు చెప్పిన వారందరు యిళ్ల స్థలాలు దొరకడం లేదని మొరపెట్టుకొన్నారు. శాసన సభ్యులెవరైనా ఆటంకం కలిగించిన cases మీ దృష్టిలో వుంటే చెప్పండి.

శ్రీమతి టి. ఎన్. సదాలక్ష్మి:—ప్రత్యేకంగా సభ్యులు ఆటంకం కలిగించారని అనడంలేదు. ఆటంకం తీర్చడానికి మీరు దోహదం చేయమంటు

న్నాను. నేను ఎక్కువ మాట్లాడాలనే ఉబలాటంతో గబగబ చెబుతున్నాను. గమనించి వినండి. శబ్దాలలో పొరబాటు ఉంటే దిద్దండి. కాని అవిధంగా మిమ్ములను అనుమానించలేదని మనవి చేస్తున్నాను. ఇంకొక విషయం. డబ్బు సరెండర్ చేశారన్నారు. అది కాదు. జిల్లా పరిషత్తులలో house-sites విషయంలో డబ్బు ఒక్కమ్మడిగా పంపిస్తున్నాము. దానివల్ల జాప్యం అయినా పర్వాలేదు-ఖర్చుపెట్టుకొనుటకు అవకాశం ఉంటని వారు చెప్పారు. అయినా జాప్యం జరుగుతూ ఉంటే సభ్యులు ప్రశ్నలువేస్తే జవాబుదారీ మేము అవుతున్నాము కాబట్టి కరెంట్ ఇయర్‌లో మేము అంతడబ్బు యివ్వకుండా అవసరమైనవారికి పంపించడంవల్ల, వారిపద్దనే నిలవగా ఉంటూండే మొత్తం ఈ రోజు మా డిపార్టుమెంటులోనే ఉంది— ఆ మొత్తం. దానివల్ల ఈ రోజు సరెండరు చేశారు అంటున్నారు. జిల్లా పరిషత్తులలో ఉండేడబ్బు, సేవింగ్స్ మాకు పంపించండి ఇంకొకదానికైనా వాడుకుంటాం లేకపోతే గవర్నమెంటు ట్రెజరీకి పంపిస్తే మాకే ఉపయోగపడుంది అని వారితో అంటే జవాబులు లేకుండా ఉన్నవి. అలాంటప్పుడు మా ఆఫీసర్లు సమధానాలు చెప్పడంలో నలిగిపోతున్నారు. Public Accounts Committee ని force చెయలేక పోతున్నారు. అందువల్ల మేము ఆ విధంగా చెయడం జరిగిందని మనవిచేస్తున్నాను.

Land aquisition Cases లో 18,739 కుటుంబాలకు house-sites చెందాయని మనవిచేస్తున్నాను అందుకుగాను యీ house-sites యిది పనికిరాదు, అక్కరకురాదు, అనే విషయం వచ్చే బడ్జెటు సెషన్‌లో అయినా మాటాడకుండ ఉంటారని, సలహాలిస్తారని భావిస్తున్నాను.

Drinking water wells-Social welfare deparment నుంచి యిచ్చే మొత్తం చాలకొద్ది. ప్లానింగ్ డిపార్టుమెంటునుంచి చాల కేటా యిస్తున్నారు. వారు ప్రతి విల్లేజికి ఒకబావి తప్పనిసరిగా త్రవ్విస్తామని ఆ పనికి పూనుకొని చేస్తున్నారు. అందువల్ల social welfare department లో చిన్న మొత్తం కేటాయించడంవల్ల కొన్ని బావులే త్రవ్వించడం జరుగుతోంది. కాని ఈ బావుల స్కీము పనికిరాదని, ప్రతి ఐటెమ్ పనికరాదని పఠన చేయడం, జపం చేయడమే జరిగిందిగాని, ఇది-పనికి వస్తుందని ఒక్క సభ్యుడుకూడ ప్రోత్సాహంగా పలకలేదని మనవిచేస్తున్నాను. ఇదివరకు 1388 బావులు complete చేస్తున్నాము. దానివల్ల రు 22,18,304 లు ఈ డిపార్టుమెంటుద్వారా ఖర్చు పెట్టుకున్నామని మనవిచేస్తున్నాను.

వేమయ్యగారు D. C. lands విషయమై చెప్పారు. ఇంతవరకు బ్రిటిషర్ల కాలములో వారికి reserve చేయబడిన భూములలో ఎవరో ఉండి enjoy చేస్తున్నారని, హరిజనులకు లభించడంలేదని అన్నారు. ఇప్పటివరకు చాల భూములు ఎస్సైన్ చేశారు. ఇంకా చేయవలసి ఉన్నది. Already 1,53,372 ఎకరాల 20 కుంటలు భూములు ఇదివరకే ఎస్సైన్ చేయ

బడిందని మనవిచేస్తున్నాను. ఇంకా 122,436 ఎకరాల 66 సెంటులు ఇంకా కేటాయించవలసినది ఉన్నదని మనవిచేస్తున్నాను. సభ్యులు ఒక విషయం చెప్పారు—ఈ d. c. lands జనరల్ వారికి యిస్తున్నారని వేమయ్యగారు చెప్పారు. ఇది ఒకచోట జరిగింది. అక్కడ హరిజనులు ఎవరూకూడ ఆ భూమిని స్వాధీనం చేసుకోకుండ vacant గా ఉండి ఆ land పైన వేరే కడుబీదలు 30 సంవత్సరాలుపైగా నివశిస్తూ ఉండేవారికి యివ్వబడింది వాస్తవమని మనవిచేస్తున్నాను. ఇతర కులాలకు ఆ పరిస్థితులనుబట్టి యిచ్చారని మనవిచేస్తున్నాను

పెనాల్టీస్ ఇచ్చుకోవలసి వస్తోంది అన్నారు. ఎటువంటి పరిస్థితులలో పెనాల్టీస్ యివ్వవలసి వస్తోందో వారికి తెలుసుననుకుంటాను. ఏ భూమి occupy చేసుకొని సేద్యం చేసుకోకూడదన్నారో, ఆ భూములపైన పెనాల్టీస్ వేస్తున్నారు. అవి తీసివేయడానికి డిప్యూటీ కలెక్టరు ఉంటాడు, కలెక్టరు ఉంటారు, రెవిన్యూబోర్డు ఉంటుంది. ఆ విధంగా పెనాల్టీస్ తగ్గించడం లేక తీసివేయడంకూడ జరుగుతోందని మనవి చేస్తున్నాను.

హాస్టల్సు విషయం, విద్య విషయం చెప్పారు. సాంఘిక విధానంలో పైకిరావడం, సాంఘికోద్ధరణ జరగడం, అంటే విద్య అవసరం; ఈ రోజు free education యిస్తున్నాము. హరిజనులకు హాస్టల్సు వసతి యిస్తున్నాము. స్పెషల్ ఫీజు గురించి చెప్పారు. స్పెషల్ ఫీజు తీసుకోకూడదని నేను యీ పోర్టుఫోలియో తీసుకొన్నప్పటినుంచి ప్రయత్నిస్తున్నాను. రెండు మూడు మీటింగ్స్ ఎడ్యుకేషన్ ఆఫీసర్సుతో దానికి సంబంధించిన వారితో మీటింగ్సు వేసుకున్నాము. స్పెషల్ ఫీజు కలెక్ట్ చేయడంవల్ల హరిజనులు బాధపడుతున్నారని నేను మనవిచేస్తున్నాను. సర్క్యులర్సు హెడ్స్ ఆఫ్ ది ఇన్‌స్టిట్యూషన్సుకు పంపిస్తున్నాము. అక్కడక్కడ స్పెషల్ ఫీజు కలెక్ట్ చేస్తున్నవిషయం కంప్లైంట్సు వస్తున్నవి. తీసుకోకూడదని సర్క్యులర్ ఉన్నవి. సభ్యులుకూడ అది తీసుకువెళ్ళి వారికి చూపించి చెప్పాలి. నేను M. L. A. గా మాత్రమే ఉన్నప్పుడు ఒక విషయానికి సంబంధించిన జి. ఓ. ను నేనే స్వయంగా ఆఫీసర్సు వద్దకువెళ్ళి చూపించి, తప్పు చేస్తున్నారని ఆ జి. ఓ. ప్రకారం సరిదిద్దించిన పరిస్థితి ఉన్నది. నేను సభ్యులకు పనిచెప్పడంకాదు. గోపాలకృష్ణయ్యగారు మాట్లాడుతూ హృదయం కావాలన్నారు, మంచి మనస్సు కావాలన్నారు. ఈ డిపార్టుమెంటులో మంచి రిజల్ట్సు కావాలంటే హృదయం అనేది ఆఫీసర్సుకే కాదు సభ్యులందరికీ కావాలని మనవిచేస్తున్నాను.

గవర్నమెంటు హాస్టల్సు పెట్టేవిధానం చాలబాగుందని వేమయ్యగారు అన్నారు. కాని ఎప్పటినుంచియో మనదేశ స్వతంత్ర సమరములో పాల్గొని పనిచేయువారు, సేవాశిక్షణచేత సర్వీసు చేస్తామనుకునేవారు కొందరు ఈ

హాస్టల్సు పెట్టారు. అటువంటివారి హాస్టల్సు తీసేస్తామా? తీసేసి ప్రభుత్వం నడిపితే ఎంత మొత్తం కావలసియుంటుంది. ఈ రోజు ప్రైవేటు హాస్టల్సుకు ఏమి యిస్తున్నాము? Accommodation, equipment charges యివ్వడంలేదు; లైటింగ్ చార్జెస్ యివ్వడంలేదు; పడకలు కంచాలు యివ్వడం లేదు ఇది ఏమీ యివ్వలేనప్పుడు ప్రభుత్వం హాస్టల్సు పెట్టితే యివ్వన్నీ యివ్వాల్సి వస్తుంది. అటువంటప్పుడు డబ్బుఎక్కువ కేటాయించవలసి వస్తుంది. కాని ఈ గవర్నమెంటు హాస్టల్సు ప్రతి డిస్ట్రిక్టులో పెట్టితే వ్యాపిస్తాయని ప్రైవేటు హాస్టల్సు సంఖ్య తగ్గడానికి అవకాశం ఉంది అని కరెంట్ ఇయర్‌లో దాదాపు 24 హాస్టల్సు ఏర్పాటు చేసుకున్నాము. వచ్చేసంవత్సరములో ప్రభుత్వ హాస్టల్సు యింకా యివ్వాలని అనుకుంటున్నాము. తప్పని సరిగా ప్రభుత్వ హాస్టల్సు ఎంకరేజ్ చేద్దామని అనుకుంటున్నాము. మిడ్‌డే మీల్స్ సరిగా జరగటంలేదని అన్నారు. నేను మా సెక్రటరీగారిని పిల్చి, ఆ విషయం గురించి చెప్పించినాను. నిజమే, మిడ్‌డే మీల్స్‌సరిగా జరపటంలేదనేది నేనుకూడ ఒప్పుకొంటున్నాను. సరిగా చేసుకోవటానికి ఆఫీసర్సుతో మీటింగ్స్ వేసుకుంటున్నాము. ఒక్కొక్కచోట మిడ్‌డేమీల్స్ సరిపోవటంలేదు. అసలు ఆ మిడ్‌డేమీల్స్—మిడ్‌డే మీల్స్‌గా ఉన్నదా, అనే అనుమానం నాకు కూడా ఉంది. ఇవి చురుకుగా సాగటానికి, తప్పులు లేకుండా చేయటానికి మేము తగిన చర్యలు తీసుకొంటాము.

స్కాలర్‌షిప్స్ విషయం గురించి చాలామంది సభ్యులు మాట్లాడారు. స్కాలర్‌షిప్స్ కొరకు మేము జిల్లా పరిషత్‌లకు కొంత మొత్తము కేటాయిస్తున్నాము. అక్కడనుండి ఫారమ్స్ పంపించేటప్పుడు—ఎడ్యుకేషన్ డిపార్టుమెంట్ నుండి హెడ్‌మాస్టర్స్‌కు ఫారమ్స్ పంపించాలి. అవి సకాలంలో చేరకపోవచ్చును. చేరినా, అందులో తప్పులు ఉండవచ్చును. ఆ లోపాలు సరిదిద్దమనిచెప్పి తిరిగి పంపితే, మళ్ళీ సకాలంలో చేరకపోవచ్చును. కాబట్టి, కేవలం సోషల్ వెల్ఫేర్ డిపార్టుమెంట్‌యే జాప్యం చేస్తున్నదని చెప్పటానికి వీలులేదు. ఈ జాప్యం తొలగించటానికి తగు ప్రయత్నాలు చేస్తు ఉన్నాను. మొన్న నేను ఆఫీసర్సును పిలిపించి, వారితో చర్చించినాను. రెన్యూవల్స్ 80 పర్సెంట్ ఉంటాయి. 20 పర్సెంట్ ఫ్రెష్ స్కాలర్‌షిప్స్ ఉంటాయి. ముందు రెన్యూవల్ స్కాలర్‌షిప్స్ ఇచ్చివేస్తే, ఆ బెడద పోతుందని అవి ముందు ఇచ్చివేస్తున్నాము. తర్వాత 20 పర్సెంట్ ఫ్రెష్ స్కాలర్‌షిప్స్‌కు ఆయా ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్‌కు డబ్బుపంపిస్తున్నాము. ఎవరైనా పిల్లవాడు మధ్యలో చదువు మానివేసి ఇంటికి వస్తే, ఆ డబ్బు కూడ రిఫండ్ చేసుకొని, అది కూడ ఆ హెడ్ ఆఫీసు ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్‌కు ఇవ్వటానికి ప్రయత్నం చేస్తున్నాము. స్కాలర్‌షిప్స్ ఫారాలు చాలా పొడుగుగా ఉన్నవి, దీర్ఘంగా ఉన్నవాటిని సింప్లిఫై చేస్తే బాగుంటుందని, గత సమావేశములో కూడ సభ్యులు చెప్పినపుడు మేము ఆ విషయం చర్చించుకొన్నాము.

అయితే ఇదివరకే ప్రింట్ అయిన స్కాలర్‌షిప్పు దండిగా ఉన్నవి. ఇప్పుడు అవి ఖర్చయిపోయినవి. స్కాలర్‌షిప్‌ఫారమ్‌లో ఏ కాలం ఏ విధంగా పూర్తి చేయాలనేది కూడ తెలియని పరిస్థితిలో హరిజన పిల్లలున్నారు. ఒక కాగితంలో సరిపోయేటట్లు స్కాలర్‌షిప్ ఫారమ్స్ సప్లయిచేయటానికి పూనుకొన్నాము.

ఎడిషనల్ గ్రాంట్స్ విషయమై అందరూ చెప్పినారు. గత సంవత్సరం నుండి మేము యీ ఎడిషనల్ గ్రాంట్స్ బెడద తగ్గించుకొంటున్నాము. ప్రతి సంవత్సరం 10 పర్సెంట్ అఫ్ ది టోటల్ ఎమౌంట్ వారికి పంపిస్తు న్నాము. ప్రతి సంవత్సరం యీ హరిజన హాస్టల్స్ మేనేజర్సు సిటీకి రావటంవల్ల, వారు ఎడిషనల్ గ్రాంట్స్ కొరకే వచ్చినారేమోననే భావన లేకుండా—ఎడిషనల్ గ్రాంట్స్ చాలావరకు తగ్గించుకొన్నాము. వచ్చే సంవత్సరం అదనంగా ఎవరూ పెట్టుకోకూడదు. అని మా డిపార్టుమెంట్ నుండి పదేపదే సర్క్యులర్స్ పంపిస్తున్నాము. అదనంగా మీరు పిల్లలను చేర్చుకోవద్దని, మీరు గ్రాంట్స్ ఉన్నంతవరకే పిల్లలను చేర్చుకోమని సర్క్యులర్స్ పంపిస్తున్నాము. అయితే కొంతమంది అదనంగా పిల్లలను చేర్చుకొని బాధపడుతున్నారు. సబ్సిడైజుడు హాస్టల్స్ వారికి యితర ఇన్‌స్టిట్యూషన్సునుండి, గొప్పవారినుండి చందాలు వసూలుచేసి నడిపిస్తు న్నారు. వారికి మేము కొంత సబ్సిడీ యిస్తున్నాము. అటువంటప్పుడు వారికి ఫుల్ గ్రాంటు యివ్వాలని చెప్పటం సమంజసమైనదికాదు- ప్రభుత్వ స్థాయిలో సబ్సిడైజుడు హాస్టల్స్‌లో పూర్తిగా గ్రాంటులు యివ్వాలనటం సరికాదు.

శ్రీ ఎస్. వేమయ్యగారు పూర్తిగా, ఎంతో సత్యదూరంగా ఉన్న విషయం చెప్పారు. వారు అట్లా చెప్పటం నాకు చాలా ఆశ్చర్యంగా ఉంది. విజయ వాడలో డిసేబుల్డు, ఏజుడు అండ్ బ్లైండ్ వారికి ఒక హోమ్ ఉంది. అక్కడ యిద్దరికి మాత్రమే సరిపోయే ఎకామడేషన్ ఉంటే, 50 మందిని డంప్ చేశారు అన్నారు. అది చాలా సత్యదూరమైన విషయము యిద్దరికి సరిపోయే ఎకామడేషన్ అనటం సరైనదికాదు. ఒక గుడిశలో అయినా నలుగురు ఉండవచ్చునే, నెలకు 250 రు. అద్దె చెల్లించే భవనములో ఇద్దరే ఉంటారంటె—ఏ భాగ్యవంతులో ఫర్నిచర్ వగైరాలతో ఇద్దరు అంత ఇంటిలో ఉండగలరు. గౌరవ॥ సభ్యులు ఆవిధంగా ఇద్దరే ఉండగల ఎకామడేషన్ అది అని చెప్పటం నాకు చాల ఆశ్చర్యంగా ఉంది. ఎకామడేషన్ తక్కువ ఉన్నమాట వాస్తవమేగాని, వారు చెప్పిన విషయం మాత్రం సత్యానికి చాలా దూరంగా ఉన్నదని మనవి అస్తున్నాను.

శ్రీ ఎం. రాంగోపాలరెడ్డి (మైదారం)—ఇద్దరికి కాకపోతే ఎంతమందికి అక్కడ ఎకామడేషన్ ఉంది?

శ్రీమతి టి. ఎన్. సదాలక్ష్మి—అక్కడ 25. 30 మందికి ఎకామడెషన్ ఉండవచ్చును. మేము 40 మందిని పెట్టాము. కాలపరిస్థితులనుబట్టి అక్కడ ఎట్లాగైన సర్దుబాటు చేసుకోవచ్చును. విజయవాడలో మనం అనుకొన్నచోట, మనం అనుకొన్న వసతులతో కూడిన భవనం దొరకాలంటే కష్టమైన పరిస్థితి. పి. డబ్ల్యు. డి. ఫిక్స్ చేసిన రేటుకు దొరకాలంటే, చాలామంది భవనం ఇవ్వటానికి ముందుకురారు. ప్రయివేటుగా యిచ్చుకోవటానికి ప్రయత్నం చెస్తూ ఉంటారు. ఆ సమస్య కూడ తమరు ఆలోచించాలని కోరుతున్నాను కాలనీల విషయం మనవిచేసినారు. ఈ కాలనీలు ఫెయిల్ అవుతున్నాయి. ఆ స్కీము తీసివేసినారని మనవి చేశారు. ఫెయిల్ అయినది నిజమే, మనం ఏమిచేస్తాము ? సెంట్రల్ వర్కింగ్ గ్రూపు యీ స్కీమును తీసివేసింది. అయినా వచ్చేనాలుగవ పంచవర్ష ప్రణాళికలో యీ కాలనీ విషయం—హౌసింగ్ ఎయిడ్ కొరకై మేము కొంత మొత్తము కేటాయించాము. వచ్చే 4 వ పంచవర్ష ప్రణాళికలో ఈ స్కీము ఉండడానికి అవకాశం ఉన్నదని మనవి చేస్తున్నాను. specific గా కొన్ని సమస్యలను వారు చెప్పినారు. ఆ విషయం పరిశీలించడానికి యిప్పుడు నాకు సమయంలేదు. వాటిని పరిశీలింపచేసి investigate చేసి సరైన సమాధానం తెపించుతాము. last time cut motions కు సమాదానం రాలేదనిఅన్నారు. నాకు జ్ఞాపకం ఉన్నది. Special గా ఎస్. వేమయ్యగారుయిచ్చిన cut motions కు action తీసికొని వారికి information పంపించినట్లు నాకు జ్ఞాపకం ఉన్నది. Action తీసికొన్నాము. ఆ పని చేసినాము అనే విషయం వారికి మనవి చేసున్నాను. ఆ information యివ్వవలసిందని నేను డిపార్టుమెంటువారికి వ్రాసినట్లు నాకు జ్ఞాపకం ఉన్నది. Goldsmiths విషయం మాట్లాడినారు ఆది నా డిపార్టుమెంటుకు సంబంధించినదికాదు Industries Department కు సంబంధించినది కనుక Industries demand వచ్చినప్పుడు వారు సమాదానం యిస్తారని మనవి చేస్తున్నాను. రామారావుగారు మాట్లాడుతూ యిది సోషల్ వెల్ఫెరా, ఎడ్యుకేషన్ వెల్ఫెరా అని అనుమానాస్పదంగా ఉన్నదని మనవి చేశారు నిజంగా Social Welfare లో Education Welfare ఎక్కువ ఉండడం వల్లనే సాంఘిక లోటుపాట్లు తీరుతాయని మనవిచేస్తున్నాను మామూలుగా సంఘంలో పైకి రావాలంటే విద్య చాల అవసరం విద్య వచ్చిననాడు ఆర్థికంగా బాగుపడతాడు, సాంఘికంగా బాగుపడుతాడు, రాజకీయంగా కూడ బాగుపడుతాడు. వీటన్నిటికి అవకాశం ఉన్నదని నేను వారికి మనవిచేస్తున్నాను మొత్తం budget తో compare చేస్తే Social Welfare కు కేటాయించినది 2% అని వారు తెలవిచ్చినారు కక్కన్‌గారి ప్రకటన వారు చెప్పారు. 15 కోట రూపాయలు 4 వ పంచవర్ష ప్రణాళికలో house sites కు కేటాయించినారు అని అన్నారు ఆ Statement చదివాను. ఆ Statement లో

back-ward classes కు సంబంధించిన house sites కు యిస్తున్నారని ఉన్నది మనం కేవలం Harijan house sitesకు యిస్తున్నాము Harijan house sites plus backward classes పెట్టుకుంటే సంఖ్య 80 శాతం వస్తుంది. ఆ మద్రాసులో వారికి పంచాయతీరాజ్ లేదు. పంచాయతీరాజ్ లేకపోవడవల్ల అంత డబ్బుకూడా Social welfare deparment నుంచే, వారు ఖర్చు పెట్టుతున్నారు. మన రాష్ట్రములో ఆ విధంగా కాదు. plan నుంచి మనం 15 % ఖర్చు పెట్టుతున్నాము. ఆ డబ్బు ఈ రోజు plan యొక్క డబ్బు, లెక్కలు వేసుకొంటు కక్కన్‌గారు యిచ్చిన statement లో కంటె అధికంగా డబ్బు కేటాయింపు అవుతుందని నేను ఆశిస్తున్నాను కేవలం Social Welfare కు కేటాయించిన డబ్బునే దృష్టిలో పెట్టుకోకూడదు. plan లో కూడా హరిజనులకు డబ్బు కేటాయింపబడుతుందనే విషయం మరచిపోకూడదని మనవి చేస్తున్నాను. ఇంతవరకు Seheduled Castes యొక్క జాబితాను తయారు చేసే విషయంలో Hyderabad District లో meeting పెట్టుకొన్నప్పుడు కూడా వారు యిదే సలహా యిచ్చినారు. హరిజనులలో 28 కులాలు ఉన్నాయి. 28 కులాలను మనం ఈ రోజు కాగితంమీద పెట్టుకోపటం సబబుతాను, సమంజసంకాదు, దానిని తక్కువచేసి మూడు కులాలను పెట్టుకోపడం బాగా ఉంటుంది. Casteless Society ని మనం ఎప్పుడైనా ఏర్పరచుకోవలసిందనే విషయం తెలవిచ్చినారు. చాలా చక్కటి సలహా. కానీ కొన్ని యిబందులు ఉన్నాయి, యిప్పుడు మాలదాసరి ఉన్నాడు, మాదిగ దాసరి ఉన్నాడు మితలయ్యావారు ఉన్నారు. సాన్నాయిలు ఉన్నారు. మాస్టివాడు ఉన్నాడు. యీ విధంగా కొన్ని రకాలైన కులాలవారు ఉన్నారు. Local names ఉన్నాయి, Local గా కొన్ని పర్యాయ పదములచేత పిలువబడే కొన్ని కులాలు ఉన్నాయి, వాళ్ళందరినీ మాల కులమే అని వ్రాసుకోమనీ, మాదిగ కులమనీ వ్రాసుకోమనీ ఈ ప్రచారం చేసేంతకాలం అయినా ఈ కులాలు ఉండడం అవసరం ఈ కులాలన్నిటిని తగ్గించి మూడు కులాలకు తీసుక రావడానికి ప్రచారం అవసరం. ఇది యింటింట తిరిగి మనం ప్రచారం చేయవలసిన అవసరం వస్తుంది. ఆ విధంగా కులాలను తగ్గించుకుంటే తగ్గుతాయేమోగానీ ఈ రోజు కులాలను తగ్గించి మాల, మాదిగ, బంగి అనీ మాత్రమే పెట్టుకుంటే వారు certificate సాన్నాయి అనీ, మాల దాసరీ అనీ మితిలయ్యా అనీతెచ్చుకుంటే officer తన rule లో ఉండేకులం చూచుకొనీ, దానికి right పెట్టుకొనీ మిగతా వాటినీ rejected అని పంపించివేస్తారు. అలాంటప్పుడు రామారావుగారు పోయి అదుకుంటారా ? సదాలక్ష్మి అదుకుంటుందా ? ఎవరు ఈ ప్రజానీకాన్నీ అదుకుంటారు అనే అనుమానం లేకపోలేదు.

కనుక అది వీలుపడని సలహా అని మనవి చేస్తున్నాను. Statistical figure తీసుకురాదు. ఏ కులం ఎతెంత service లో ఉన్నారు. ఎంత మంది educate అయినారు అనేది చెప్పలేదు అని మనవి చేశారు. అంతకు పూర్వమే ఈ జాబితాను తయారు చేయుడానికి Chief Secretary ని పిలిపించి instructions యివ్వబడ్డాయి. ఆ సామాగ్రి సేకరణ కూడ అయింది. కాని నాకు సంతృప్తికరంగా లేదు. ఇంకా అనేక విషయాలు సేకరించ వలసినవి ఉన్నాయి కనుక అది యింక print చేయలేదు. print కానున్నది అవన్నీ సేకరిస్తున్నాము అని మనవి చేస్తున్నాను తప్పనిసరిగా publish చేస్తాము మీకందరికి కూడ copy అందజేస్తాము అని మనవి చేస్తున్నాను. గున్నయ్యగారు మాట్లాడుతూ Housing Board కావాలి అన్నారు. Housing Board లాగే fourth five year plan లో ఆ చిన్నస్కీము యిమిడించినాము దాని ప్రకారం నడిపించుకోవడమే ఆస్కీము యొక్క ఉద్దేశ్యము అని మనవి చేస్తున్నాను. భద్రాచలంలో భూములు యింకా పట్టాలు యివ్వలేదు అంటున్నారు. భద్రాచలం బ్లాక్‌లోని Tribals యొక్క సమస్యలు, యిబ్బందులు కూడ తెలవిచ్చినారు, Tribals కొరకు ప్రత్యేకంగా నా department లో కొంత డబ్బు కేటాయించబడుతున్నది. భద్రాచలం బ్లాక్ నేను visit చేశాను. అక్కడ లక్షల డబ్బు కేటాయింపబడి ఉన్నది. అది ఖర్చుకాకుండా ఉన్నది. అప్పట్లో ఆఫీసర్‌ను పిలిచి ఈ విధంగా ఖర్చు కాకుండా ఉండడం సబబుకాదని instructions యివ్వడం జరిగింది. కేవలం నా department లో కేటాయించినది చూస్తే చాల తక్కువ ఉంటుంది. కాని tribal blocks కు అదనంగా special grant యిస్తున్నాము అనే విషయం మరచిపోవద్దని మనవి చేస్తున్నాను. మన అసెంబ్లీముందు hunger strike అవుతున్న విషయం లక్ష్మణ రావు గారు మనవి చేశారు. అందరు మినిస్టర్స్ వెళ్ళి పరామర్శించినారు Social Welfare Minister వెళ్ళలేదు అన్నారు. ఇంతకు పూర్వమే వారిని స్వయంగా కలుసుకొని వారు చెప్పిన సమస్యలన్నీ విని సరైన సమాధానంకూడ చెప్పినాను. అగ్నికుల క్షత్రియులు, గంగపుత్ర సంఘం వారు Schedule కులాలలో చేర్చమని వారు మనవి చేసుకొన్నారు. ఎంతో మంది back ward కులాలు చాల హీనమైన పరిస్థితిలో ఉన్నారు. బీదరికంగా ఉన్నారు, మాదిగల కంటె, మాలవారికంటె అధమంగా ఉన్న కులాలు యింకా చాల ఉన్నాయి, గొల్లవారు ఉన్నారు, ముతరాసివారు ఉన్నారు, మేదరివారు ఉన్నారు, చాకలివారు ఉన్నారు, మంగలివారు ఉన్నారు, ఇలాంటి అన్నికులాలు, back ward class జాబితా సాంతం schedule కులాలకు మార్చవలసి వస్తుంది. ఈ విషయం నేను యిది వరకే వారికి మనవి చేశాను. కో ఆపరేటివ్ మినిస్టర్ గారు, ఫారెస్టు మినిస్టర్ గారు వారిని వెళ్ళి పరామర్శించిన విషయం వాస్తవమే, నేను వెళ్ళలేదు

పరామర్శించలేదు అని నాపైన నిందమోపినారు. దానికి వారు కూర్చొనక పూర్వమే వారికి నేను సంజాయిషీ చెప్పుకున్నాను. మద్రాసులో fishermen వారిని schedule కులములలో కలుపుకున్నారని అన్నారు, నాకుకొంచెం అనుమానంగా ఉన్నది. వారునాతో మాట్లాడినప్పుడు most back ward కులాలలో కలుపుకున్నారని మనవిచేశారు. ఉత్తర హిందూస్థానంలో దోభి వారు షెడ్యూలు కులాలకు చెందినవారు. Fishermen షెడ్యూలు కులాలవారే, అక్కడ హరిజనులే, అంటరానివారే fishermen work చేస్తూ ఉంటారేమో అనే అనుమానం ఉన్నది. ఉత్తర హిందూస్థానములో చాకలి వారిని షెడ్యూలు కులాలలో కలుపుకొన్నాము అన్నారు షెడ్యూలు కులాలవారే చాకలిపని చేస్తారనే అనుమానం నాకు లేకపోలేదు. అందు చేత fishermen ను, గంగపుత్ర సంఘంవారిని బెస్తవారిని ఈ విధంగా షెడ్యూలు కులాలలో కలుపుకోమనే విషయం అంత సబబుగా లేదని నేను మనవి చేస్తున్నాను. రాజగోపాలనాయుడుగారు, వేమయ్యగారు, హరిజన సభ్యులు అందరు లోకూర్ కమిటి విషయం మాట్లాడినారు. రాజగోపాలనాయుడుగారు లోకూర్ కమిటి యొక్క సమాచారం తెలుసుకోకుండా ఉంటారా అనే విషయం నాకు ఆశ్చర్యంగా ఉన్నది.

గౌరవ సభ్యులు పత్రికలు చూస్తూవుంటారు. ఈ లోఫూరు కమిటీని యిదివరకే కేంద్రప్రభుత్వంలో రద్దుచేయడం జరిగింది. ఆ తరువాత, ప్రతి స్టేట్‌కు సంబంధించిన డిటెయిల్డు రిపోర్టు సేకరించి పంపించాలని ఎ. కె. సేన్‌గారి కాలంలో ఆదేశం యివ్వబడింది. ప్రతి జిల్లాలోను టూర్ పెట్టుకొన్నప్పుడు, ప్రెస్ కాన్ఫరెన్సును ఏర్పాటుచేసి అన్ని విషయాలను చెప్పడం పత్రికలలో పబ్లిష్ చేయడం జరిగింది. అయినా వారు దానిని చూడలేదేమో. అది వారినుండి తప్పుకున్నప్పటికీ, ప్రతి జిల్లాలోను నేను స్టేట్‌మెంటు యిచ్చాను. ఈ లోఫూరు కమిటీ రద్దు అయిపోయింది. ఇందులో కూడ మాలలను తీసివెయ్యాలనే విషయమై వారు రెకమెండ్ చెయ్యలేదు. హరిశ్చంద్రహెడాగారు మాలలను తీసివేయవలసినదని, అభివృద్ధిలోకి వెళ్లారని వారు రికమెండ్ చేస్తే, ఆ రికమెండేషన్ రికార్డు అయిందికాని, ఆ కమిటీ వారు రికమెండ్ చేయలేదు, తీసివేయవలసినదని. నేను యీ విషయమై తేటతెల్లంగా, ప్రెస్ కాన్ఫరెన్సులుపెట్టి పబ్లిష్ చేసినప్పటికి వృథా అయిపోయింది. యీ రోజున శాసనసభలో అందరు సభ్యులూ ఆ విషయమును చర్చిస్తున్నారే అని నాకు బాధ కలిగినది.

శ్రీ పి. రాజగోపాలనాయుడు:- మంత్రిగారు చెప్పింది కరక్టే. థాంక్స్.

శ్రీమతి టి. ఎన్. సదాలక్ష్మి:- ఇక, స్కాలర్‌షిప్స్ విషయం చెప్పారు. కన్‌స్ట్రక్షన్ ఆఫ్ హౌసెస్ విషయం చెప్పారు. ఆ విషయాలను గూర్చి యిదివరకే సమాధానం చెప్పాను.

ఓల్డ్ ఏజ్ పెన్షన్ విషయం వుంది. మీకు తెలుసు. ప్రతి సెషన్ లోనూ యీ విషయం రాకుండా వుండదు. ప్రశ్నలవర్షం కురిపిస్తూ వుంటారు. ఈ ఓల్డ్ ఏజ్ పెన్షన్ విషయంలో మేము చాలా జాగరూకతగానే చేస్తున్నాం. ముఖ్యమంత్రిగారు చాలా ఔదార్యంతో ప్రతి స్టేజిలో డబ్బు పెంచుతు ఒకప్పుడు చిన్నమొత్తమును కేటాయించుకున్నా ఖర్చు పెట్టుకోలేని పరిస్థితి వుంటే, యిప్పుడు దాదాపుగా 60 లక్షల రూపాయలు యీ కరెంట్ యియర్ లో మనం డబ్బు కేటాయించుకొన్నాం.

శ్రీ ఎం. రామగోపాలరెడ్డి:— దీనిలో సగానికంటే ఎక్కువ యాంటి-నేషనల్స్‌కు పోతుందని చెప్పాము. అందువలన 30 లక్షలు యిస్తే సరి పోతుంది.

శ్రీమతి టి. ఎస్. సదాలక్ష్మి:— వారి ప్రస్తావన వచ్చినప్పుడు చెబుతాను. డబ్బు చాలా యెక్కువగా కేటాయింపు జరుగుతున్నది. అయినప్పటికి, అందులో చాలా యెక్కువ మిస్‌యూజ్ జరుగుతున్నది. చెందవలసిన వారికి చెందకుండా వున్నది అంటున్నారు. మన సిటీలో మూడు వేతనాలు పొందేవారు వుంటారు. నైజాం ట్రస్టు పొందేవారు వుంటారు. విడో వేతనం పొందేవారు వుంటారు. వారి భర్తల పెన్షన్ పొందేవారు వుంటారు. ఈ విధమైన కంప్లెయింట్స్ రావడం వలన, ఆ విధమైన అనుమానం రావడం వలన దానిని కొంతవరకు ఆపి, పరిశీలన చేయడంలో కొంత జాప్యం జరిగినది. దీనిలోని తప్పులను సరిదిద్దడానికి జరిగిన ప్రయత్నంలో యీ జాప్యం జరిగినదని మనవిచేస్తున్నాను. రామగోపాలరెడ్డిగారు చెప్పారు. దీనిలో సగానికంటే ఎక్కువ—వారు చెప్పిన పేరు నేను చెబితే బాగుండదేమో— మరొకవిధంగా ఖర్చు అవుతున్నదన్నారు. తప్పనిసరిగా యిందులోనుండి హరిజనులకు యివ్వాలని చెబుతున్నారు. మనం ముసలివారికి అని దీనిని కేటాయించినపుడు యిందులో హరిజనులకే యివ్వాలని అనడం సబబుగా వుంటుందా? సమంజసంగా వుంటుందా? ఆలోచించమని కోరుతున్నాను 60 సంవత్సరాలు దాటిన ముసలివారందరికీ చెందేదని అన్న తరువాత, దానిలో గిరిగీసి హరిజనులకే ప్రిఫరెన్సు యివ్వాలనడం ఏమి న్యాయం, ముసలి వారందరికీగాక ఒక గ్రూపుకు, సెగ్రిగేట్ చేయడం అనేది ఏవిధంగా వుంటుందోఅనే అనుమానం రావచ్చు.

ఇంక, మెడికల్ ఎయిడ్ విషయం వుంది. మన హెల్తు డిపార్టు మెంటు వారు వున్నారు. అందులో నా డిపార్టుమెంటు —సోషల్ వెల్ఫేర్ నుండి ప్లానింగ్ నుండి కూడా హెల్తు విజిటర్సు యింటింటికి తిరుగుతున్నారు ప్రెగ్నెంట్ వుమెన్‌కి తగు సలహాలను యిస్తున్నారు విటమినైజ్డు ఫుడ్ తిన మంటున్నారు. అవసరమైన సలహాలన్నింటినీ యిస్తున్నారు. అంతేగాక మందులుకూడా యిస్తున్నారు. సరళంగా ప్రసూతి అయేట్లుగా చేస్తున్నారు. ప్రసూతి కూడా చేస్తున్నారు. కాంప్లికేటెడ్ కేసులైతే హాస్పిటలుకు వెళ్ళ

వలసినదే. అదంతా దైవానుగ్రహంపై ఆధారపడిన విషయం. ఈవిధంగా నా డిపార్టుమెంటునుండి అనేకమంది హెల్తు విజిటర్సు ప్రతి యింటికి వెళ్లి వారికి ఎంతో సహాయకరంగా వుంటున్నారు. వారికి రానుపోను చార్జీలకు ఇబ్బంది అవుతున్నదని రాజగోపాలనాయుడుగారు మనవిజేశారు. హెల్తు విజిటర్సు స్వయంగా ప్రతి యింటికి వెళ్లి ప్రసూతికూడా చేస్తున్నారని మనవి జేస్తున్నాను.

ఇ. బలరామిరెడ్డిగారు చక్కని సలహా యిచ్చారు. ప్రతి పంచాయితీ లోను వుండే గవర్నమెంటు భూమిని ఆయా పంచాయితీ సమితిప్రెసిడెంట్సు కు పర్మిషన్ యిస్తే వారు చాలా సునాయాసంగా, సులభసాధ్యంగా వాటిని కేటాయిస్తారు అన్నారు. ఆ సలహాను పరిశీలించి, ఆచరణసాధ్యమైతే తప్ప కుండా మేము తీసుకొంటామని మనవిజేస్తున్నాను.

శ్రీ యస్. వేమయ్య (బుచ్చిరెడ్డిపాలెం):- అప్పుడు అసలు రాకుండా పోతాయేమో.

శ్రీమతి టి. ఎన్. సదాలక్ష్మి:- అంత అనుమానమైతే ఎట్లా? బ్రహ్మాండ మైన ప్రగతి జరుగుతున్నది. రాకుండా వుంటాయా? (నవ్వులు)

పెద్దన్నగారు నలగొండకు సంబంధించి కొన్ని స్పెసిఫిక్ కేసులు చెప్పారు. వాటిని నోట్ చేసుకొని పరిశీలింపజేసి వాటిపై సరియైనయాక్షన్ తీసుకొంటాము డ్రింకింగ్ వాటర్ సప్లయి విషయం చెప్పారు. ఇదివరకే దానిని గూర్చి నేను చెప్పాను.

హస్టల్స్ సక్రమంగా నిర్వహింపబడడం లేదని చెప్పారు. ఫలానా హాస్టలులో డబ్బు దుర్వినియోగం చేస్తున్నారని స్పెసిఫిక్‌గా చెబితే తప్పని సరిగా చర్యలు తీసుకొంటామని చెబుతున్నాను. గంగిశెట్టిగారు 20 రూపా యలు సరిపోవు అంటున్నారు. ఆశ వుండవచ్చును. ఆత్యాశకు అంతం వుండాలి 15 నుండి 17 కు పెంచాము, 17 నుండి 20 కి పెంచాము. డబ్బు వుంటే 25 కాదు 30 చేయడానికి కూడా మాకు అభ్యంతరం లేదు. కాని డబ్బు యిబ్బంది చాలా వుంది.

శ్రీ ఎం. రామగోపాలరెడ్డి:- 174 కోట్ల రూపాయలు యిచ్చినప్పటికి, మా ప్రభుత్వం డబ్బు లేదు అంటున్నది. పిల్లలవిషయం గనుక ఇంకొక అయిదు రూపాయలు యివ్వండి.

శ్రీమతి టి. ఎన్. సదాలక్ష్మి:- ఇంకా అనేక ప్రాజెక్టు వున్నాయి. పెద్ద పెద్ద ఇతర కార్యక్రమాలున్నాయి. వాటి విషయం వచ్చినపుడు తిరిగి మన సభ్యులే సరిపోదని అంటారు.

ఈ స్కాలర్‌షిప్పుల విషయంలోనే బోర్డింగు గ్రాంట్సుకు మార్చాలని అన్నారు. స్కాలర్‌షిప్పులు వాటి ఎస్టిమేట్సు కొరకు వ్రాశాము. అవి వచ్చిన తరువాత సరియైన యాక్షన్ తీసుకోబడుతుందని మనవిజేస్తున్నాను.

శ్రీ జి. గంగిశెట్టి:—అయిదు రూపాయలు పెంచే కార్యక్రమం యీ సంవత్సరమే యేర్పాటు చేస్తే బాగుంటుంది.

శ్రీమతి టి. ఎన్. సదాలక్ష్మి.— అది సాధ్యపడదు. ట్రైబల్ పీపుల్ గూర్చి మల్లిఖార్జునరావుగారు చెప్పారు. వృత్తులను బలపరచమన్నారు. కాఫీతోటలు పెంచమన్నారు. ఇదివరకు ప్రభుత్వ స్థాయిలో వేయబడిన ఫినాన్షియల్ కార్పొరేషన్ వారు జాగ్రత్తగా, వారికి ఎంతో సహాయకంగా, లాభదాయకంగా పనిచేస్తున్నారు. అంతేగాక, సోషల్ వెల్ఫేర్ డిపార్టుమెంటు నుండిగాక, అదనంగా ట్రైబల్ బ్లాక్సు వున్నచోట్ల స్పెషల్ శాంక్షన్స్ వున్నవి. దానిని కూడా సభ్యులు గమనించాలని మనవిజేస్తున్నాను.

మోహనరావుగారు యీ సోషల్ వెల్‌ఫేర్ డబ్బును నా స్వంత డబ్బుగా భావిస్తున్నానని చెప్పారు. ఇది యావత్తు రాష్ట్ర ప్రజల డబ్బు. ఆ ప్రజలలో వారు వున్నారు, నేనూ వున్నాను. అటువంటప్పుడు నేను నా స్వంత డబ్బుగా అనుకోవడంలో అపరాధమని భావిస్తున్నాను. కాళ్ళు కాలకపోయినా కాలినట్లు డబ్బు తీసుకున్నారని సెలవిచ్చారు.

మిస్టర్ డిప్యూటి స్పీకర్—ఈవిధంగా మీరు రిప్లయ్ యిస్తూ వెడితే చాలా సమయం అవుతుంది.

శ్రీమతి టి. ఎన్. సదాలక్ష్మి:—సమయం వుంది కాబట్టి వివరంగా చెబుతున్నాను. శాంతయ్యగారు మనవిజేశారు...

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు:—మంత్రిగారు ఎంతసేపైనా సమయం తీసుకుంటే అంతసేపు మనం అసనంగా కూర్చోవాలి.

శ్రీమతి టి. ఎన్. సదాలక్ష్మి:—శాంతయ్యగారు ఏజ్ లిమిట్ తీసి వెయ్యాలి అన్నారు. ఎడ్యుకేషన్ డిపార్టుమెంటులో ఎగ్జంప్షన్ యిచ్చినప్పుడు సోషల్ వెల్‌ఫేర్ డిపార్టుమెంటులో ఏజ్‌లిమిట్ పెట్టడం సరికాదన్నారు. ఆ విషయం ఆలోచించి చెబుతానని మనవిచేస్తున్నాను.

భద్రాచలంలో డబ్బు సరిగా ఖర్చు పెట్టలేదనే విషయం నేనుకూడ గమనించాను. వారుకూడా గమనించారు. ఈ విషయమై ఆఫీసరులకు అప్పుడే ఇన్‌స్ట్రక్షన్స్ యివ్వబడినాయని మనవి చేస్తున్నాను. సభ్యులందరూ చెప్పిన విషయాలన్ని నేను కవర్ చేశాననుకుంటాను. సమయం ఎక్కువ లేకపోవడంవల్ల అందరిపేర్లతో చెప్పడానికి వీలుకాలేదు. సభ్యులు సబబైన

సమంజసమైన సలహాలు యిచ్చారు. ఈ సాంఘిక సంక్షేమ శాఖను అభివృద్ధి చేయడానికి, ఉన్న సమస్యలను తీర్చడానికి గౌరవసభ్యులు ప్రోత్సాహం చేస్తారని ఆశిస్తూ, కట్ మోషన్స్ అన్నీ విరమించుకొని దీనిని ఆమోదిస్తారని ఆశిస్తు విరమిస్తున్నాను.

DEMAND NO. XXVII—OTHER MISCELLANEOUS SOCIAL AND DEVELOPMENTAL ORGANISATIONS—RS. 63,09,500.

*Mr. Deputy Speaker*:—The question is:

To reduce the allotment of Rs. 63,09,500 for other miscellaneous Social and Developmental Organisations by Rs. 100.

"Failure to sanction Social Welware Hostel at Munagapeta, Anakapalli taluk, Visakhapatnam district where there is high school and where there its dire need."

To reduce the allotment of Rs. 63,09,500 for other miscellaneous social and developmental organisations by Rs. 100.

"Failure to pay old age pension to some hundreds of people with pretext that money order receipts were not received by the District Treasury Officer, Visakhapatnam."

To reduce the allotment of Rs. 63,09,500 for other miscellaneous social and developmental organisations by Rs. 100.

"Failure to shift the Scheduled Caste Boys Hostel at Hori Bowli, Hyderabad which was in an unhealthy, insufficient and about to be collapsed building, to a neat, decent and sufficient building. (Ref.: letter, dated 16th August 1965 to the hon. Minister.)"

The cut motions were negatived.

Mr. Deputy Speaker:—The question is:

To reduce the allotment of Rs. 63,09,500 for other miscellaneous social and developmental organisations by Rs. 100.

"To urge on Government to increase the strength of State after Care Home at Guntur."

To reduce the allotment of Rs. 63,09,500 for other miscellaneous social and developmental organisations by Rs. 100.

"For the failure of the Government to pay special allowances to the staff of Government Press who have passed the Technical Examinations in Printing Group and thus encourage the technically qualified personnel."

The cut motions were negatived.

DEMAND No. XXVIII—WELFARE OF SCHEDULED TRIBES, CASTES AND OTHER BACKWARD CLASSES—RS. 4,80,68,500.

*Mr. Deputy Speaker*:—The question is:

To reduce the allotment of Rs. 4,80·68,500 for Welfare of Scheduled Tribes, Castes and other Backward Classes by Rs. 100.

"For failure of Government in providing allotment for the construction of houses for Harijans."

The motion was declared negatived. A Poll was demanded. The Housc then divided thus. (Ayes. 14; Noes. 76; Neutrals Nil). The cut motion was negatived.

*Mr. Deputy Speaker*:—The question is:

To reduce the allotment of Rs. 4·80,68,500 for Welfare of Scheduled Tribes, Castes and other Backward Classes by Rs. 100.

"For not publishing the list of Backward Classes."

To reduce the allotment of Rs. 4,80,68,500 for Welfare of Scheduled Tribes, Castes and other Backward Classes by Rs. 100.

"Due to the failure of the Government in providing adequate funds for the house-sites of the Harijans in the State."

To reduce the allotment of Rs. 4,80,68,500 for Welfare of Scheduled Tribes, Castes and other Backward Classes by Rs. 100.

"కర్నూలు జిల్లాలో మార్కాపురం తాలూకాలోని, యెగువచెర్లొపల్లె బొమ్మలాపురం, విశ్వనాథపురం, కంకణాలపల్లె, యిసుకత్రిపురం, రాచకొండ వుమ్ముడవరం, ముటుకుల, గ్రామాల హరిజనులకు యిండ్లస్థలాలు కేటాయించలేకపోవడం."

To reduce the allotment of Rs. 4,80,68,500 for Welfare of Scheduled Tribes, Castes and other Backward Classes by Rs. 100.

"Failure of the Government in not providing funds to the Navabharathi Boys Hostel at Yerragondapalem, Markapur taluk, Kurnool district."

The cut motions were negatived.

*Mr. Deputy Speaker*:—The question is:

To reduce the allotment of Rs. 4,80,68,500 for Welfare of Scheduled Tribes, Castes and other Backward Classes by Rs. 100.

"To urge on Government to provide fresh water tank to the Harijans of Jaggarajumalapalli V/o Challapalli village, Amalapuram taluk, East Godavari district."

To reduce the allotment of Rs. 4,80,68,500 for Welfare of Scheduled Tribes, Castes and other Backward Classes by Rs. 100.

"For the failure of the Government to provide house-sites to the Harijans of Seetharamareddy Kottalu, hamlet of Kothavangallu village, Kovur taluk, Nellore district as they are forced to vacate their existing sites on which they are for the last 60 years."

To reduce the allotment of Rs. 4,80,68,500 for Welfare of Scheduled Tribes, Castes and other Backward Classes by Rs. 100.

"For the failure of the Government to provide house-sites to the Arundathias of Indukur village, Kovur taluk, Nellore district as it is pending since 10 years."

To reduce the allotment of Rs. 4,80,68,500 for Welfare of Scheduled Tribes, Castes and other Backward Classes by Rs. 100.

"To urge on Government to provide extension of village sites to the Harijans of Labour village, Nellore taluk and district."

To reduce the allotment of Rs. 4,80,68,500 for Welfare of Scheduled Tribes, Castes and other Backward Classes by Rs. 100.

"To urge on Government to provide drinking water well to the Harijans of Turupondla village, Rapur taluk, Nellore district."

The cut motions were negatived.

*Mr. Deputy Speaker*:—The question is:

To reduce the allotment of Rs. 4,80,68,500 for Welfare of Scheduled Tribes, Castes and other Backward Classes by Rs. 100.

"హరిజనులకు యిండ్ల వసతి ఏర్పాటుచేయుటలోను, స్కాలర్‌షిప్పులు సకాలములో మంజూరు చేయుటలోను, సాంఘిక స్త్రీ సమానరలనుమాన్పించుటలోను ఉద్యోగ నియామకములో రిజర్వేషనులు పరచుటలోను ప్రభుత్వము జరుపుచున్న జాప్యమును నిరసించుటకు"

The motion was declared negatived. A poll was demanded and the House divided thus. (Ayes. 15; Noes. 77; Neutrals Nil.)

The cut motion was negatived.

*Mr. Deputy Speaker*:—The question is:

To reduce the allotment of Rs. 4,80,68,500 for Welfare of Scheduled Tribes, Castes and other Backward Classes by Rs. 100.

"To ascertain from the Government where it is the intention of the Government to exclude the mala community from the lists of Scheduled Castes."

To reduce the allotment of Rs. 4,80,68,500 for Welfare of Scheduled Tribes, Castes and other Backward Classes by Rs. 100.

"For the failure of the Government to provide house-sites to the Harijans of Nidiguntapalem village, Nellore district for the last several years."

To reduce the allotment of Rs. 4,80,68,500 for Welfare of Scheduled Tribes, Castes and other Backward Classes by Rs. 100.

"For the failure of the Government to put an end to the Segregation of Scheduled Castes while providing house-sites, drinking water well, schools and burial grounds."

To reduce the allotment of Rs. 4,80,68,500 for Welfare of Scheduled Tribes, Castes and other Backward Classes by Rs. 100.

"For the failure of the Government to protect Scheduled Castes, Scheduled Tribes students from the payment of special fees in the schools and colleges."

To reduce the allotment of Rs. 4,80,68,500 for the Welfare of Scheduled Tribes, Castes and other Backward Classes by Rs. 100.

"To urge on Government to take over the subsidised Social Welfare Hostels with immediate effect as the majority of them are ill-managed."

To reduce the allotment of Rs. 4,80,68,500 for Welfare of Scheduled Tribes, Castes and other Backward Classes by Rs. 100.

"To urge on Government to provide house-sites to Harijans of Indukurpet village, Nellore taluk and district as the Arundathiyas are applying for the same for the last 10 years."

To reduce the allotment of Rs. 4,80,68,500 for Welfare of Scheduled Tribes, Castes and other Backward Classes by Rs. 100.

"To urge on Government to provide house-sites to the Harijans of Narayanareddypet village, Nellore district."

To reduce the allotment of Rs. 4,80,68,500 for Welfare of Scheduled Tribes, Castes and other Backward Classes by Rs. 100.

"To urge on Government to provide house-sites to the Harijans of Kudithipalem village, Nellore taluk and district as it is pending since 10 years."

To reduce the allotment of Rs. 4,80,68,500 for Welfare of Scheduled Tribes, Castes and other Backward Classes by Rs. 100.

"To express disagreement for the failure of the Government to provide house-sites, burial grounds, drinking water wells, Sanitary amenities, land for cultivation, houses to live in, employment during the lean months, social safeguards from the anti-social elements to the Scheduled Castes and Scheduled Tribes in the State."

To reduce the allotment of Rs. 4,80,68,500 for Welfare of Scheduled Tribes, Castes and other Backward Classes by Rs. 100.

"To express dissatisfaction for the failure of the Government to implement the provisions of the Anti Untouchability Act."

To reduce the allotment of Rs. 4,80,68,500 for Welfare of Scheduled Tribes, Castes and other Backward Classes by Rs. 100.

"To express dissatisfaction for the delays to sanction scholarships in the State."

To reduce the allotment of Rs. 4,80,68,500 for Welfare of Scheduled Tribes, Castes and other Backward Classes by Rs. 100.

"To express disagreement for the abnormal delays of L.A. Cess regarding the provision of house-sites to the Harijans in the State."

To reduce the allotment of Rs. 4,80,68,500 for Welfare of Scheduled Tribes, Castes and other Backward Classes by Rs. 100.

"To urge on Government to provide additional house-sites to the Harijans of Nidimusali village, Nellore taluk and district."

To reduce the allotment of Rs. 4,80,68,500 for Welfare of Scheduled Tribes, Castes and other Backward Classes by Rs. 100.

"To urge on Government to provide house-sites to the Harijans of Penubarthy village, Nellore taluk and district as 80 families of Harijans are badly in need of the same."

To reduce the allotment of Rs. 4,80,68,500 for Welfare of Scheduled Tribes, Castes and other Backward Classes by Rs. 100.

"To urge on Government to provide burial ground to the Harijans of Penubarthy village, Nellore taluk and district."

To reduce the allotment of Rs. 4,80,68,500 for Welfare of Scheduled Tribes, Castes and other Backward Classes by Rs. 100.

"To urge on Government to provide house-sites to the Harijans of three cheries of Pattepalam village, Nellore taluk and district as 100 families are badly in need of house-sites."

To reduce the allotment of Rs. 4,80,68,500 for Welfare of Scheduled Tribes, Castes and other Backward Classes by Rs. 100.

"To express disagreement for the failure of the Government to provide house-sites to the Harijans (both Malas and Madigas) of Kodurpadu village, Nellore taluk and district as it is pending years together."

To reduce the allotment of Rs. 4,80,68,500 for Welfare of Scheduled Tribes, Castes and other Backward Classes by Rs. 100.

"To urge on Government to provide additional house-sites to the Harijans of Pallipadu village of Nellore taluk and district."

To reduce the allotment of Rs. 4,80,68,500 for Welfare of Scheduled Tribes, Castes and other Backward Classes by Rs. 100.

"To urge on Government to provide house to the Harijans of Mettu village of Gudur taluk, Nellore district as the chery is highly congested."

To reduce the allotment of Rs. 4,80,68,500 for Welfare of Scheduled Tribes, Castes and other Backward Classes by Rs. 100.

"To urge on Government to complete drinking water well at the Arundathiyapalam of Methu village, Gudur taluk, Nellore district as it is left without completion."

To reduce the allotment of Rs. 4,80,68,500 for Welfare of Scheduled Tribes, Castes and other Backward Classes by Rs. 100.

"To urge on Government to provide house-sites to the Harijans of Gandlaveedu village, Atmakur taluk of Nellore district."

To reduce the allotment of Rs. 4,80,68,500 for Welfare of Scheduled Tribes, Castes and other Backward Classes by Rs. 100.

"To ascertain from the Government whether the Harijan M.L.As. are members of the concerned Standing Committees in which the Social Welfare in all the Zilla Parishads in the State."

To reduce the allotment of Rs. 4,80,68,500 for Welfare of Scheduled Tribes, Castes and other Backward Classes by Rs. 100.

"For the failure of the Government to provide burial ground to the Harijans of Allur village, Kovur taluk, Nellore district as it has been delayed for 20 years."

To reduce the allotment of Rs. 4,80,68,500 for Welfare of Scheduled Tribes, Castes and other Backward Classes by Rs. 100

"To urge on Government to provide house-site to the Scheduled Tribes at Indukurpet Bit-II, Nellore taluk and district as their existing sites is at the disposal of a private person who is harassing the Banda Community people to vacate the site, though they are in occupation of the site for the last 60 years."

To reduce the allotment of Rs. 4,80,68,500 for Welfare of Scheduled Tribes, Castes and other Backward Classes by Rs. 100.

"For the failure of the Government to spend the money allotted to the Scheduled Castes and Scheduled Tribes in the State( properly, effectively without surrendering."

To reduce the allotment of Rs. 4,80,68,500 for Welfare of Scheduled Tribes, Castes and other Backward Classes by Rs. 100.

"For the failure of the Government to provide additional house-sites to the Harijans of Allur village, Kovur taluk, Nellore district."

The cut motions were negatived.

*Mr. Deputy Speaker*:—The question is:

To reduce the allotment of Rs. 4,80,68,500 for Welfare of Scheduled Tribes, Castes and other Backward Classes by Rs. 100.

"To express upon the Government to constitute Manya Pranta Abhivrudhi Board for developing the agency area and the economic condition of the people of agency."

The cut motion was declared negatived. A poll was demanded and the House divided thus. (Ayes. 14; Noes. 78; Neutrals Nil.)

The cut motion was negatived.

*Mr. Deputy Speaker*:—The question is:

"That the Government be granted a sum not exceeding Rs. 63,09,500 under Demand No. XXVII—Other Miscellaneous Social and Developmental Organisations."

"That the Government be granted a sum not exceeding Rs 4,80,68,500 under Demand No. XXVIII—Welfare of Scheduled Tribes, Castes and other Backward Classes."

The motion was adopted.

(The House then adjourned till Half-Past Eight of the Clock on Thursday, the 17th March 1966.)